www.manatelangana.news
Mana Telangana

మన తెలంగాణ

హైదరాబాద్ | సంపుటి 6 | సంచిక: 42 | మంగళవారం | 1 ఆగస్టు, 2017

...అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

పేజీలు: 12 + టాబ్లాయిడ్ | వెల రూ. 5.00

మంట గ్యాసే

నెలకు రూ.4 పెరగనున్న సబ్సిడీ వంటగ్యాస్ సిలిండర్ ధర



న్యూఢిల్లీ: వచ్చే ఏడాది మార్చికల్లా అన్ని రకాల సబ్సిడీలను ఎత్తివేయడానికి వంటగ్యాస్ సిలిండర్‌కు నెలకు రూ.4 చొప్పున పెంచాలని ప్రభుత్వ రంగ చమురు కంపెనీలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సోమవారం లోక్‌సభకు లిఖితపూర్వక సమాధానం ద్వారా తెలిపారు. ప్రభుత్వం ఇదివరలో ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం కంపెనీలను 14.2 కిలోల ఎల్‌పిజి సిలిండర్‌కు నెలకు రూ.2 చొప్పున (వ్యాట్ కలుపకుండా) పెంచాలని ఆదేశించింది. కానీ ఇప్పుడు దానిని రెట్టింపు చేశారు. సబ్సిడీ అనేది లేకుండా చేయడానికే ఇలా చేశామని తన లిఖిత పూర్వక సమాధానంలో ఆయన పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సంవత్సరానికి సబ్సిడీ రేట్లపై 12 సిలిండర్లు పొందొచ్చు. దానికి మించి కావాలంటే మాత్రం మార్కెట్ రేటుకు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దేశంలో సబ్సిడీ వంటగ్యాస్ పొందుతున్న వినియోగదారలు 18.11 కోట్ల మేరకు ఉన్నారు. వీరిలో ఉచిత కనెక్షన్ పొందుతున్న పేద మహిళలు 2.5 కోట్లు ఉన్నారు. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద వీరికి ఉచిత వంటగ్యాస్ కనెక్షన్ ఇచ్చారు. వీరేకాక సబ్సిడీ లేకుండా వంటగ్యాస్ సిలిండర్లు పొందుతున్నవారు మరో 2.66 కోట్ల మంది ఉన్నారు.

మమతా బెనర్జీ విమర్శ : అన్ని సబ్సిడీలను ఎత్తివేయడానికి ప్రతి నెల వంటగ్యాస్ సిలిండర్ ధరను పెంచాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సోమవారం విమర్శించారు. 'బిజెపి డబ్బుకే

తరువాయి 6లో

గిరిజనానికి రోడ్లు

- ఆదివాసీ ప్రాంతాలన్నింటికీ రహదారులకు మూడేళ్ల ప్రణాళిక
- ఈ ఏడాది నుంచే పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి ఆదేశాలు
- దొంగచింత – సోనాపూర్ రోడ్డు తక్షణమే నిర్మించాలి : కెసిఆర్



మన తెలంగాణ/ హైదరాబాద్ : రాష్ట్రంలో అన్ని ఎస్‌టి ఆవాస ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించడానికి రూపొందించిన మూడేళ్ల ప్రణాళికను ఈ ఏడాది నుంచే పకడ్బందీగా అమలు చేయాలని సిఎం కెసిఆర్ అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో ఎస్‌టి ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం లేక స్థానికులు అత్యవసర సమయాల్లో పడుతున్న ఇబ్బందులు, వాటిపై సోమవారం పత్రికల్లో వచ్చిన కథనాలపై సిఎం స్పందించారు. ఉట్నూరు ప్రాంతంలోని దొంగచింత – సోనాపూర్ రహదారిని వెంటనే నిర్మించాలని ఆదేశించారు. మొదటి ఏడాది నిర్మించ తలపెట్టిన రహదారుల జాబితాలో దీనిని చేర్చాలని సిఎం సూచించారు. మిగతా ఎస్‌టి ఆవాస ప్రాంతాల రహదారుల విషయంలో కూడా వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. సిఎం ఆదేశాలతో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి బి.మహేష్ దత్ ఎక్కా, కమిషనర్ లక్ష్మణ్‌లతో సిఎం స్పెషల్ సెక్రెటరీ కె.భూపాల్ రెడ్డి సమావేశమయ్యారు. మొత్తంలో రాష్ట్రంలోని 1200 ఎస్‌టి ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించే ప్రణాళికపై చర్చించారు. మొదటి ఏడాది రూ.250 కోట్లతో 432 ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. అలాగే రూ.89 లక్షల వ్యయమయ్యే దొంగచింత–సోనాపూర్ రహదారిని నిర్మించనున్నారు.



ఐటి రిటర్న్‌లకు 5 వరకు గడువు

- పొడిగించిన కేంద్ర ఆర్థికశాఖ
- ఆగస్టు 31లోగా ఆధార్‌తో పాన్‌కార్డు లింకు

మన తెలంగాణ/ న్యూఢిల్లీ: ఆదాయ పన్ను రిటర్న్స్ దాఖలుకు గడువును ఆగస్టు 5వ తేదీ వరకూ పొడిగించిట్లు కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఆన్‌లైన్‌లో దాఖలు చేసిన 2 కోట్లకు పైగా రిటర్న్స్ ఇప్పటికే ఆదాయం పన్ను శాఖకు అందాయి. అయితే ఈ సారి రిటర్న్స్ దాఖలు చేసేటప్పుడు పన్ను చెల్లింపుదారులు తప్పనిసరిగా పాన్ (పెర్మనెంట్ అకౌంట్

తరువాయి 6లో

సాగు సాయం కొందరికే?

- ఎకరాకు రూ.4 వేల వ్యవసాయ పెట్టుబడి పథకంపై పరిమితులు విధించే సూచన
- ధనిక రైతులను తప్పించి పంటవేసిన విస్తీర్ణానికే వర్తింపజేసే ప్రతిపాదన



మన తెలంగాణ/ హైదరాబాద్ : 'వచ్చే వానాకాలం సీజన్ నుంచి ఎరువులు, విత్తనాలు, ఇతర పెట్టుబడుల కోసం చిన్నా,పెద్ద రైతు అనే తేడా, పరిమితి లేకుండా నాతో సహా ప్రతి ఒక్క రైతుకు ఎకరానికి రూ.4 వేలు ఇస్తాం. యాసంగి సీజన్‌లోనూ మరో రూ.4 వేలు ఇస్తామని' ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో ప్రకటించారు. అయితే తాజాగా వ్యవసాయ పెట్టుబడి పథకానికి పరిమితులు విధించేందుకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. రైతులందరికీ వర్తింపజేస్తే బడ్జెట్ తడిసి మోపెడు అవనుండడంతో పాటు పథకం స్ఫూర్తి దెబ్బతింటుందని ఉద్దేశంతో ఈ మార్పు చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది. వచ్చే ఏడాది నుండి ప్రారంభం కానున్న వ్యవసాయ పెట్టుబడి పథకానికి సంబంధించిన మార్గదర్శకాలపై వ్యవసాయ శాఖ ఉన్నతస్థాయిలో కసరత్తు జరుపుతోంది. రైతులందరికీ కాకుండా

తరువాయి 6లో

మహేశ్వరంలో ఎలక్ట్రానిక్ క్లస్టర్

రూ. 667 కోట్ల అంచనా వ్యయంతో కేంద్రప్రభుత్వం ఆమోదం




మన తెలంగాణ / హైదరాబాద్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు 2 ఎలక్ట్రానిక్ మ్యానిఫ్యాక్చరింగ్ క్లస్టర్లకు కేంద్రం ఆమోదం తెలిపింది. తెలంగాణ నుండి రెండింటికి దరఖాస్తు చేయగా వాటిలో ఒక దానికి ఆమోదం లభించింది. అలాగే ఎపికి కూడా ఒక క్లస్టర్‌ను మంజూరు చేస్తున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అజయ్ కుమార్ తన ట్విట్టర్ ఖాతాలో ట్వీట్ చేశారు. తెలంగాణ సిఎంఒ, మంత్రి కెటిఆర్, టిఆర్‌ఎస్ పార్టీలకు ఆయన ట్వీట్ సందేశాలు అందాయి. రూ.667 కోట్ల అంచనా వ్యయంతో టిఎస్‌ఐఐసి ద్వారా నిర్మించతలపెట్టిన ఒక క్లస్టర్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల కెటిఆర్ హర్షం వ్యక్తం చేస్తూ కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. మహేశ్వరం మండలంలో ఒకటి, రావిర్యాల వద్ద మరొకటి ఎలక్ట్రానిక్ మ్యానిఫ్యాక్చరింగ్ క్లస్టర్లను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సంకల్పించిన విషయం తెలిసిందే. ఇందులో మహేశ్వరం క్లస్టర్‌కు అనుమతి లభించింది.



11

అక్టోబర్ తరువాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి: పవన్ కల్యాణ్

అక్టోబర్ తరువాత నుంచి ప్రత్యక్ష రాజకీయాలపై దృష్టి సారిస్తానని జనసేన అధినేత, ప్రముఖ సినీనటుడు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఉద్దానం కిడ్నీ సమస్యలపై సోమవారం అమరావతిలో ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయ్యారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.



5న టెట్ ఫలితాలు

మన తెలంగాణ/ హైదరాబాద్ : ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) ఫలితాలు ఈనెల 5న విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జులై 23న టెట్ పరీక్ష నిర్వహించారు. పేపర్ – 1కు 1,11,647 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 98,905 మంది హాజరయ్యారు. పేపర్2కు 2,56,265 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 2,30,881 మంది హాజరయ్యారు.

నేటి నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు

మన తెలంగాణ/ హైదరాబాద్ : తెలంగాణలో నేటి నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతోంది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు రిజిస్ట్రేషన్లు, స్టాంపుల విభాగం పూర్తి చేసింది. ప్రయోగాత్మకంగా హైదరాబాద్‌లో అమలు చేసిన విధానం విజయవంతం కావడంతో రాష్ట్ర

తరువాయి 6లో

దళితులపై దాడులకేనా?

- తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది ఇసుక మాఫియా కోసం, దళితులపై దాడులకు కాదు
- రాష్ట్రం ఆశించిన రీతిలో అభివృద్ధి చెందడం లేదు
- నేరేళ్లలో ఇసుక లారీలను అడ్డగించిన వారిపై థర్డ్ డిగ్రీ పద్ధతుల ప్రయోగం అమానుషం • జ్యుడీషియల్ విచారణకు డిమాండ్ : సిరిసిల్లలో మీరా కుమార్
- కంటతడిపెట్టిన లోక్‌సభ మాజీ స్పీకర్



మన తెలంగాణ/ సిరిసిల్ల/ కరీంనగర్: ఏళ్లుగా అనుభవిస్తున్న బాధల నుంచి విముక్తి కోసమే తెలంగాణ రాష్ట్రం ఇచ్చామని ఇసుక మాఫియా కోసం తెలంగాణ ఇవ్వలేదని లోక్‌సభ మాజీ స్పీకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మీరా కుమార్ విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటి సారిగా అడుగు పెట్టేటప్పుడు రాష్ట్ర ఆడపడుచుగా రావాలనుకున్నా, కానీ ఇలాంటి బాధాకర పరిస్థితుల్లో తెలంగాణలో అడుగుపెట్టాల్సి రావడం దురదృష్టకరమని మీరాకుమార్ అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉత్కంఠ భరిత పరిస్థితుల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న తాను తెలంగాణ ఎలా ఉండాలని కలలుగన్నానో అలాంటి పరిస్థితులు ఇక్కడ కనిపించడం లేదని వాపోయారు. తెలంగాణ తాము ఆశించిన

తరువాయి 6లో



జనాదేశాన్ని కాలరాయడమే

- జెడి(యు) – బిజెపి ప్రభుత్వానికి బీహార్ ప్రజలు ఓటు వేయలేదు : శరద్ యాదవ్

న్యూఢిల్లీ: బీహార్‌లో మహా ఘట్‌బంధన్ దెబ్బ తినడం దురదృష్టకరం, బాధాకరం అని జెడియు నేత శరద్ యాదవ్ వ్యాఖ్యానించారు. బీహార్‌లో నితీశ్ కుమార్ బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయడంపై యాదవ్ తొలిసారిగా బహిరంగంగా విమర్శనాస్త్రాలు సంధించారు. ఇది చాలా పెద్ద తప్పిదం అన్నారు. బీహారీల తీర్పు మహాఘట్‌బంధన్‌కు దక్కిందని, జెడియు– బిజెపిల కూటమికి వారు ఓటేయలేదని శరద్ వ్యాఖ్యానించారు. జరిగిన పరిణామంతో

తరువాయి 6లో

కుంచెపోటు



డ్రగ్స్ తీసుకున్న వాళ్లకు మినహాయింపు గదసార్..?

ఉస్మానియా ఆసుపత్రిలో జూడాల మెరుపు సమ్మె

మృతి చెందిన రోగి బంధువుల దాడికి నిరసన



మన తెలంగాణ/ హైదరాబాద్ సిటీ బ్యూరో : ఉస్మానియా ఆసుపత్రిలో ఆదివారం రాత్రి ఎంఎం 5వ వార్డులో చికిత్స పొందుతూ నగరంలోని వారాసి గూడకు చెందిన నదిమా బేగం(60) మృతి చెందారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందినట్లు ఆరోపిస్తూ రోగి బంధువులు జూనియర్ వైద్యులపై దాడికి దిగినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ సంఘటనలో విధులు నిర్వర్తిస్తున్న సంధ్య, రాజ రమేష్‌లకు గాయాలు కావడంతో వైద్యులు ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన దాడి చేసిన వారిపై అఫ్జల్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతురాలి కొడుకు నదీమ్‌ను అరెస్టు చేశారు. ఈ ఘటనపై ఆగ్రహించిన జూనియర్ డాక్టర్లు విధులకు హాజరు కాబోమని స్పష్టం చేశారు. జూనియర్ వైద్యులపై దాడులు చేయడం పరిపాటిగా మారిందని, దీనిపై ప్రభుత్వం నుంచి హామీ వచ్చేంత వరకు

తరువాయి 6లో

7

చేవెళ్లలో విద్యార్థి కిడ్నాప్

- రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్

ఔట్ సోర్సింగ్ క్రమబద్ధంపై పిల్

2

రూ.కోటిలోపు సేవింగ్స్‌పై వడ్డీ రేట్లు తగ్గించిన ఎస్‌బిఐ

9

ట్రాఫిక్ ఉల్లంఘనులకు పాయింట్ల పనిష్మెంట్

12 పాయింట్లకు చేరితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు, ఆపై జైలు, నేటి నుంచి అమలు



మన తెలంగాణ/ హైదరాబాద్ సిటీబ్యూరో : రాజధాని మహా నగరంలో ట్రాఫిక్ ఉల్లంఘనల నియంత్రణలో కొత్త శకం ఆరంభం కాబోతోంది. ఇన్నేళ్లూ ఉల్లంఘనలకు పాల్పడినా జరిమానాలు కట్టి బయటపడొచ్చని భావించే వాహనదారులు ఇక తస్మాత్ జాగ్రత్త. కట్టు దాటితే తాట తీసేలా పాయింట్ల విధానాన్ని అమలు చేయబోతున్నారు. అందుకు ఆగస్టు 1న ముహూర్తం ఖరారైంది. పెనాల్టీ పాయింట్ల విధానం అమల్లోకి రానుంది. మద్యం తాగి బండి నడిపితే, సిగ్నలే కదా అని జంప్ చేస్తే, హెల్మెట్ ఎందుకులే అని లైట్ తీసుకుంటే, షార్ట్‌కట్ అని రాంగ్‌రూట్‌లో వెళ్తే, ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేస్తే, ఇలా యథేచ్ఛగా ట్రాఫిక్ రూల్స్‌ను ఫాలో కాకపోతే.. మీ డ్రైవింగ్ లైసెన్స్ రద్దవడం ఖాయం. ప్రతి ఉల్లంఘనకు పక్కాగా పాయింట్లు లెక్కగడుతున్నారు పోలీసులు. మొత్తం పాయింట్లు 12కు చేరితే మీ డ్రైవింగ్ లైసెన్స్ రద్దయినట్టే. ఆపై మళ్లీ వాహనం నడిపితే జైలు ఊచలు

తరువాయి 6లో

బిసిలకు రాజ్యాధికారంలో వాటా సాధించడమే లక్ష్యం



మన తెలంగాణ/హైదరాబాద్ /ముషీరాబాద్: జనాభా నిష్పత్తిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు రాజ్యాధికారంలో వాటా సాధించడమే రిపబ్లిక్ పార్టీ లక్ష్యమని, అందుకోసమే ఈ పార్టీ పోరాడుతుందని కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి, రిపబ్లిక్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాందాసు అతవాలె సోమవారం హైదరాబాద్‌లో తనను కలిసిన బిసి నేతలతో అన్నారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, నాయకులు శివ నాగేశ్వరరావు, ఎర్ర సత్యనారాయ ణ, గుజ్జరమేష్, నీల వెంకటేష్, నర్సింహాగౌడ్, రామకృష్ణ, రాజేందర్, భూపేష్‌సాగర్, కోట్ల శ్రీనివాస్ తదితర బృందం సోమవారం హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర మంత్రి రాందాసు అతవాలెను కలిసారు. ఈ సందర్భంగా పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టి, చట్ట సభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు కృషి చేయాలని మంత్రికి వినతి పత్రాన్ని అందచేసారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రాందాసు అత్వాల్ మాట్లాడుతూ చట్ట సభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్ల సాధించేందుకు బిసిలందరూ పెద్ద ఎత్తున పోరాటం చేయాలని కోరారు. బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వలన గత 70 సంవత్సరాలుగా బిసిలకు అన్యాయం జరుగుతోందన్నారు.

ఒకే భూమి లేదా డాక్యుమెంట్

రెండు బ్యాంకుల్లో రుణం కష్టం

మన తెలంగాణ/హైదరాబాద్ : పట్టాదార్ పాస్ పుస్తకాలు, పహణీలు, స్థిరాస్తి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో రెండు బ్యాంకులలో రుణాలు పొందడాన్ని నిరోధించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పట్టాదార్ పాస్ పుస్తకం, పహణీలతో పాటు ఇతర వివరాలన్నింటినీ మా భూమి పోర్టల్‌లో పొందుపర్చారు. రుణం కోసం బ్యాంకుల్లో దరఖాస్తు చేస్తే ఇక నుంచి పట్టాదార్ పాస్ పుస్తకాలు, పహణీలు అడగకుండా నేరుగా పోర్టల్‌లో పరిశీలించిన తరువాతే రుణాలు మంజూరు చేస్తారు. అనుమానం వస్తే తహశీల్దార్‌కు ఆన్‌లైన్‌లో సమాచారం ఇచ్చి అధికారికంగా నివృత్తి చేసుకుంటారు. రుణం విడుదల అయిన వెంటనే ఆన్‌లైన్‌లోనే ఏ బ్యాంకు, ఎంత రుణం, ఏ తేదీలో మంజూరు చేసింది నమోదు చేస్తారు. ఈ విధానం అనుసరించడం మూలంగా ముందుముందు ఒకే భూమి లేదా ఒకే డాక్యుమెంట్‌పై మరో బ్యాంకు నుంచి రుణం పొందే అవకాశం ఉండదు. ఈ విధానాన్ని వీలైనంత త్వరలో అమలు చేయాలనే కృతనిశ్చయంతో రెవెన్యూ శాఖ ఉంది. ఇందులో భాగంగానే రైతులకు టైటిల్ డీడ్ కమ్ పట్టాదార్ పాస్ పుస్తకాలను రెండు నెలలల్లో పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. బ్యాంకు రుణాల కోసం నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాలు సమర్పించి కోట్లాది రూపాయలు రుణం తీసుకోవడం, ఆ తరువాత ఎగవేయడం, చెల్లించకుండా భూములు తీసుకోవాలనే సవాళ్లు ఈ మధ్యకాలంలో వింటున్నాం. ఇలాంటి మోసాలతో పలు బ్యాంకులు కోట్లాది రూపాయలు ఆర్థికంగా నష్టపోయి, నష్టాల ఊబిలోకి పోతున్నాయి. రికవరీ కోసం వెళ్తే ఆ భూమి రుణం తీసుకున్న వ్యక్తిది కాదని తెలియడంతో బ్యాంకు అధికారులు తలలు పట్టుకుంటున్నారు. రెండేళ్ల క్రితం బ్యాంకుల ఫిర్యాదుతో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) అప్రమత్తమైంది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆర్‌బిఐ కోరింది. తాజాగా సిఎం కెసిఆర్ రెవెన్యూ రికార్డుల ఆధునీకరణపై పూర్తిస్థాయిలో సమీక్షించారు. ఇప్పటికే రికార్డుల కంప్యూటరీకరించామని, సమగ్ర రికార్డులతో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తామని రెవెన్యూ శాఖ అధికారులు చెప్పారు. గ్రామాలు, సర్వే నెంబర్లు, యజమానుల వారీగా పట్టాదార్ పాస్ పుస్తకాలు, పహణీల వివరాలను ఆన్‌లైన్‌లో పెట్టామన్నారు. ఈ వివరాలను సంబంధిత విఆర్‌ఒలతో పరిశీలించి ఫైనల్ చేస్తామన్నారు. సంబంధిత తహశీల్దార్‌తో మాభూమి ఫోర్టల్‌లో తనిఖీ చేసుకునే అధికారం బ్యాంకులకు కల్పిస్తున్నామని, ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటే మోసాలు ఉండవన్నారు. రుణం వివరాలను ఆన్‌లైన్‌లోనే నమోదు చేయాలని రెవెన్యూ శాఖ సూచించింది. ఈ విధానం అనుసరించడం మూలంగా ఒకే భూమిపై రెండు బ్యాంకుల నుంచి రుణం పొందే అర్హత ఉండదు.



ఇరిగేషన్ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా నాగేందర్‌రావు

మన తెలంగాణ/హైదరాబాద్: ఇరిగేషన్ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (అడ్మినిస్ట్రేషన్)గా నాగేందర్‌రావును ప్రభుత్వం నియమించింది. ఇఎన్‌సి బాధ్యతలు నిర్వహిస్తూనే, కాంతనపల్లి సుజల స్రవంతి సిఇగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. వాలంతరీ డైరెక్టర్ జనరల్‌గా ప్రభుత్వ జాయింట్ సెక్రెటరీ సింగారపు శ్రీనివాస్‌కు అదనపు బాధ్యతలు ఇచ్చారు. కరీంనగర్ ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అనిల్ కుమార్‌కు ఇఎన్‌సిగా నియమించారు. ఇఎన్‌సి హోదాలో కరీనగర్ ప్రాజెక్టుల బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ మేరకు తాత్కాలిక సర్దుబాట్లు చేస్తూ ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జోషి ఉత్తర్వులు జారీచేశారు.

ఇదిలా ఉండగా ఇఎన్‌సి (అడ్మినిస్ట్రేషన్)గా బాధ్యతలు నిర్వహించిన విజయ ప్రకాష్, వాలంతరీ డైరెక్టర్ జనరల్ నారాయణ రెడ్డి పదవీ విరమణ చేశారు. వాలంతరీలో నారాయణ రెడ్డికి పదవీ విరమణ సందర్భంగా వీడ్కోలు సభ నిర్వహించారు. జలసౌధలో జరిగిన విజయప్రకాష్ వీడ్కోలు సభకు మంత్రి హరీశ్‌రావు పాల్గొని, ఆయన సేవలను మరో రూపంలో వినియోగించుకుంటామని పేర్కొన్నారు.

తెలంగాణ సమగ్రాభివృద్ధిపై నేడు సిపిఐ రాష్ట్ర స్థాయి సదస్సు

మన తెలంగాణ/ హైదరాబాద్ : సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 'తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం' అనే అంశంపై మంగళవారం రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఉదయం 10:30 గంటలకు ఈ సదస్సు ప్రారంభమవుతోంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగే సదస్సులో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, తెలంగాణ జెఎసి చైర్మన్ కోదండరామ్, వామపక్ష నేతలు, వివిధ రంగాల ప్రముఖులు ప్రసంగిస్తారు. సదస్సులు రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల నుంచి ప్రజలు హాజరుకానున్నట్లు చాడ వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

వీడుతున్న మిస్టరీ

- విక్రమ్‌పై కాల్పుల ఘటనలో కీలక ఆధారాలు
- సిసిటివి ఫుటేజ్‌లో ఐదుగురు అనుమానితులు
- విక్రమ్ ఇంట్లో పని చేయని సిసిటివిలు
- గూగుల్ ఫుటేజ్‌లు తెప్పిస్తున్న పోలీసులు

మన తెలంగాణ/హైదరాబాద్ సిటీబ్యూరో : కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి ముఖేష్‌గౌడ్ కుమారుడు విక్రమ్‌గౌడ్ కాల్పుల ఘటనపై మిస్టరీ వీడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఈ కేసులో సోమవారం దర్యాప్తు అధికారులకు కీలక ఆధారాలు లభించాయి. శుక్రవారం తెల్లవారుజాము 2.30 గంటలకు ఫిల్మ్‌నగర్‌లోని తన ఇంట్లో జరిగిన కాల్పుల్లో విక్రమ్‌గౌడ్ గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగన రోజున విక్రమ్ ఇంట్లో సిసిటివిలు పని చేయలేదు. దీంతో పోలీసులు వారి ఇంటి సమీపంలో ఉన్న ఓ సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలించారు. అందులో ఘటన సమయంలో విక్రమ్ ఇంటి సమీపంలో ఐదుగురు వ్యక్తులు హడావిడిగా బయటికి, లోనికి వెళ్లినట్లు అస్పష్టంగా కనిపించాయి. ఈ ఫుటేజ్‌ను మరింత స్పష్టంగా తీర్చిదిద్దేందుకు నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్‌ఎస్‌ఎల్)కు పంపించారు. మరోపక్క విక్రమ్ ఇంట్లోకి వచ్చిపోయిన దృశ్యాలు లేకపోవడంతో గూగుల్ సంస్థ నుంచి తెప్పించుకోవాలని పోలీసు కమిషనర్ ఎం.మహేందర్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు ఆ సంస్థకు ఒక లేఖను కూడా రాసి పంపించారు. గూగుల్ సంస్థ నుంచి ఘటన సమయంలో విక్రమ్ ఇంటి వద్ద, పరిసర ప్రాంతాలలోని ఫుటేజ్‌లు దర్యాప్తు అధికారులకు అందనున్నాయి. ఈ ఫుటేజ్‌ల కోసం పోలీసులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే పోలీసులకు లభించిన సిసిటివి ఫుటేజ్‌లో ఐదుగురు వ్యక్తులు పారిపోతున్న దృశ్యాలు అస్పష్టంగా ఉంది. వారి చేతిలో గన్ ఉందా లేదా అనే విషయాన్ని మంగళవారం ఎఫ్‌ఎస్‌ఎల్ నివేదిక ద్వారా నిర్ధారించనున్నారు. ఇక నిందితులు ఉపయోగించిన కారు నెంబర్ కూడా అందులో అస్పష్టంగా కనిపించడంతో ఓ పోలీసు బృందం ఢిల్లీ వెల్లింది.

కారు నెంబర్‌ను డీకోడ్ చేసేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇక మరోపక్క సోమవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు 12 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. మరోపక్క ఘటన సమయంలో విక్రమ్ ఇంట్లో సిసిటివిలు ఎందుకు పని చేయలేదనే విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇదంతా పథకం ప్రకారం కావాలనే సిసిటివిలు పని చేయకుండా చేశారా? అనే వాదనలు వినిపిస్తున్నాయి. తన చుట్టూ ఉన్న ఆర్థిక, కుటుంబం, ఇతర సమస్యల నుంచి బయటపడేందుకు కిరాయి హంతకులతో కలిసి విక్రమ్ హత్యాయత్నం నాటకం ఆడాడ అనే అనుమానాలు కలుగుతున్నాయి. నిందితులు తుపాకీతో కాల్చిన తీరును జాగ్రత్తగా పరిశీలిస్తే విక్రమ్ చావాలని కాల్చలేదని స్పష్టంగా తెలుస్తుంది. అతని ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా, కేవలం గాయపడే విధంగా బుల్లెట్లు కాల్చారు. కట్టె విరగొద్దు పాము చావద్దు అనే సామెతగా ఈ వ్యవహారం నడిపించి ఉంటారని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఈ కేసు తిరిగి తిరిగి విక్రమ్ మెడకే చుట్టుకుంటోందని అనుమనాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే గనుక నిజమైతే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విక్రమ్ గౌడ్‌ను డిశ్చార్జి అయిన వెంటనే అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయి.

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

మన తెలంగాణ/హైదరాబాద్ : బి.టెక్ ప్రథమ సంవత్స రం రెండవ సెమిష్టర్ విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ సప్లి మెంటరీ పరీక్ష నిర్వహించాలని నిర్ణయించినట్లు జెఎన్ టియుహెచ్ రిజిస్ట్రార్ ఎన్.యాదయ్య తెలిపారు. 2016–17 విద్యాసంవత్సరంలో ప్రారంభించిన సిబిసిఎస్ విధానంలో బి.టెక్ ప్రథమ సంవత్సరం డిటెయిన్డ్ అయిన విద్యార్థుల నుంచి అందిన అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలల ప్రిన్సిపాళ్ల షరతుల మేరకు బి.టెక్ ప్రథమ సంవ టత్సరంలో డిటెయిన్డ్ అయిన విద్యార్థులను ద్వితీయ సంవత్సరం తరగతులను అనుమతించాలని తెలిపారు. త్వరలోనే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు వెల్లడించారు.

విద్యుత్ సంస్థలో ఔట్‌సోర్సింగ్ క్రమబద్ధీకరణపై పిల్

మన తెలంగాణ/ హైదరాబాద్ : హైకోర్టులో చెప్పిన దానికి భిన్నంగా తెలంగాణ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న 21 వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసుల్ని రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంపై సోమవారం హైకోర్టు దృష్టికి వచ్చింది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టడం లేదని, ఏదైనా చేయదలిస్తే హైకోర్టు దృష్టికి తీసుకొచ్చిన తర్వాత చేస్తామని గతసారి విచారణ సమయంలో విద్యుత్ సంస్థల తరపు న్యాయవాది హైకోర్టుకు హామీ ఇచ్చారని, అయితే 20,903 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసుల్ని రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని ప్రజాహిత వ్యాజ్యం తరపు న్యాయవాది సోమవారం ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈ పిల్‌పై మంగళవారం(నేడు) విచారణ జరుపుతామని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథన్, న్యాయమూర్తి టి. రజనీలతో కూడిన డివిజన్ బెంచ్ ప్రకటించింది. గత విచారణ సమయంలో ఔట్‌సోర్సింగ్ ప్రక్రియ కొనసాగకుండా స్టే ఇచ్చేందుకు నిరాకరించిన హైకోర్టు . న్యాయవాది హామీకి భిన్నంగా జరిగితే కోర్టుకు రావచ్చునని పిటిషనర్‌కు సౌలభ్యాన్ని కల్పించింది. 24 వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసుల్ని రెగ్యులరైజ్ చేసేందుకు విద్యుత్ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొంటూ హైదరాబాద్‌కు చెందిన నిరుద్యోగి శ్రావణ్ కుమార్ హైకోర్టులో పిల్ దాఖలు చేసిన విషయం విదితమే.

నేడు రాష్ట్రానికి ఎఐవైఎఫ్ లాంగ్ మార్చ్

మన తెలంగాణ/ హైదరాబాద్ : 'సేవ్ ఇండియా ఛేంజ్ ఇండియా' పేరుతో అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్‌ఎఫ్), అఖిలభారత యువజన సమాఖ్య(ఎఐవైఎఫ్) సంయుక్తంగా నిర్వహిస్తున్న లాంగ్ మార్చ్ మంగళవారం రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది. విద్య వ్యాపారీకరణ, కాషాయీకరణ, దళితులు, మైనారిటీలపై దాడులు, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ తదితర డిమాండ్‌లతో గత నెల 15న కన్యాకుమారిలో ప్రారంభమైన లాంగ్ మార్చ్ కేరళ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పర్యటించింది. సోమవారం ఉదయం 10 గంటలకు కోదాడలో ప్రవేశించనున్న ఈ యాత్రకు ఘన స్వాగతం పలికేందుకు ఎఐఎస్‌ఎఫ్, ఎఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు వేణు, శివ రామకృష్ణ, బి.రాములు యాదవ్ ఏర్పాట్లు చేశారు. అనంతరం కోదాడ నుండి సూర్యాపేట, నల్లగొండ, చౌటుప్పల మీదుగా రాత్రికి హైదరాబాద్‌కు చేరుకుంటుంది. మంగళవారం ఉదయం పదిగంటలకు ఉస్మానియా యూనివర్సిటీలో సభ ను నిర్వహిస్తారు. అనంతరం సిద్ధిపేటకు చేరుకొని, అక్కడ సభ నిర్వహిస్తారు. బుధవారం ఉదయం కరీంనగర్ నుండి బయలుదేరి పెద్దపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్‌ల మీదుగా లాంగ్ మార్చ్ సాగుతుంది. సెప్టెంబర్ 12న పంజాబ్‌లోని హుస్సేనీవాలాలో ఇది ముగియనుంది.

వృత్తి నైపుణ్య శిక్షణ - టార్గెట్ 14 వేలు

మన తెలంగాణ/హైదరాబాద్: నిరుద్యోగ యువతకు వివిధ వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహించేందుకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కార్యాచరణను రూపొందించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో (2017–18) రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో 14,000 మందికి ప్రత్యేక వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇప్పటికే తొలి త్రైమాసిక బడ్జెట్ కాలం ముగిసిన నేపథ్యంలో నైపుణ్యశిక్షణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని స్థానిక సంస్థలను మెప్మా ఆదేశించింది. సుమారు 25కు పైగా వివిధ వృత్తులలో నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. ప్రధానంగా 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగి, 5వ తరగతి నుంచి మొదలు డిగ్రీ, బిటెక్ చదివిన నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నారు. వారు ఎంచుకునే రంగాల ఆధారంగా ప్రత్యేక శిక్షణ ఇస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 14,000 మందిని లక్ష్యంగా పెట్టుకోగా ఇందులో కేవలం ఒక జిహెచ్‌ఎంసికే 2,500లు లక్ష్యాన్ని పెట్టుకోగా, స్థానిక సంస్థల వారిగా లక్ష్యాలను నిర్ణయించారు. నిర్ధేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవల్సిన బాధ్యత ఆయా జిల్లా అధికారులదేనని మెప్మా అధికారులు స్పష్టం చేశారు. స్థానిక సంస్థల పరిధిలోని మెప్మా బృందం, స్వయం సహాయక బృందాలు తమ పరిధిలో ఉన్న నిరుద్యోగ యువత పేర్లను నమోదు చేయాలని తెలిపింది.కాగా, వివిధ కోర్సులలో డగ్ర్స్‌ఫార్మా, ఐసిఐసిఐ పౌండేషన్, దుర్గాసాఫ్ట్ సంస్థలు నిరుద్యోగులకు వృత్తినైపుణ్య శిక్షణ ఇవ్వనుంది. 8వ తరగతి నుంచి డిగ్రీ, బిటెక్ చదివిన నిరుద్యోగులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు వారి వారి నైపుణ్యం ఆధారంగా ఉద్యోగావకాశాలు కూడా ఉంటాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. అయితే నిరుద్యోగులను గుర్తించిన వెంటనే వారిని కోర్సుల ఆధారంగా శిక్షణ ఇచ్చే కంపెనీలకు పంపించాల్సి ఉంటుంది.

ఢిల్లీ డైరెక్షన్‌లో గల్లీ యాక్షన్

మన తెలంగాణ/ హైదరాబాద్ : సిరిసిల్ల ఘటనపై ఢిల్లీ డైరెక్షన్‌లో గల్లీ యాక్షన్ అన్నట్లుగా కాంగ్రెస్ నేత, లోక్ సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ పర్యటన సాగిందని టిఆర్ఎస్ ఎంపి బాల్క సుమన్ అన్నారు. హైకమాండ్ డైరెక్షన్‌లో తెలంగాణ కాంగ్రెస్ నేతలు డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. మంత్రి కెటిఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకే సిరిసిల్ల ఘటనను కాంగ్రెస్ వాడుకుంటోందన్నారు. టిఆర్ఎస్ ఎల్‌పిలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్‌సి భానుప్రసాద్, ఎంఎల్‌ఏ ఆరూరి రమేశ్‌లతో కలిసి బాల్క సుమన్ మాట్లాడారు. కులాల మధ్య చి చ్చుపెట్టే కుట్రకు కాంగ్రెస్ పార్టీ తెరలేపిందని విమర్శించారు.



హమాలీల సమస్యల పరిష్కారానికి కృషి : సి.వి.ఆనంద్

మన తెలంగాణ/హైదరాబాద్: హమాలీల న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, వెంటనే సమ్మెను విరమించాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ సి.వి.ఆనంద్ విజ్ఞప్తి చేశారు. హమాలీల సమస్యలపై తమ శాఖ మంత్రితో చర్చించి, వీలైనంత త్వరగా సానుకూలమైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. జూలై 25 నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న తెలంగాణ సివిల్ సప్లైస్ హమాలీ యూనియన్(ఏఐటియుసి) ప్రతినిధులతో సోమవారం కమిషనర్ చర్చలు జరిపారు. గతంలో ఇచ్చిన జిఒ ప్రకారం హమాలీలకు ఇఎస్ఐ చట్టం అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని, స్వీపర్ల కనీస వేతనం అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు, ఉపాధ్యాయులు ఎస్.కె.బాబుమియాలు మాట్లాడుతూ, 50 సంవత్సరాలు నిండిన గీత, చేనేత, బిడి కార్మికులకు ఇస్తున్నట్లుగా హమాలీలకు కూడా వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని, తొలగించిన సెక్యూరిటీ గార్డులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు.

సింగరేణిలో ఎస్‌టిల కోసం 665 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలోని షెడ్యూల్డు తెగల (ఎస్‌టి) నిరుద్యోగ యువత కోసం సింగరేణి సంస్థ ఉద్యోగ నియామకాలు చేపడుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. సంస్థలో ఒకేసారి 665 బదిలీ వర్కర్ పోస్టుల భర్తీకి సోమవారం నోటిఫికేషన్ ఇచ్చింది. 18 నుంచి 45 ఏళ్ల వయసున్న ఎస్టీ అభ్యర్థులు, పదవ తరగతి ఉత్తీర్ణులైన, తెలంగాణకు చెందిన నిరుద్యోగ ఎస్టీ యువత దరఖాస్తు చేసుకోవాలని సింగరేణి సిఎండి ఎన్. శ్రీధర్ ఒక ప్రకటనలో కోరారు. ఆగస్టు 7 నుంచి సెప్టెంబర్ 2 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తామని, ఇతర వివరాలకు సంస్థ వెబ్‌సైట్‌లో చూడాలని సూచించారు.

2,709 ఎకరాల భూసేకరణ



మన తెలంగాణ/హైదరాబాద్: సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా సేకరించిన అటవీ భూములకు గాను ప్రత్యామ్నాయంగా అడవుల పెంపకం కోసం 2,709 ఎకరాలను యుద్ధప్రాతిపదికన సేకరించాలని మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రత్యామ్నాయ అడవుల పెంపకం కోసం సేకరించాల్సిన భూములపై సచివాలయంలో మంత్రులు హరీశ్, తుమ్మల సమీక్షించారు. మొత్తం 2,709 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఇందుకోసం ల్యాండ్ బ్యాంకు ఏర్పాటు చేసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలోని సీతారామతో పాటు రోళ్లవాగు, పాలెం వాగు మీడియం ప్రాజెక్టులు, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు, దేవాదుల, కల్వకుర్తి, డిండి తదితర ప్రాజెక్టుల్లో పెండింగ్‌లో ఉన్న భూసేకరణకు అటవీ అనుమతుల సమస్యలపై మంత్రులు చర్చించారు. ప్రత్యామ్నాయ అడవుల పెంపకం కోసం భూసేకరణ సమస్యలను అటవీశాఖ అనుమతి సమస్యలపై చర్చించారు. ఈ అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జోషి, ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్, ఈఎన్‌సి మురళీధర్‌రావు, అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఝా, అదనపు పిసిసిఎఫ్ శోభ, పలువురు చీఫ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.


ఎంకె సింగ్ సేవలు పొడిగింపు

మన తెలంగాణ/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం సేవలను అందించిన అంతర్గత భద్రతా విభాగం (ఐఎస్‌డబ్ల్యు) ఐజి ఎంకె సింగ్ సోమవారం పదవీ విరమణ చేశారు. కాగా ఆయన సేవలను మరో రెండేళ్లు వినియోగించుకోవాలని నిర్ణయించిన ప్రభుత్వం ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ(ఒఎస్‌డి)గా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎంకె సింగ్ పదవీ విరమణను పురస్కరించుకుని డిజిపి అనురాగ్‌శర్మ తన కార్యాలయంలో ఆయనను శాలువాతో సత్కరించి మొమెంటోను అందించారు. 1987 డిఎస్‌పి బ్యాచ్‌కు చెందిన ఎంకె సింగ్ ఆ తర్వాత ఐపిఎస్‌గా పదోన్నతి పొందారు. ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా, అనంతపురం జిల్లాల ఎస్పీగా పని చేశారు. హైదరాబాద్ నగర ట్రాఫిక్ డిసిపీగా, సిఐడిలో ఐజిగా పని చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ చీఫ్ నవీన్ చంద్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

బీడి కార్మికులకు కనీస వేతనం



మన తెలంగాణ/నల్లకుంట : బీడి కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాజకీయ జేఏసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ డిమాండ్ చేశారు.బీడికి 160పైసలు పెంచిన ప్రభుత్వం బీడి కార్మికుల వేతనాలను ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు.సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బీడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో జీఎస్‌టి నుంచి బీడి పరిశ్రమను మినహాయించాలని డిమాండ్ చేస్తూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 9లక్షల మంది బీడి కార్మికులు ఉంటే 3లక్షల 85 వేల మందికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు.బీడి కార్మికులందరికీ సుముచిత వేతనం ఇవ్వడంతో పాటు ఈఎస్‌ఐ,పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ,పెన్షన్‌ను రూ.2వేలు పెంచాలనని కోరారు.జీఎస్‌టి వల్ల కొత్త బీడి కంపెనీలు రాకపోగా ఉన్న కంపెనీలు మూతపడే ప్రమాదం ఉందని అన్నారు.ఈ విధానాల వల్ల సిగరేట్ లాంటి పెద్ద కంపెనీలకే మేలు జరుగుతుందని,చిన్న కంపెనీలు మూతపడే ప్రమాదం ఉందన్నారు.పురుషుల కంటే ఎక్కువగా మహిళ నిరుద్యోగులే ఎక్కువగా ఉన్నారని ,వారికి కుట్టుమిషన్ వంటి వాటిపై శిక్షణ ఇస్తే స్వయం ఉపాధితో ఆర్థికంగా నిలదొక్కుకుంటారని చెప్పారు.ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ బీడి పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు ఆభద్రత భావం ఏర్పాడే అనేక చర్యలును కేంద్రప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.కష్టాల్లో ఉన్న బీడి పరిశ్రమను జీఎస్‌టి పరిధిలోకి తీసుకువచ్చి కార్మికులకు మరింత ఇబ్బంది కలిగించే చర్యలు తీసుకుంటున్నారని విమర్శించారు.బీడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండి ఖాజామోహినుద్దీన్ అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోరాష్ట్ర కోశాధికారి జి అనురాధ ,ప్రధాన కార్యదర్శి ఆరెల్లి కృష్ణ,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



మన తెలంగాణ/హైదరాబాద్ : భారత మహిళా క్రికెట్ కెప్టెన్ మిథాలీరాజ్‌కు సోమవారం రైల్ నిలయంలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (స్పోర్ట్స్) పదోన్నతి పత్రాలు అందిస్తున్న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ యాదవ్

కరెంట్... ఇచ్చిపుచ్చుకుందాం!

సరళమైన పరస్పర ఒప్పందం కుదుర్చనున్న దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థలు



మన తెలంగాణ/హైదరాబాద్: ఏ రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉన్నా, దాన్ని అవసరమైన రాష్ట్రం తక్షణం అందిపుచ్చుకునే విధంగా సరళమైన పరస్పర ఒప్పందం కుదుర్చుకోవాలని దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థలు నిర్ణయించాయి. సోమవారం విద్యుత్‌సౌధలో ఎస్‌ఆర్‌పిసి (సదరన్ రీజియన్ పవర్ కమిటీ) అధ్యక్షులు డి.ప్రభాకర్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. మిగులు, లోటు విద్యుత్ ఉన్న రాష్ట్రాలకు ప్రయోజనం ఉండేలా దక్షిణాది రాష్ట్రాల మధ్య విద్యుత్ పంపిణీ కోసం ఒప్పందం చేసుకోవాల్సిన అవసరాన్ని టిఎస్ ట్రాన్స్‌కో చైర్మన్ ప్రభాకరరావు వివరించారు. ఇందుకోసం విధివిధానాలు రూపొందించడానికి ఓ ఉన్నత స్థాయి కమిటీని ఎస్‌ఆర్‌పిసి నియమించింది. ప్రస్తుతం ఇతర రాష్ట్రాలకు విద్యుత్ అమ్మాలన్నా, కొనాలన్నా, పవర్ ఎక్స్ఛేంజి ద్వారా లావాదేవీలు నడపాల్సి ఉంటుంది. ఇందుకోసం ఒక రోజు ముందుగానే డిమాండ్, లభ్యత అంచనాలతో సమాచారం అందించాల్సి ఉంటుంది. ఈ అంచనాలు కొన్నిసార్లు తప్పుతాయి. సరఫరా పెరిగి బ్యాక్ డౌన్ చేసిన పరిస్థితులు ఉన్నాయి. కొత్తగా ఒప్పందం చేసుకోవడం వల్ల ఒక గంటలోనే డిమాండ్, లభ్యత, కొనుగోళ్లు పూర్తిచేసుకునేలా దక్షిణాది రాష్ట్రాలన్నీ ఉమ్మడిగా ఏకాభిప్రాయానికి రావడంతో చాలా సమస్యలు పరిష్కారమవుతాయి. కొత్త ఒప్పందంతో మిగులు, లోటు వివరాలను ఎస్ఆర్ఎల్‌డిసి (సదరన్ రీజియన్ లోడ్ డిస్పాచ్ సెంటర్)కు ఆన్‌లైన్‌లో చెప్పడం, అవసరాన్ని బట్టి కొనుగోలు, వినియోగం చేయవచ్చు. ఇదంతా గంట లోపే పూర్తవుతుంది. ఇందుకోసం ప్రత్యేకంగా అధికారులతో వాట్సాప్ గ్రూప్, ప్రత్యేక పోర్టల్‌ను క్రియేట్ చేయాలని నిర్ణయించారు. ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ నిర్ణయించే రేట్లు ఈ క్రయవిక్రయాలకు వర్తిస్తాయి. ఈ కొత్త విధానానికి దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించి, ప్రాథమిక ముసాయిదాను ఆమోదించాయి. తుది ముసాయిదా, విధివిధానాల రూపకల్పనకు సభ్య కార్యదర్శి భట్ నాయకత్వంలో ఓ కమిటీని నియమించారు. ఈ కమిటీలో సభ్య రాష్ట్రాల ప్రతినిధులు ఉంటారు. ఆగస్టు 20న కేరళలో జరిగే సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటారు. ఈ ఒప్పందం కార్యరూపం దాలిస్తే దక్షిణాది రాష్ట్రాలకు దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు అవుతుందని ఎస్‌ఆర్‌పిసి చైర్మన్ ప్రభాకరరావు అన్నారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వార్ధా లైన్ నిర్మించడానికి తెలంగాణ రాష్ట్రం చూపిన చొరవ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎంతో మేలు కలిగిందని ఎస్‌ఆర్‌పిసి సభ్య కార్యదర్శి భట్ అన్నారు. ఈ లైన్ వల్ల దేశంలో ఎక్కడినుంచైనా విద్యుత్‌ను అందిపుచ్చుకోవడం సాధ్యమవుతుందన్నారు. రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ఇవ్వడం అసాధారణ నిర్ణయమన్నారు. సిఎం కెసిఆర్ చొరవ వల్లనే తెలంగాణలో విద్యుత్ రంగం ప్రగతి సాధ్యమైందని ప్రభాకరరావు అన్నారు. సమావేశంలో ఆయన అద్యక్షోపన్యాసం చేశారు. రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలో తీవ్ర విద్యుత్ సంక్షోభం ఉండేదని, ఇప్పుడు మిగులు విద్యుత్ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలతో పాటు వ్యవసాయ రంగానికి కూడా 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య అవగాహన, సహకారం పెరిగితే అందరికీ ప్రయోజనం కలుగుతుందని, ఇచ్చిపుచ్చుకునే దోరణి ఎప్పటికైనా మంచిదన్నారు. ఈ సమావేశంలో సభ్య కార్యదర్శి ఎస్‌ఆర్ భట్, కర్ణాటక ట్రాన్స్‌కో ఎం.డి జావేద్ అక్తర్, కేరళ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు సిఎండి డాక్టర్ కె.ఎలంగోవన్, తమిళనాడు ట్రాన్స్‌కో ఎం.డి ఎస్.షణ్ముగం, ఎపి ట్రాన్స్‌కో డైరెక్టర్ నాగరాజు స్వామి, కర్ణాటక పవర్ కంపెనీ ఎం.డి టిహెచ్‌ఎం కుమార్, సదరన్ రీజియన్ లోడ్ డిస్పాచ్ సెంటర్ జిఎం అంబునెసన్, టిఎస్ ట్రాన్స్‌కో జెఎండి శ్రీనివాసరావు, తెలంగాణ ఎస్‌పిడిసిఎల్ సిఎండి జి.రఘుమారెడ్డి, ఎన్‌పిడిసిఎల్ సిఎండి గోపాల్‌రావు, ఐదు రాష్ట్రాలకు చెందిన విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమ్మె విరమణ

మనతెలంగాణ/హైదరాబాద్: రేషన్ డీలర్లు సమ్మెకు వెళ్లకుండా పౌరసరఫరాల శాఖ అధికారులు చేసిన ప్రయత్నాలు కొంతమేరకు ఫలించినట్లు తెలుస్తోంది. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకం సమ్మెను విరమిస్తున్నట్లు తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్‌బాబు ప్రకటించారు. సోమవారం పౌరసరఫరాల శాఖ కమిషనర్ సి.వి.ఆనంద్‌తో రేషన్ డీలర్ల బృందం సమావేశమైంది. నామమాత్రపు కమిషన్‌లతో జీవనాన్ని కొనసాగించలేకపోతున్నామని, ప్రభుత్వం తమకు అన్ని విధాలా ఆదుకోవాలని డీలర్లు కోరారు. రేషన్ సరుకులు తీసుకునేందుకు సోమవారం నాటికి 13 వేల మంది డిడిలు కట్టారని, ఇసేవలో సర్వర్ డౌన్ ఉండటంతో డిడిలు కట్టడానికి మరో రెండు రోజులు గడువు ఇవ్వాలని కమిషనర్‌ను కోరారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్, కమిషనర్ సి.వి.ఆనంద్‌లకు డీలర్ల సంఘం తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు

పాలీక్లినిక్‌లను సందర్శించిన ఇసిహెచ్‌ఎస్ ఎం.డి

మన తెలంగాణ/హైదరాబాద్ : ఎక్స్ సర్వీసెమెన్ కాంట్రిబ్యూటరీ హెల్త్ స్కీమ్(ఇసిహెచ్‌ఎస్) మేనేజింగ్ డైరెక్టర్ మేజర్ జనరల్ అశోక్ కుమార్ జూలై 28 నుంచి 31 వరకు హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని పాలీక్లినిక్‌లను సందర్శించారు. సోమవారం తెలంగాణ, ఆంధ్ర సబ్ ఏరియా(టాసా) జనరల్ ఆఫీసర్ కమాండింగ్ (జిఒసి)తో ఇసిహెచ్‌ఎస్ పథకం అమలు గురించి చర్చించారు.

సిగరెట్, మద్యం తాగుతా.. డ్రగ్స్ వాడను

నాలుగు గంటల సిట్ విచారణలో చెప్పిన హీరో తనీష్

మన తెలంగాణ/హైదరాబాద్: నాకు డ్రగ్స్ అలవాటు లేదు, వాటి జోలికెప్పుడూ వెళ్ళలేదు, మద్యం తాగుతా, సిగరేట్ తాగుతా అని సినీ హీరో తనీష్ సిట్ విచారణలో వెల్లడించాడు. సోమవారం సిట్ ఎదుట విచారణకు హాజరైన హీరోను అధికారులు దాదాపు నాలుగు గంటలు ప్రశ్నించారు. డ్రగ్స్ కేసులో పట్టుబడ్డ జీషాన్ వద్ద లభించిన కాల్ డాటాలో తనిష్ వివరాలు వెల్లడవడంతో ఆయనకు అధికారులు నోటీసులిచ్చి విచారణకు రప్పించారు. ఇప్పుడిప్పుడే నేను సినీ రంగంలో నిలదొక్కుకుంటున్నా, మంచి పేరు సంపాదించాలనుకుంటున్న అలాంటి వాడిని ఇబ్బంది పెట్టడం సరికాదని, ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న తన పేరును ఇలాంటి వాటిల్లో వెల్లడవడం వల్ల భవిష్యత్ ప్రశ్నార్థకమవుతుందన్న ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిసింది. సినీ రంగంలో చాలా మందికి డ్రగ్స్ అలవాటుంది, ఈ డ్రగ్స్ అలవాటున్న వారెవరో కూడా మీకు తెలుసు అలాంటిది తనను విచారణకని పిలిచి కొత్తగా రాబట్టే అంశాలేముంటాయని అనుకుంటున్నారని తనీష్ అడిగినట్లు సమాచారం. కెల్విన్, జిషాన్‌లతో ఉన్న పరిచయంపై అధికారులు ప్రశ్నించగా, వారితో తనకెలాంటి పరిచయం లేదని, వాట్సప్, ఫోన్‌లలో తన సమాచారం ఉందంటే అది కేవలం ఈవెంట్‌ల సందర్భంగా జరిగింది కావచ్చని చెప్పినట్లు తెలిసింది. డ్రగ్స్ వ్యవహారంలో తనకెలాంటి సంబంధం లేదని, ఈ విషయంలో మీరెన్నిసార్లు విచారించినా, ఏ కోణంలో ప్రశ్నించినా ఇదే సమాధానం వస్తుందని స్పష్టం చేశాడు. మీ నుంచి నోటీసులు అందుకున్నప్పటి నుంచి నేను, నా కుటుంబం తీవ్ర ఆందోళనకు గురవుతున్నాం, నా ప్రమేయంపై స్పష్టమైన ఆధారాలుంటే చూపించండి, నా నిర్ధోషిత్వాన్ని నిరూపించుకునే ప్రయత్నం చేస్తా అని చెప్పినట్లు తెలిసింది. తనిష్‌తో పాటు అధికారులు ఇంజనీరింగ్ విద్యార్థులు అఖిల్ చౌదరి, నిరుపమ్‌రెడ్డిలను కూడా విచారించారు.

వాస్తవాలను ప్రసారం చేయండి : మీడియాలో కథనాలు ప్రసారం చేసే ముందు ఒకటికి రెండు సార్లు వాస్తవాలను తెలుసుకుని ప్రసారం చేస్తే బాగుంటుందని హీరో తనీష్ అన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ హడావిడితో మా భవిష్యత్ ప్రశ్నార్థకమవుతుందన్న విషయాన్ని గుర్తించాలని కోరారు. సిట్ అధికారులు ద ర్శకుడు పూరీ జగన్నాథ్, కెమెరామెన్ శ్యామ్ కె నాయుడు, ఆర్ట్ డైరెక్టర్ చిన్నా, సుబ్బరాజు, చార్మీ, ముమైత్‌ఖాన్, హీరో రవితేజ, నవదీప్, శ్రీనివాసరాజు, తరుణ్‌లను ప్రశ్నించారు.

సెలవుపై అకున్?

డ్రగ్స్ కేసు దర్యాప్తులో 12 మంది కీలక వ్యక్తుల విచారణ ముగిసిన నేపథ్యంలో ఆగస్టు 5 నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ సెలవుపై వెళ్తున్నట్లు తెలిసింది. వాస్తవానికి కేసు దర్యాప్తు ముమ్మరంగా సాగుతున్న సమయంలోనే అకున్ సెలవుపై వెళ్ళేందుకు సిద్ధమయ్యారు. కేసు తీవ్రత నేపథ్యంలో సెలవుపై వెళ్ళడంపై విమర్శలు, అనుమానాలు జోరందుకున్నాయి. దీంతో సిఎం కెసిఆర్ స్వయంగా అకున్‌తో మాట్లాడి సెలవును రద్దు చేసుకోవాలని సూచించడంతో యధావిధిగా విధులను కొనసాగించారు. తాజాగా మంగళవారంతో కేసు దర్యాప్తు పూర్తి కావడంతో గతంలో ప్రభుత్వం అనుమతించిన సెలవులను వినియోగించుకోవాలని అకున్ నిర్ణయించుకున్నారని అంటున్నారు.





రేవంత్ పాదయాత్ర ఉద్రిక్తం

మన తెలంగాణ/హైదరాబాద్: డ్రగ్స్ వ్యాపారాన్ని నిరసి స్తూ సోమవారం హైదరాబాద్‌లోని లిబర్టీ అంబేడ్కర్ విగ్ర హం వద్ద నుంచి నాంపల్లి అబ్కారీ భవన్ వరకు టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రేవంత్ రెడ్డి తలపెట్టిన పాదయాత్ర ఉద్రిక్తతకు దారితీసింది. పాదయాత్ర కోసం రేవంత్ టిడిపి నేతలతో కలిసి అంబేద్కర్ విగ్రహ సమీపంలోకి చేరుకోగానే అడ్డుకొని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ డ్రగ్స్ కేసులో ఉన్న ప్రముఖుల పేర్లను బయటపెట్టవద్దని విచారణాధికారి అకున్ సభ ర్వాల్ పై ఒత్తిడి తీసుకువస్తున్నది ఎవరో తేల్చాలని డిమా ండ్ చేశారు.ఇతర రాష్ట్రాలు నిషేధించిన డీజే షోలను హైదరాబాద్‌లో నిర్వహించడంతో పాటు వాటికి టూరి జం శాఖ నిధులను మళ్ళించిన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. టిడిపి హయాంలో హైదరాబాద్ కు ఐటి హబ్బులు తీసుకువస్తే, టిఆర్ ఎస్ హయాంలో క్లబ్బులు, పబ్బులు తీసుకువ చ్చారని మండిపడ్డారు. డ్రగ్స్ దందాపై తాము అందించిన సాక్ష్యాధారాలను సిఎం కె. చంద్రశేఖర్‌రావు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రావుల చంద్రశేఖర్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, సతీష్ మాదిగ, మేకల సారంగపాణి, అమర్ నాథ్ బాబు టిఎన్‌ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చిలుక మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టి హబ్‌లో ఇష్టారాజ్యంగా భూ కేటాయింపులు

మన తెలంగాణ/హైదరాబాద్ సిటీబ్యూరో: టి హబ్ ద్వారా హైదరాబాద్ నాలెడ్జ్ పార్కులో ఇష్టారాజ్యంగా భూ కేటాయింపులు, లే అవుట్లు, నిర్మాణ అనుమతులు జారీ చేశారని తెలుగుదేశం రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. టి హబ్‌లో చేపడుతున్న నిర్మాణాలు, లే అవుట్ల ఆమోదానికి సంబంధించిన వివరాలను సమాచార హక్కు చట్టం ద్వారా అడిగినా జిహెచ్‌ఎంసి అధికారులు ఇవ్వడం లేదని అన్నారు. సోమవారం ఆయన జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో చీఫ్ సిటీప్లానర్ దేవేందర్‌రెడ్డిని కలిశారు. అనంతరం రేవంత్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నాలెడ్జ్ పార్కు ద్వారా మొత్తం 450 ఎకరాలతో లే అవుట్ చేయడంతో పాటు పారిశ్రామిక శాఖకు చెల్లించాల్సిన ఫీజులకు కూడా ప్రభుత్వం రాయితీలిచ్చిందని ఆరోపించారు. జిహెచ్‌ఎంసి అధికారులు ఆర్‌టిఐ ద్వారా సమాచారమివ్వకుండా, అన్ని రకాల ఉల్లంఘనలకు పాల్పడే విధంగా ప్రభుత్వం ఒత్తిడి తెస్తుందని అన్నారు. ఈ నాలెడ్జ్ సిటీలో ఫీజుల రాయితీల మినహాయింపులు కూడా ఇష్టారాజ్యంగా ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఆరోపించారు.

నేరెళ్ల ఘటనపై సిఎం మౌనమెందుకు?

నిలదీసిన బిజెపి అధ్యక్షుడు లక్ష్మణ్



మన తెలంగాణ/హైదరాబాద్: సిరిసిల్ల జిల్లా నేరెళ్ళలో జరిగిన పోలీసుల దాష్టికంపై ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు మౌనం వహించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మ ణ్ ప్రశ్నించారు. దళితుల పట్ల పోలీసులు అనుసరించిన దమనకాండపై విచారణకు ఎందుకు ఆదేశించలేదో ప్రజలకు కెసిఆర్ వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఘటనకు కారణమైన జిల్లా ఎస్‌పిని కాపాడటం వెనుక ఉన్న కారణమేమిటని ఆయన అడిగారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధికార ప్రతినిధులు కె. మాధవి, పుష్పలీలతో కలిసి ఆయన మాట్లాడారు. పోలీసుల చిత్రహింసలకు కొంత మంది కిడ్నీలు దెబ్బతిన్నాయని, మరికొంత మంది నడవలేని స్థితిలో ఉన్నారని, అయినప్పటికి వారికి కార్పొరేట్ వైద్యం ఇప్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దుర్మార్గమన్నారు. కరీంనగర్‌లో బాధితులను పరామర్శించేందుకు మంగళవారం వెళ్తున్నట్లు ఆయన తెలిపారు.

2019లో టిఆర్‌ఎస్‌కు మా సత్తా చూపిస్తాం: రాష్ట్రంలో బిజెపి బలోపేతం కాబోదంటూ సిఎం కెసిఆర్ చేసిన వ్యాఖ్యలపై లక్ష్మ ణ్ స్పందించారు. ఎవరి సత్తా ఏమిటో, ఎవరి పాలన ఎలా ఉందో ప్రజలు గ్రహిస్తున్నారని, బిజెపి గురించి కెసిఆర్ మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. 2014కు ముందు లోక్‌సభలో టిఆర్‌ఎస్ బలమెంత కేవలం రెండు సీట్లు అన్న విషయాన్ని విస్మరించినట్లున్నారన్నారు. మా బలమేంటో 2019 ఎన్నికల్లో చూపిస్తామని, ప్రభుత్వ వైఫల్యాలపై అక్టోబర్ నుంచి పోరాటాలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, వాగ్దానాల అమలులో వెనక్కు తగ్గడం, సెప్టెంబర్ 17 ను అధికారికంగా నిర్వహించక పోవడం, ఎంఐఎం పార్టీకి తొత్తుగా మారడం తదితర అంశాలన్నింటినీ తీసుకుని ప్రజల్లోకి వెళ్తామన్నారు. మూసీ ప్రక్షాళనా, సింగరేణి కార్మికుల సమస్యలు తదితర అంశాలపై ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు.


స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 మార్గదర్శకాలు

మన తెలంగాణ/హైదరాబాద్ సిటీబ్యూరో : స్వచ్ఛ సర్వేక్షన్ 2018 నిర్వహణను దేశంలోని 4,041 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ సోమవారం ప్రకటించింది. 2017 స్వచ్ఛ సర్వేక్షణ్‌ను దేశంలోని 434 నగరాల్లో చేపట్టగా ఈ సారి 4,041 నగరాల్లో పారిశుధ్య, నగరాభివృద్ధికి చేపడుతున్న స్వచ్ఛ కార్యక్రమాలకు 2వేల మార్కులను కేటాయించి, సర్వే నిర్వహించనున్నారు. అయితే 2018 స్వచ్ఛ సర్వేక్షణ్‌కు చేపట్టిన ప్రామాణిక మార్గదర్శకాల్లో అత్యధిక జిహెచ్‌ఎంసి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు ఉండడం విశేషం. అయితే 4,041 పట్టణాలు, నగరాలను జనాభా లేదా విస్తీర్ణం ఆధారంగా పలు విభాగాలుగా విభజించి స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహించే అంశంలో మరింత స్పష్టత రావాల్సి ఉంది. 2018 సర్వేకుగాను ప్రజాభిప్రాయ సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం గమనార్హం. అయితే 2017 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మొత్తం రెండు వేల మార్కులు విధించగా ఈ 2018 స్వచ్ఛ సర్వేక్షణ్‌ను 4,000 మార్కులకు చేపట్టనున్నారు. కేటాయించిన 4వేల మార్కుల్లో ప్రధానంగా స్వచ్ఛ కార్యక్రమాలపై నగరవాసుల అభిప్రాయాలకు అత్యధికంగా 40 శాతం(1600) మార్కులు, నగరంలో చేపట్టిన పలు స్వచ్ఛ కార్యక్రమాలు, వాటి ప్రభావంపై అందచేసే నివేదికలకు 35 శాతం(1400), స్వచ్ఛ భారత్ మిషన్ సర్వే బృందం నేరుగా చేపట్టే క్షేత్రస్థాయి తనిఖీల పరిశీలనలకు 25 శాతం(1000) మార్కులు కేటాయించారు. కాగా స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సమర్పించిన పత్రాలు, క్షేత్రస్థాయి పరిశీలనలో తేడా ఉంటే వ్యతిరేకంగా మార్కుల్లో కొత విధిస్తారు.

నాన్ అక్రిడిటేషన్ జర్నలిస్టులకు హెల్త్ కార్డులు

మన తెలంగాణ/హైదరాబాద్: హెల్త్ కార్డుల కోసం నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఆగస్టు 16లోపు దరఖాస్తు చేసుకోవాలని జర్నలిస్టుల హెల్త్‌కార్డుల సమీక్ష కమిటీ తెలిపింది. సమాచార శాఖ కమిషనరేట్‌లో సోమవారం తెలంగాణ స్టేట్ మీడియా అకాడమీ, హెల్త్ కార్డుల సమీక్ష కమిటీ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న నాన్ అక్రిడేటెడ్, వర్కింగ్, రిటైర్డ్ జర్నలిస్టులు www.ipr.tg.nic.in వెబ్‌సైట్ లేదా డిపిఆర్‌వో నుంచి దరఖాస్తులు తీసుకుని తమ సంస్థ ఎడిటర్/బ్యూరోచీఫ్/ఎడిషన్ ఇన్‌చార్జ్/జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సంతకంతో సర్టిఫై చేసుకుని నిర్థీత గడువులోపు సమాచార శాఖ కమిషన్ కార్యాలయం లేదా, జిల్లా పౌరసంబంధాల అధికారి(డిపిఆర్‌వో) కార్యాలయంలో సమర్పించాలని తెలిపింది. దరఖాస్తుతో పాటు తమ గుర్తింపు కార్డు లేదా అపాయింట్‌మెంట్ లేఖను కూడా జతచేయాలని పేర్కొన్నది.

“ఆదర్శాలు ఆదుకోనంత మాత్రాన ఓటమి అనుకోవటం తప్పు. అలా అనుకొని ఆదర్శాలను మరచిపోవడం అసలైన ఓటమి.
– గాంధీజీ ”



వినదగు విజ్ఞుల మాట!

సంపాదకీయం

‘‘మన రాజ్యాంగం ప్రబోధించిన ఉదార, లౌకిక విలువలకు అండగా నిలబడకపోతే, మాట్లాడకపోతే మేము మన దేశానికి అన్యాయం చేసిన వారమవుతాం.’’ ఈ మాటలన్నది 114 మంది వెటరన్స్ బృందం. ఉన్నత పదవులతో దేశసేవకు జీవితాన్ని అంకితం చేసిన ఆ పెద్దల్లో అడ్మిరల్ ఎల్.రాందాస్, మేజర్ జనరల్ దీపంకర్ బెనర్జీ, మేజర్ జనరల్ ఎం.పి.ఎస్.కందళ్ ఉన్నారు. జులై 30 వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి, ముఖ్యమంత్రులకు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్‌లకు వారు రాసిన లేఖలో మైనారిటీలపై ఇటీవల కాలంలో జరుగుతున్న దాడులపట్ల, వాక్ స్వాతంత్ర్యంపై దాడిపట్ల తమ ఆవేదనను వ్యక్తం చేశారు.‘‘విచారంతో ఈ లేఖ రాస్తున్నాం. ఇటీవలి ఘటనలు–మన దేశాన్ని ఆవహిస్తున్న విభజన వాదంపట్ల మా విచారాన్ని నమోదు చేయటానికి ఈ లేఖ రాస్తున్నాం’’ అని వారు పేర్కొన్నారు.

ప్రస్తుతం నెలకొని ఉన్న భయం, బెదిరింపు, ద్వేషం, అనుమాన వాతావరణానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వేలాదిమందిని సమీకరిస్తున్న ‘నాట్ ఇన్ మై నేమ్’ క్యాంపెయిన్‌లో వారు భాగస్వాములయినారు. గతనెలలో అనేక నగరాల్లో ఈ క్యాంపెయిన్ పేరుతోనే మేధావి తరగతులకు చెందిన వేలాదిమంది సోషల్ మీడియా ద్వారా సమీకృతమై దేశంలో గోరక్షణ భుజకీర్తులు తగిలించుకున్న గుంపులు మైనారిటీలు, దళితులపై సాగిస్తున్న హత్యలు, దాడులను నిరసించటం గుర్తు చేసుకోదగింది. కొంతకాలంగా గో భక్తులు వివిధ రాష్ట్రాల్లో చట్టాన్ని చేతిలోకి తీసుకుని దాడులకు పాల్పడుతున్నప్పటికీ సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు నిందితుల పట్ల కఠినంగా వ్యవహరించలేదు. ఈ క్యాంపెయిన్ ఆందోళన తదుపరే ప్రధాని నరేంద్రమోడీ తొలిసారి గొంతు విప్పారు. గోరక్షణ పేరుతో కొన్ని స్వయం నియమిత బృందాలు అరాచకాలకు పాల్పడటం అనుమతించరానిదన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకున్నవారి పట్ల రాష్ట్రప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలన్నారు. అయితే బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాల సానుకూలత కారణంగానే హిందూత్వ వీరావేశ పరులు మైనారిటీలు, దళితులపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. సామాజిక వాతావరణం కలుషితమవుతున్న నేపథ్యంలో విజ్ఞతకు, రాజ్యాంగ విలువల పరిరక్షణ కొరకు పెద్దలు విజ్ఞప్తి చేయటం ఎంతో సముచితంగా ఉంది. ‘‘హిందూయిజానికి రక్షకులుగా తమను తాము నియమించుకున్న వ్యక్తులు నిరంతరాయంగా సాగిస్తున్న అరాచకాన్ని దేశం చూస్తున్నది. ముఖ్యంగా ముస్లింలు, దళితులను లక్ష్యంగా దాడులు చేయటాన్ని ఖండిస్తున్నాం’’ అని ఆ పెద్దలు తెలిపారు. ‘‘రాజ్యం కళ్లు మూసుకోగా, మీడియా సంస్థలు, పౌర సమాజ బృందాలు, విశ్వవిద్యాలయాలు, స్కాలర్స్‌పై దేశద్రోహ ముద్ర వేస్తున్నారు, హింసాయుత దాడులు చేస్తున్నారు. మేము వాటిని చూడకుండా ఉండలేము’’ అని వారు హెచ్చరిక చేశారు.


65మంది ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు(రిటైర్డ్) కొద్దినెలల క్రితం మోడీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఇలాంటి బహిరంగలేఖ రాశారు. మోడీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఈ మాజీ ఉన్నతాధికారులు రాసిన లేఖకు మీడియా ప్రచారం ఇవ్వకపోవటాన్ని అర్థం చేసుకోవచ్చు. ఇవాళ మీడియాపై కార్పొరేట్ నియంత్రణ శక్తికిది నిదర్శనం. వారు మోడీ ప్రభుత్వ ‘‘నిరంకుశ పెత్తందారీతనాన్ని, మెజారిటీ వాదాన్ని’’ ఖండించారు. రాజ్యాంగ నిర్మాతలు ఉద్దేశించిన రాజ్యాంగ స్ఫూర్తిని పునరుద్ధరించాలి, రక్షించాలి’’ అని కోరారు.

ప్రభుత్వం తన సొంత ఎజండాతో ఏకపక్షంగా ముందుకెళుతున్నప్పుడు దాన్ని హెచ్చరించటం విజ్ఞుల కర్తవ్యం. అయితే ‘మమ్ము బలపరచనివారు మాకు వ్యతిరేకులు, మమ్ము విమర్శించేవారు దేశద్రోహులు’ అని ముద్రవేసే వాతావరణం నెలకొన్న పరిస్థితుల్లో పౌరసమాజం బిగ్గరగా గొంతెత్తాలి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ ఒంటెత్తు పోకడను నిరోధించగలిగింది మేధావుల వాణి. అది మరింత బలంగా వినిపించాలి.

విద్యా రుణాల భారీ బకాయిలు

చూపు

విద్య అంతకంతకూ ఖరీదు అయిపోవడంతో చదువులకోసం రుణాలు తీసుకొనేవారి సంఖ్య కూడా పెరిగిపోతోంది. వారిలో చాలామంది భారీగా ఫీజులు వసూలు చేసే ప్రయివేటు సంస్థలలో చదువుకుంటున్నందు వల్ల రుణాలపై ఆధారపడుతున్నారు. ఉన్నత విద్యకు తీసుకొంటున్న రుణాలను పరిశీలిస్తే ఆశ్చర్యం కలగక మానదు. 2000 సంవత్సరంలో అవి మొత్తం రూ. 300కోట్లు కాగా ఇప్పుడది రూ.72,000 కోట్లను చేరింది. విద్యా రంగం నుంచి మొండి బకాయి (ఎన్‌పిఎ)లు అత్యంత వేగంగా పెరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.



సాధారణంగా ఈ డబ్బు చేరేది ప్రయివేటు ఉన్నత విద్యా సంస్థలకు. అవి ప్రధానంగా రాజకీయవాదుల నిర్వహణలోనివి. నాసిరకం బోధనలతో వారు ఇంత సొమ్ము గడిస్తున్నారు. ఆ రుణాలను రద్దు చేయాలని తీవ్రమైన ఒత్తిడి ఉంది. ఆ రుణాలు ఉన్నత విద్యను చాలా మందికి అందుబాటులోకి తేవడం ద్వారా మంచికే వినియోగ మయినట్లు అలా డిమాండ్ చేసేవారు అంటున్నారు. తీసుకొన్న రుణాలు ఎగగొట్టడాన్ని ప్రజాస్వామ్య బద్ధం చేయడం వల్ల సమాజానికి మేలు కలుగుతుందా అన్నది ముందు స్పష్టం కావాలి. ఇటీవల ఓ నివేదిక చెబుతున్న దానిని బట్టి విద్యారంగంలో బ్యాంకులకు మొత్తం మొండి బకాయిలు 2013 మార్చిలో గల రూ. 2,615 కోట్ల నుంచి డిసెంబర్ 2016 నాటికి రూ. 6,336 కోట్లకు పెరిగాయి. అంటే మన బ్యాంకులు 142 శాతం విద్యార్థి రుణాల ఎగవేతను చవిచూశాయి.

విద్యార్థి రుణాల బకాయిలు తీర్చకుండా ఎగవేసే ఈ పరిస్థితి తీవ్ర ఆందోళనకరం. ఇంతవరకు ఇటువంటి సమస్య అమెరికాకే పరిమితం అని భావించేవారు. ఆ దేశంలో విద్యార్థి రుణ బకాయిల మొత్తం1.3 ట్రిలియన్ డాలర్లు. విద్యా ఖర్చులు పెరిగిపోతున్నందు వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. విద్యను మధ్యలో మానివేసి తక్కువ జీతానికి ఉద్యోగ మార్కెట్‌లో చాలామంది చేరిపోతూ రుణ బకాయిలను ఎగగొడుతున్నారు. కొంతకాలం నుంచి ఈ సమస్య బ్రిటన్‌కు కూడా పాకింది. అక్కడ విద్యార్థి రుణ బకాయిల మొత్తం 100.5 బిలియన్ పౌండ్లను చేరింది. 2015లో యూనివర్సిటీ చదువు పూర్తయిన విద్యార్థులలో 70 శాతంమంది ఇంకా తమ బకాయిలను చెల్లిస్తూనే ఉన్నారు. ఆ చెల్లింపు ఈ పాటికి పూర్తి కావాల్సి ఉంది. ఈ సమస్య అమిత వేగంగా మన దేశాన్ని కూడా చేరింది.

ఉన్నత విద్యారంగంలో డిగ్రీల పంపిణీ జరుగుతున్నంత పెద్ద సంఖ్యలో ఉద్యోగ కల్పన జరగడం లేదు. నిరుద్యోగ యువతీ యువకుల సంఖ్య వేలల్లో ఉంటోంది. విద్యార్థి రుణాల చెల్లింపుపై ఇది ప్రభావం చూపిస్తోంది. ఈ సమస్యను ఎంత త్వరగా పరిష్కరిస్తే అంత త్వరగా సంక్షోభం తప్పుతుంది. ఐదు, పదేళ్ల క్రిందటితో పోలిస్తే ఇప్పుడు కాలేజీల్లో చేరే విద్యార్థుల సంఖ్య చాలా ఎక్కువ. జనాభా పెరుగుదల మూలంగా, దేశ జనాభాలో యువత సంఖ్య అధికమైన కారణంగా వీరి సంఖ్య పెరుగుతోంది. మనిషి జీవికకు అవకాశాలను కాలేజీ డిగ్రీ పెంచుతుందని సాధారణ విశ్వాసం ప్రబలంగా ఉంది. అందుకు తగినట్లుగా విద్యా సంస్థల్లో స్థూల చేరిక నిష్పత్తి (జిఇఆర్)ని ఎగదోయడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి కూడా తోడవుతోంది.

దేశంలో 15–34 ఏళ్ల వయస్సు యువజనం సంఖ్య 2001లో 353 మిలియన్లు కాగా, 2011లో 430 మిలియన్‌లకు పెరిగింది. 2021 నాటికి ఆ సంఖ్య మరింతగా పెరిగి 464 మిలియన్ల సంఖ్యను చేరవచ్చు. అయితే 2026కి 458 మిలియన్‌లకు తగ్గిపోయే సూచన కూడా ఉంది. దేశంలో చాలామంది జీవితాలు బాగుపడతాయన్న గట్టి నమ్మకంతో కాలేజీ విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రభుత్వం కూడా మరింత మంది యువతీ యువకులను కాలేజీలకు ఆకర్షించే కృషి సాగిస్తోంది. అందువల్ల దేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుందని ప్రభుత్వం ఆశిస్తోంది. ఫలితంగా ప్రస్తుత జిఇఆర్ 24.5 శాతం (2015–16) రానున్న కొద్ది సంవత్సరాల్లో 30 శాతానికి పెరగవచ్చునని భావిస్తున్నారు. 2010–11లో దేశంలో మొత్తం విద్యార్థుల సంఖ్య 2 కోట్ల 75 లక్షలు. 2013 సెప్టెంబర్ నాటికి ఆ సంఖ్య 3 కోట్ల 23 లక్షలకు చేరింది. 2015–16 అఖిల భారత ఉన్నత విద్యా సర్వే సంస్థ (ఎఐఎస్‌హెచ్ఇ) నివేదిక ప్రకారం 2015 సెప్టెంబర్ నాటికి దేశం మొత్తంలో ఉన్నత విద్యా సంస్థల్లో చదువుకుంటున్న వారి సంఖ్య 3 కోట్ల 46 లక్షలు. దిగువ ఆదాయ వర్గాల నుంచి విద్యార్థుల సంఖ్య పెరగడం విద్యా రుణాల వల్లనే జరిగింది. విద్యా ఖర్చులు పెరుగుతున్నందువల్ల పేద వర్గాల విద్యార్థులు భారీగా బ్యాంకుల రుణాలపై ఆధారపడి డిగ్రీ చదువులు సాగిస్తున్నారు. ఎన్నో కష్టాల కోర్చి వారు సంపాదించేది డిగ్రీ మాత్రమే. ఆ తర్వాత పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులలో అయినకాడికి అప్పులు చేసి చేరుతారు. వారికి సరియైన సలహాలు అందడం లేదు.

చాలామంది చదువు పూర్తి అయ్యాక విధిగా కొంతకాలం నిరుద్యోగులుగా గడపాల్సిన పరిస్థితి కూడా ఉంది. లేకుంటే చదువుకు తగ్గ ఉద్యోగం రాక తక్కువ జీతంతో సరిపెట్టుకుని పనిచేయాల్సి ఉంటోంది. గత కొన్నేళ్లుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో కూడా చదువు ఖరీదు పెరిగిపోయింది. ప్రయివేటు విద్యా సంస్థల్లో ఫీజుల భారం మోయరానిదిగా ఉంది. మధ్యతరగతి ఆదాయ వర్గాల విద్యార్థులు కూడా చదువుల భారం మోయలేక బ్యాంకు రుణాలపై ఆధారపడి డిగ్రీలు సంపాదిస్తున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల విస్తరణ మందగించడంతో చాలామంది ప్రయివేటు సంస్థలనే ఆశ్రయిస్తున్నారు. 2016లో ‘నూతన విద్యా విధానం’ పై టిఎస్ఆర్ సుబ్రమణియన్ కమిటీ నివేదికలో ఉన్నత విద్యారంగాన్ని అడ్డూఅపూ లేకుండా ప్రైవేటీకరించడాన్ని తప్పుబట్టారు. ఒక అంచనా ప్రకారం 2000, 2015 మధ్య ప్రతిరోజూ కనీసం 6 కొత్త కాలేజీలు దేశంలో నెలకొన్నాయి. వాటిలో ప్రయివేటు కాలేజీలే ఎక్కువ.

మొత్తం కాలేజీల సంఖ్యలో 78% ప్రైవేటువే అని లెక్క తేలింది. 2010–2011లో ఇది 70% ఉండేది. అలాగే ప్రయివేటు విద్యా సంస్థలను ఆశ్రయిస్తున్న విద్యార్థుల సంఖ్య 67% చేరింది. 2010–2011లో ఇది 61% మాత్రమే. ఇలా ప్రయివేటు సంస్థల విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న కొద్దీ బ్యాంకు రుణాల మొత్తం కూడా పెరుగుతూ వచ్చింది. విద్యార్థుల నైపుణ్యాన్నిగాని, జ్ఞానాన్నిగాని తగినంతగా పెంచే విధమైన విద్య మన కాలేజీల్లో కొరవడడంతో ఉపాధి మార్కెట్లో పట్టభద్రులు తెల్లముఖం వేస్తున్నారు. ఇది కూడా రుణ బకాయిలు తీర్చలేకపోవడానికి దారి తీస్తోంది. సుబ్రమణియన్ కమిటీ నివేదిక చెప్పినట్లుగా మన ప్రయివేటు విద్యా సంస్థల్లో చాలా భాగం కేవలం డిగ్రీలు అమ్మే దుకాణాలే!

– పుష్కర్

రైతులకు ధీమా ఇవ్వని బీమా



బి.నర్సన్
9440128169

పంటల బీమా పథకాలు ఉండగా పంట పండిన రైతు ప్రాణమెందుకు తీసుకుంటున్నాడో ఓ అర్థం కాని విషయమే. బ్యాంకుల్లో పంట రుణాలు బీమా చేయడం తప్పనిసరై ఉండగా ప్రభుత్వాలు ఆ అప్పులను సొంత సొమ్ముతో మాఫీ చేసే పరిస్థితులు ఎందుకొస్తున్నాయో మరో తిరకాసు అంశం. ఏ రకంగా చూసినా పంటల బీమా ఎండ మావిలాగే కనిపిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత ఫిబ్రవరిలో ఆరంభించిన కొత్త బీమా పథకంతో ఈ ఎండమావి కాస్తా ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఒయాసిస్సుగా మారే అవకాశం మెండుగా ఉంది.

అత్యధిక జనాభా జీవనాధారం వ్యవసాయమే అయినా మనదేశంలో పంటల బీమా ఉండవలసిందే. అభివృద్ధి చెందిన అమెరికా, కెనడా, చైనా, జపాన్ లాంటి దేశాల్లో ఇది ఎప్పటి నుండో అమలులో ఉంది. 1976లో ప్రొ॥దండేకర్ సిఫారసుల మేరకు మన దేశంలో పంటల బీమా ప్రయోగాత్మకంగా మొదలైంది. 1985లో సమగ్ర పంటల బీమా పథకం ప్రవేశ పెట్టబడింది. దాని స్థానంలో కొన్ని మార్పులతో 1999జూన్ 23నుండి జాతీయ వ్యవసాయ బీమా పథకం తెరమీది కొచ్చింది. ఇప్పుడు 2016 ఫిబ్రవరి 18నాడు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో పంటల బీమాలో మరో శకం ఆరంభమైంది.

మొదట్లో ఈ పథకాన్ని ప్రభుత్వ సంస్థ అయిన జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లోని ఓ విభాగం ద్వారా అమలు పరచారు. బీమా నిర్వహణలో బ్యాంకర్లు, బీమా అధికారులు, వ్యవసాయ సిబ్బంది ప్రధాన పాత్రధారులు. పంట దిగుబడులపై సరియైన అధ్యయనాలు జరగకుండానే బీమా చెల్లింపులకు ఫైళ్లు కదిలేవి. దీనివల్ల జాతీయ వ్యవసాయ బీమా కార్పొరేషన్ 1999–2005 సం॥ల మధ్య పంటల బీమా ప్రీమియం రూ. 2226 కోట్లు కాగా క్లెయింలు రూ.7,207 కోట్లు చెల్లించింది. రాజకీయ పలుకుబడి, అధికారుల పక్షపాత ధోరణి ఈ ఫలితాలనిచ్చింది.

2011–15 మధ్య పంటల బీమా అమలులో పలు అవతవకలు జరిగాయని, పంటల బీమాపై రైతులకు అవగాహనే లేదని, ఊర్లో ఉన్న వ్యవసాయభూమి కన్నా పంట రుణం తీసుకున్న భూమి ఎక్కువగా ఉందని కాగ్ నివేదికలో బయటపడింది. ఇటీవల దేశ వ్యాప్తంగా 33 జిల్లాలలో కాగ్ అధికారులు క్షేత్ర పర్యటన చేసి తప్పులను బయట పెట్టారు.

నిజానికి పంటల బీమాపై సంపూర్ణంగా ఏ ప్రభుత్వశాఖ అజమాయిషీ లేదు. పంట బీమా బ్యాంకు అప్పుతో మొదలవుతుంది. అప్పుదారు చెప్పిన పంటను దరఖాస్తులో రాసుకొని ఇచ్చిన అప్పుపై ప్రీమియం లెక్కించి బీమాకంపెనీకి పంపడం వరకే బ్యాంకు బాధ్యత. రైతు చెప్పిన ప్రకారం అదే పంట వేస్తున్నాడా, అసలు పంట వేస్తున్నాడా లేదా అనేది తెల్చుకునేందుకు బ్యాంకర్ దగ్గర సమయం లేదు.

బీమా లెక్కించడం తలకు మించిన భారంగా భావించి బీమా పరిధిలో లేని పంటలు రాసే బ్యాంకు అధికారులు కూడా ఉంటారు. బీమా సొమ్ము వచ్చేదెప్పుడో, అనవసరంగా రైతుకు భారం పెంచడమెందుకని తక్కువ ప్రీమియం ఉన్న పంటను పరిగణనలోకి తీసుకున్న సందర్భాలున్నాయి. అసలు పంటలే వేయక రైతు పాస్‌బుక్ ఉన్నవాళ్లు ఇతర అవసరాలకోసం పంట అప్పులు బ్యాంకులనుంచి తీసుకుంటున్నారు. బ్యాంకరు ఏదో ఒక పంట రాయక తప్పదు. సదరు పంటకు బీమా క్లెయిమ్ వస్తే పంటే వేయని వారూ లాభిస్తారు.

ఇక బీమా క్లెయిం చెల్లింపుల విషయానికొస్తే పంట దిగుబడి, పంట నష్టాన్ని లెక్కించడంలో చాలా సమీకరణాలు ఉన్నాయి. పంట నష్టాన్ని లెక్కించేందుకు గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటారు. ఆ గ్రామంలో గత ఏడేళ్లుగా పంట దిగుబడిని లెక్కేసి సరాసరిని తీసుకొని, ఇప్పటి దిగుబడి సరాసరిలో సగం కన్నా తక్కువ ఉంటే బీమా చెల్లింపుకు అర్హతగా భావిస్తారు. ఉదాహరణకు ఏడేళ్ల సగటు 10 క్వింటాళ్లు వచ్చి ప్రస్తుత దిగుబడి 6క్వింటాళ్లుంటే బీమా క్లెయిం వర్తించదు. అదే 3 క్వింటాళ్లే పంటొస్తే క్లెయిం వచ్చే సదుపాయం ఉంటుంది.

గ్రామం యూనిట్‌గా ఉన్నందువల్ల ఊర్లో కొందరికే జరిగే నష్టం లెక్కలోకి రాదు. చెరువు కింద సాగు చేసే, పంటలకు నీటి లభ్యత తక్కువైనప్పుడు కింది పొలాలకు నీరందక ఎండిపోయే పరిస్థితి వస్తుంది. ఆ పంటలు బీమా చేసి ఉన్నా ఫలితం శూన్యం.

కొత్తగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో బీమా ప్రీమియం గణనీయంగా తగ్గింది. ఖరీఫ్ పంటలకు2% , రబీ పంటకు 1.5% ఏడాది పొడుగు పంటలకు, అనగా వాణిజ్య పంటలకు 5%గా నిర్ధారించబడింది.

నిజానికి రైతునుండి వసూలు చేసే ప్రీమియం కంపెనీలకు చెల్లించే మొత్తంలో 10% నుండి 20% వరకే ఉంటుంది. మిగతా సొమ్మును సంబంధిత రాష్ట్రాలు మరియు కేంద్ర ప్రభుత్వం చెరిసగంగా బీమా కంపెనీలకు చెల్లిస్తాయి.ప్రభుత్వాలు బడ్జెట్లలో ఇందుకోసం కేటాయింపులు చేసుకోక తప్పదు. 2015–16 కేంద్రబడ్జెట్‌లో రూ.5500 కోట్లు ఇందుకోసం కేటాయించగా 2016–17లో రూ.9000కోట్లు పక్కన పెట్టారు. ఇది సరిపోని పక్షంలో మరింత కేటాయింపు తప్పదు.

2016–17 సంవత్సరం పంట రుణాలు తీసుకున్న రైతులనుండి సమీకరించిన బీమా ప్రీమియం రూ.2685కోట్లు కాగా ప్రభుత్వాలు బీమా కంపెనీలకు చెల్లించిన సొమ్ము మొత్తం రూ.19,424 కోట్లు. ఇందులోంచి 86.53% క్లెయింల కింద చెల్లించగా మిగతా సొమ్ము బీమా కంపెనీల లాభాల ఖాతాలో చేరుకుంది. ఈ లెక్కన దాదాపు రూ.3000 కోట్లు కంపెనీలు లాభించాయి. కొత్త పథకం ప్రకారం పంటల బీమాను దేశ వ్యాప్తంగా 11 కంపెనీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో 5 ప్రభుత్వ సంస్థలు కాగా 6 ప్రైవేటువి. ప్రీమియం అతి తక్కువ పేర్కొన్న కంపెనీలకు బీమా వ్యాపారం అప్పగించడం జరుగుతుంది.

ప్రస్తుతం బ్యాంకు రుణాలు తీసుకున్న రైతులే ప్రధానంగా ఈ పథకం క్రిందికి వస్తున్నారు. రుణాలు తీసుకోని రైతులకు పోస్టాఫీసులద్వారా, ప్రైవేటు బీమా కంపెనీ ఏజంట్లు ద్వారా పంటల బీమాను అందించే ఆలోచన ప్రభుత్వానికుంది. ప్రస్తుతం 32% రైతులు ఈ సదుపాయం పొందుతుండగా త్వరలోనే 50% దాకా విస్తరింపచేయాలనే సంకల్పం ప్రభుత్వానిది.

రైతులసంఖ్య, బీమా చేయబడే సొమ్ము పెరిగిన కొద్దీ బడ్జెట్లలో కేటాయింపులు పెంచవలసిన ఆగత్యం ప్రభుత్వాలకు ఏర్పడుతుంది. ప్రస్తుతం బీమా ప్రీమియంలో 80% నుండి 90% దాకా సబ్సిడీ కింద ఇస్తున్న ప్రభుత్వాలు కొద్దికొద్దిగా పక్కకు జరిగితే ఆ భారం రైతులపై పడవచ్చు. బీమా కొత్తం పెరిగిన కొద్దీ బీమా కంపెనీల లాభాలు పెరుగుతాయి.

రైతులకు నష్టపరిహారం చెల్లించే విధానంలో మాత్రం మార్పు లుండవు. బడ్జెట్‌లోంచి కేటాయించినా, రైతు వద్ద వసూలు చేసినా ప్రజల సొమ్ము ప్రైవేటు కంపెనీలకు అప్పగిస్తున్నట్లే. లాభాలకోసమే ప్రైవేటు బీమా కంపెనీల ముందుకు వచ్చాయి. వీటిరాకతో పంటల బీమా కాస్తా సొమ్ము రైతుది. సోకు ప్రైవేటుది అన్నట్లయింది.

పంటల బీమా పథకం వల్ల ప్రైవేటు బీమా కంపెనీల నాన్ లైఫ్ ఇన్సూరెన్స్ బిజినెస్ 32% పెరిగింది. మోటారు వాహనాల, ఆరోగ్య బీమా తర్వాత ఆ కంపెనీలకు పంటల బీమా లాభదాయకంగా కనపడుతోంది. రాబోయే కాలంలో అవి కూడబలుక్కొని బీమా ప్రీమియంను ఎక్కువ కోట్ చేసే అవకాశం ఉంది. అసలు ప్రభుత్వానికి చెందిన 5 బీమా సంస్థలుండగా ఇందులోకి ప్రైవేటు కంపెనీలను ఎందుకు రానిచ్చారో అర్థంకాని విషయమేమీ కాదు. వడ్డీరాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు ఆ మాత్రం పంటబీమా ప్రీమియం కూడా ఇచ్చి రైతులపై భారం తగ్గించవచ్చు.

ఈ పథకాన్ని పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో నడిపిస్తూ, పంట దిగుబడి, నష్టం లెక్కింపులో, గ్రామం యూనిట్ విషయంలో కొంత సడలింపు ఇచ్చి దేశ సౌభాగ్యాన్ని కాపాడే రైతు సంక్షేమాన్ని నిలబెట్టుకోవాలి.

రక్షణ ప్రై‘వేటు’ను అడ్డుకుందాం!



బి.చంద్రయ్య
ఆర్గనైజింగ్ సెక్రటరీ
ఎఐడిఇఎఫ్
9705069310

ఆల్ ఇండియా డిఫెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ భారతదేశంలోని 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు, 52 డి.ఆర్.డి.ఓ.ల్యాబ్స్, డి.జి.క్యూ.ఎ., డి.జి.ఎ.క్యూ.ఎ., యం.ఇ. ఎస్, ఇ.ఎం.ఇ.తో పాటు ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్సుకు సంబంధించిన 430 యూనియన్లకు నాయకత్వం వహిస్తూ రక్షణరంగంలో స్వయం సమృద్ధికి పాటుపడింది.

ఏ దేశానికైనా ఆ దేశ రక్షణ అతిముఖ్యమైన అంశం. అందుచేతనే ప్రపంచ దేశాలన్నీ వాటి స్వంత రక్షణ పాలసీ కలిగి ఉన్నవి. అత్యధిక మిలటరీ సామర్థ్యం కల్గిన ప్రపంచ దేశాలలో భారతదేశం మూడవ స్థానంలో ఉన్నది. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ దేశీయ పరిజ్ఞానంతో పూర్తి సామర్థ్యం కలిగి ఉన్నట్లయితే దేశాన్ని సురక్షితంగా కాపాడుతాయి. రక్షణరంగంపై ఖర్చుపెట్టే దేశాలలో భారతదేశం ప్రపంచంలో 5వస్థానంలో ఉన్నది. 2015 సం॥లో భారతదేశ జిడిపిలో 2.4శాతం రక్షణ రంగంపై ఖర్చుచేసింది. ఈ రంగంలో ఉపయోగించే టెక్నాలజీ చాలా క్లిష్టమైనది. ఖర్చుతో కూడుకున్నది. బ్రిటీష్ వారు దేశంనుండి వెళ్లిపోయిన తర్వాత భారతదేశం స్వంతరక్షణ సామర్థ్యం గురించి యోచించింది. అందుకనుగుణంగా 1948లో మొదటి పారిశ్రామిక తీర్మానంలో రక్షణ రంగానికి సంబంధించిన అన్ని అంశాలు చేర్చడం జరిగింది. దీనిలో దేశ సార్వభౌమత్వం, స్వావలంబన ప్రధానమైంది. తర్వాత 1956లో భారతదేశంలోని కీలకరంగాలైన రక్షణ, రైల్వే, ట్రాన్సుపోర్టు, అటామిక్ ఎనర్జీ మొదలగు రంగాలను ప్రభుత్వ ఆధీనంలోనే అభివృద్ధి చేయాలని విధాన నిర్ణయం గైకొన్నారు.

రక్షణ ఉత్పత్తి, రిసర్చ్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు డి.ఆర్.డి.ఓ. ల్యాబరేటరీలు:

41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు, 52 రక్షణరంగ పరిశోధన సంస్థలు (డిఆర్‌డిఓ), డాక్‌యార్డులు, మొదలగునవి నిర్మించబడ్డాయి. వీటిని విస్తరించి పటిష్టపరచవల్సిన కేంద్ర ప్రభుత్వం, వాటిని నిర్వీర్యం చేసే పనులను చేపట్టింది. కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైన ఈ చర్యలను బి.జె.పి. ప్రభుత్వం మరింత ఉధృతంగా అమలు జరుపుతున్నది. ఇందులో భాగంగానే రక్షణ రంగంలోకి 100% విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇచ్చింది. మన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు ఉత్పత్తిచేసే 182 వస్తువులను బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేయాలని నిర్ణయించింది.20వేల కోట్ల రూపాయలు విలువైన యుద్ధనౌకల నిర్మాణాలను రిలయన్స్ లేదా ఎల్ అండ్ టి సంస్థలకు అప్పగించాలని నిర్ణయించుకున్నది. వీటి టెండర్లలో హెచ్ఎస్ఎల్ లాంటి ప్రభుత్వరంగ సంస్థలు ఏవీ పాల్గొనకూడదని షరతుపెట్టింది. ఇప్పటికే 220 కంపెనీలకు లైసెన్సులు జారీ చేసింది. 35వేల కోట్ల రూపాయిలతో 12 యుద్ధనౌకలను (స్వీపర్లను) దక్షిణకొరియా నుండి కొనడానికి నిశ్చయించింది. లక్షా 40వేల కోట్ల విలువైన యుద్ధ విమానాలను అమెరికా లేదా యూరప్ దేశాల నుండి కొనుగోలు చేయాలని నిర్ణయించారు.

లాభాల కోసం ఏ పనికైనా పెట్టుబడిదారులు తెగబడతారన్నది జగమెరిగిన సత్యం. వీరు తయారు చేసిన ఆయుధాలు లాభాల కోసం ఎవరికైనా అమ్ముకుంటారు. ఇప్పటికే ఉగ్రవాదులు, తీవ్రవాదులు, సంఘవ్యతిరేక శక్తుల చేతుల్లో ఆయుధాలు చూస్తున్నాం. రేపు అమెరికాలోలాగ స్కూల్ పిల్లల సంచులలో పెన్‌లకు బదులు గన్‌లు చూడవల్సి వస్తుంది. పెట్టుబడిదారులకు లాభాలు రావాలంటే వారు తయారు చేసే ఆయుధాలు విరివిగా అమ్ముడు పోవాలి. దానికి యుద్ధాలు కావాలి. ఆ యుద్ధాలను అమెరికా ఏ రకంగా సృష్టించిందో ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, లిబియా, సిరియా, ఆఫ్రికా ఖండంలోని అనేక దేశాలను చూస్తే అర్థం అవుతుంది. మన ప్రక్కనున్న పాకిస్తాన్‌కు ఆయుధాలు అమ్మడంతో పాటు ఉగ్రవాద మూకలను ఏ విధంగా మనదేశం పైకి ఎగదోస్తుందో నిత్యం మనంచూస్తు న్నాం.

ప్రైవేటు కంపెనీలు అద్భుతంగా పనిచేస్తాయని ప్రభుత్వ నేతలు ఊదరగొడుతుంటారు. ఇదే నిజమైతే దేశవ్యాప్తంగా 5లక్షల పైబడిన భారత, ప్రైవేటు కంపెనీలు ఎందుకు మూతపడ్డాయో చెప్పాలి. విజయమాల్య వంటి పెద్ద పెద్ద పెట్టుబడిదారులు లక్షల కోట్ల రూపాయలను ఎందుకు బ్యాంకులకు ఎగనామం పెట్టారో సమాధానం ఇవ్వాలి.

రాజకీయ నాయకులకు, పెద్దపెద్ద అధికారులకు ఆయుధ వ్యాపారులు భారీముడుపులు సమర్పించుకుంటారు. ఈ కమీషన్ల కోసమే ప్రైవేటు ఆయుధ పరిశ్రమలను పాలకవర్గాలు ప్రోత్సాహిస్తున్నాయి. భోఫోర్సు తుపాకుల నుండి వెస్టా హెలికాప్టర్ల కొనుగోలు వరకు మనం చూశాము. చివరికి శవ పేటికల కొనుగోలులోనూ గతంలో యన్‌డిఎ ప్రభుత్వ నేతలు కమీషన్లకు కక్కుర్తిపడి తమ దేశభక్తి ఎంతటిదో ప్రదర్శించుకున్నారు. రక్షణరంగం అనగానే రహస్యం అని ప్రభుత్వం చెప్తుంది. ఈ రహస్యం మాటున వేలకోట్ల ప్రజాధనానికి జవాబుదారీతనం లేకుం డా పోయింది.

ప్రభుత్వ ఆధీనంలోని ఇస్రో ఒకసారి 103 ఉపగ్రహాలను అంతరిక్షంలోనికి పంపి ప్రపంచానికి మన సత్తా చాటింది. అటువంటి సత్తా మనదేశంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు, డిఆర్‌డిఓలకి ఉన్నది. కావలసిందల్లా వాటికి తగిన నిధులిచ్చి వాటి పరిశోధనలకు దోహదపడే దృఢసంకల్పం ప్రభుత్వానికి ఉండాలి. మన డాక్‌యార్డులు ఎక్కడో తయారై వచ్చిన యుద్ధనౌకలను ఎటువంటి శిక్షణ ఇవ్వకపోయినా రిపేర్లు చేసి తమ నైపుణ్యాన్ని నిరూపించుకున్నాయి. మన రక్షణరంగంలో శాస్త్రవేత్తలు, మేధావులు, అధికారులకు, సుశిక్షితమైన కార్మిక వర్గానికి కొదువలేదు. వీరి నైపుణ్యాన్ని ఉపయోగించుకుంటే ప్రపంచంలోనే తిరుగులేని శక్తిగా మన రక్షణరంగాన్ని నిలబెట్టి దేశరక్షణను కంటికి రెప్పలాగ కాపాడుతారు.

‘‘మేకిన్ ఇండియా’’ పేరుతో సర్వసంపదలను తనకు కావాల్సిన అదానీ, అంబానీ లాంటి బహుళజాతి కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నది బిజెపి ప్రభుత్వం. రక్షణ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులుగా దేశాభిమానులుగా ఈ రంగంలో జరుగుతున్న దుర్మార్గాన్ని అర్థంచేసుకున్న వారుగా ఆల్ ఇండియా డిఫెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జులై 3 తారీఖు నుండి న్యూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నాము. ఇప్పటికి 27 రోజులు గడిచింది. దేశ నలుమూలాల నుండి రక్షణ శాఖలో పనిచేసే ఎఐడిఇఎఫ్ నాయకులు కార్యకర్తలు ప్రతిరోజు 100 నుండి 150 సంఖ్యలో పాల్గొంటున్నారు. బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీల జాతీయ నాయకులు ధర్నా శిబిరానికి వచ్చి వారి మద్దతు తెలుపుతూ ఈ పోరాటం ఒక్క రక్షణ శాఖలో పనిచేస్తున్న 4లక్షల ఉద్యోగుల సమస్య కాదు మొత్తం ఈ దేశానిది. 125 కోట్ల ప్రజల రక్షణసమస్య అని వివరిస్తున్నారు. ప్రభుత్వచర్యను నిరసిస్తున్నారు. ఇదే అంశంపై పార్లమెంట్‌లో సిపిఐ, సిపియం, కాంగ్రెస్, ఇతర పార్టీ ఎంపీలు ప్రభుత్వాన్ని ప్రశ్నించటం జరిగింది. ఈ నిరసన పోరాటం ఆగస్టు 14 తారీఖు వరకు కొనసాగుతుంది. ఢిల్లీ పోలీసులు అనేక ఆంక్షలు విధించినప్పటికీ అన్నిటిని అధిగమించి నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నాము. మన తెలుగు రాష్ట్రాలు తెలంగాణ, ఆం.ప్ర. రక్షణ శాఖ ఉద్యోగులైన మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, హైదరాబాద్‌లో డిఆర్‌డిఓ ల్యాబ్స్, విశాఖలోని నేవీ, ఎన్.ఎస్.టి.ఎల్ చెందినవారు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

ఈ రిలే నిరాహారదీక్షలు జరుగుతున్న సందర్భంగానే ఒకసారి రక్షణ శాఖ మంత్రి, ఆ శాఖ సెక్రటరీలతో సమావేశం జరిగింది. అన్ని అంశాలు వివరించడం జరిగింది. అయినా ఎలాంటి ఖచ్చితమైన హామీ వారి నుండి రాలేదు. అందుచేత ఆగస్టు 14 తర్వాత ఎ.ఐ.డి.ఇ.ఎఫ్. వర్కింగ్ కమిటీ సమావేశమై నిరవధిక సమ్మెకు సన్నద్ధమవుతుంది.



మన తెలంగాణ

5

యువత

హైదరాబాద్
మంగళవారం
1, ఆగస్టు, 2017
www.manatelangana.news

వేరబుల్ టెక్నాలజీలో వేరియంట్స్ ఎన్నో...!







యువ హృదయాల్ని దోచుకుంటున్న మోడరన్ ట్రెండ్స్‌లో వేరబుల్ టెక్నాలజీ అతిపెద్ద ఇన్నోవేషన్ గా నిలిచింది. స్మార్ట్ ఫోన్ మన జీవితంలో ఎలా భాగమైపోయిందో వేరబుల్ డివైజెస్ కూడా అంతే ముఖ్యంగా మారిపోతున్నాయి. రోజువారి వ్యవహారాలలో కీ రోల్ పోషిస్తున్నాయి. స్మార్ట్‌ఫోన్లకు కాలదోషం పట్టించి తన హవాను ఉవ్వెత్తున సాగించేందుకు వేరబుల్ టెక్నాలజీ ఉరకెలేస్తోంది. ఒక్క కమ్యూనికేషన్ సైడేకాదు డాటా సైన్స్, బిగ్ డాటా అనలిటిక్స్, క్లౌడ్ అడ్వాన్స్ మెంట్స్ వంటి అవసరాలు తీర్చేలా రూపుదిద్దుకుంటున్నాయి.

హెల్త్ కేర్, ఫిట్ నెస్ , వెల్ నెస్ డొమైన్

ఈ డివైజెస్ రోజురోజుకి మరింత స్మార్ట్ అవుతున్నాయి. చాలా హెల్త్ కేర్ కంపెనీలు కొత్తకొత్త ఫీచర్లను యాడ్ చేస్తూ వినియోగదారులను ఆకట్టకునేలా డివైజ్ తయారుచేయడంలో తలమునకలయ్యాయి. ప్రతీ చిన్న చెకప్ కోసం డాక్టర్ దగ్గరికి వెళ్లాల్సిన పనిలేకుండా యూజర్లకు సింపుల్ గా అర్థమయ్యేలా, ఫన్నీగా ఆపరేట్ చేసేలా రూపొందిస్తున్నారు. అతి క్లిష్టమైన మెడికల్ ప్రొసీజర్ ను సింప్లిఫై చేసినప్పటికీ వీటి వాడకం ఎలాగో జనానికి ఇంకా బాగా తెలియడంలేదు.

లాజిస్టిక్స్

ఒక బిజినెస్ మేన్ ఉన్నాడు. అతనికి ఆంటిక్స్ లాంటి చాలా ఖరీదైన సామాగ్రిని ట్రాన్స్ పోర్ట్ చేసే బిజినెస్ ఉంది. షిప్పులు, కంటెయినర్ల ద్వారా దేశవిదేశాలకు సరఫరా చేస్తుంటాడు. అతని సమస్యల్లా ఒకటే. ప్రతీసారీ కొత్తగా డ్రైవర్ ని అపాయింట్ చేసుకోవాలి. పార్శిల్ దగ్గర్నుంచి లోడింగ్, అన్ లోడింగ్, ఓవరాల్ ట్రాకింగ్ సమస్యలొచ్చేవి. అవన్నీ ఒక్క వేరబుల్ లాకెట్ తో సమసిపోయాయి. ఎలాగంటే సెన్సార్ ఉన్న కీ చైన్ కి కీస్ ప్లస్ డ్రైవర్ ప్లస్ ట్రక్.. ఇలా అన్నీ ఒకేసమయంలో అసైన్ చేయొచ్చు. ఇందులో మాన్యువల్ అన్న మాటే లేదు. అన్నీ అసైన్ చేశాక ఆటోమేటిగ్గా క్లౌడ్ సిస్టమ్ అనలైజ్ చేసుకుంటుంది. ఇలా వేరబుల్ అనేది అనేక రకాలుగా ఉపయోగపడుతోంది.

ఉత్పాదక రంగం

దేశ ప్రగతికి అతి కీలకమైన మాన్యుఫాక్చరింగ్ రంగం కూడా వేరబుల్ పరికరాల మీదనే ఆధారపడుతోంది. రకరకాల సెన్సర్లతో వర్కర్లు తమ పని సులువు చేసుకుంటున్నారు. ఇండస్ట్రీ సంబంధించిన అతిపెద్ద డేటాను వేరబుల్ డివైజెస్ ద్వారా సులభతరం చేసుకుంటున్నారు.

మిలటరీ, సెక్యూరిటీ ఏజెన్సీలు

ఈ రంగంలోనూ ఈ టెక్నాలజీ ఎంతో కీలకంగా వ్యవహరిస్తోంది. ఉదా. స్మార్ట్ గ్లాసెస్, స్మార్ట్ వాచీలు, సెన్సర్ రింగ్స్, స్మార్ట్ హెల్మెట్స్ తదితర పరికరాలు మోయాల్సిన బరువును తగ్గించడమే కాకుండా సెక్యూరిటీ యాంగిల్లో కూడా పటిష్టపరుస్తున్నాయి. టీమ్ ట్రాకింగ్‌లో ఇవి మేజర్ రోల్ పోషిస్తున్నాయి.

పెర్సనలైజ్డ్ ట్రాకింగ్

కన్స్యూమర్ బేస్ ఎక్కువగా ఉండటంతో హెల్త్ కేర్, ఫిట్ నెస్ కంపెనీలు వేరబుల్ టెక్నాలజీ మీద ఎక్కువ శాతం ఫోకస్ చేశాయి. డైలీ వాకింగ్, రన్నింగ్ లాంటివి ఫ్రీక్వెంట్‌గా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్లోకి వచ్చిన పర్సనల్ డివైజెస్ డే టు డే లైఫ్ ని అనలైజ్ చేసి చూపిస్తున్నాయి. ఒక డాక్టర్ మల్లే రిపోర్టిస్తున్నాయి. రాబోయే ఆరోగ్య సమస్యలపై హెచ్చరికలు చేస్తున్నాయి. దీనివల్ల అడ్మిట్, టెస్టులు, రిపోర్టులు, అబ్జర్వేషన్.. పరిశీలనలు.. ఎలాంటి టెన్షన్ లేకుండా డాక్టర్‌తో రియల్ టైంలో సంప్రదించవచ్చు. దీన్నే కనెక్టెడ్ హెల్త్ కేర్ అంటారు.

ఫ్యాషన్ అండ్ ఎంటర్‌టైన్ మెంట్

ఫ్యాషన్ రంగంలోనూ వేరబుల్ టెక్నాలజీ తనదైన స్టయిల్లో దూసుకుపోతోంది. ఆల్రెడీ స్మార్ట్ వాచీల గురించి తెలుసు. స్మార్ట్ గ్లాసెస్ కూడా పరిచయమే. ఈ మధ్య వేరబుల్ టీ షర్టు కూడా ఆవిష్కరించారు. మన మూడ్ కి తగ్గట్టుగా కొటేషన్లు డిస్ ప్లే చేస్తుంది. అంతేకాదు బయట టెంపరేచర్ ను బాడీకి తగ్గట్టుగా మార్చే సెన్సర్లతో బట్టలను కూడా తయారు చేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం విజృంభించి ఒక పరికరంగాకాక మన ఒంట్లో భాగంగా మారిపోతోంది. దీని సాయంలేకుండా ఒక్క పనికూడా చేయలేని రోజులు ఎంతో దూరంలో లేవంటే అతిశయోక్తికాదు.

ఆమె చాయ్‌కి ఆస్ట్రేలియా ఫిదా

ఒళ్లు ఉడుకైతే జీరా చాయ్. మరీ సలవైతే గరం చాయ్ ! ముసుగేస్తే ఒములక్కాడ చాయ్. మనసు బాలేకపోతే మసాలా చాయ్. హెడ్డేక్ ఉంటే అల్లం చాయ్. బోర్ కొడితే చాకొలేట్ చాయ్ అని సినిమా కవి చాయ్ దండకం వినిపించాడు. హైదరాబాద్‌లో ఉండే సిటిజన్ ఇరానీ చాయ్ కావాలంటాడు. ఇతర పట్టణాల వాళ్ళు జింజర్ చాయ్ కావాలంటారు. రాయలసీమకెళ్తే దమ్‌చాయ్ కావాలంటారు. ఇలా ప్రాంతానికొకరకంగా రంగుమార్చి రుచిమార్చి, మాల్‌మసాలా మార్చి అలరిస్తున్న చాయ్ మన తెలుగుచాయ్! రాజస్థానీచాయ్, గుజరాతీచాయ్ అంటూ దేశావ్యాప్తంగా పేరు తెచ్చుకున్న మరికొన్ని చాయ్‌లున్నాయి. చాయ్‌పేరేదైనా బైటచల్లగా ఉన్నప్పుడు వెచ్చవెచ్చగాతాగుతుంటే ఆ కిక్కేవేరు. దేశదేశాలలో ఎవరికి వారుగా చాయ్‌లు చేసుకు తాగుతున్నా నా చాయ్ కిక్కేవేరు అంటోంది ఉప్మావిర్ది. ఆమేకాదు ఆమె చేతి చాయ్ సిప్‌చేసిన ఆస్ట్రేలియన్‌లు కూడా ఆమెచేతి చాయ్ అమృతానికి సరిజోడు అంటూ లొట్టలేస్తున్నారు. ఈ టిపికల్ ఇండియన్ స్టయిల్ చాయ్ మరెక్కడా దొరకదంటూ ఊదేస్తున్నారు. ఆస్ట్రేలియన్లను అంతగా ఆకర్షించిన ఉప్మావిర్ది ఎవరు? ఎక్కడావిడ ఈవిడ?

ఉప్మా విర్దీ. పంజాబ్‌లోని జలంధర్ స్వస్థలం. ప్రస్తుతం మెల్‌బోర్న్‌లో ఉంటోంది. ఆ నగరానికి వెళ్ళి విర్ది ఉండేదెక్కడండీ? అని అడిగితే అంతా వెర్రిమొహాలే వేస్తారు. అలాకకుండా చాయ్‌వాలీవిర్దీ ఎక్కడ అంటే మాత్రం జబ్బపట్టకుని తీసుకెళ్ళి మరీ చూపిస్తారు. చాయ్ వాలీగా ఆమె అంత పాపులర్ అయింది. నాలుకను లబలబలాడించే భారతీయ తేనేటి రుచిని ఆస్ట్రేలియాకు పరిచయం చేసిన ఘనత ఆమెకే దక్కింది. తాత అప్పట్లో ఆయుర్వేదిక్ డాక్టర్. ఆయన ద్వారానే ఆరోగ్యకరమైన హెర్బల్ టీ చేయడం ఎలాగో నేర్చుకుంది. రెండంటే రెండేళ్లలోనే విర్దీ బ్రాండ్ టీకి అక్కడ విపరీతమైన క్రేజ్ వచ్చింది. సోషల్ సర్కిల్ ద్వారా ఆమె చేసిన చాయ్ కి అందరూ ఫిదా అయిపోయారు. విర్దీ ఎక్కడికి వెళ్లినా టీ చేసివ్వవా అని అడుగుతారట. ఒకసారి తన సోదరుడి పెళ్లికి వచ్చిన కొన్ని వేల మంది అతిథులకు విర్దీ తన మార్క్ టీ చేసి ఇస్తే తాగి మెచ్చుకోని వారులేరు.





ప్రస్తుతం విర్దీ చాయ్ బిజినెస్ ఒక రేంజిలో ఉంది. ఇటీవలే సిడ్నీ టీ ఫెస్టివల్ లో విర్దీ తన బ్రాండ్‌ను టీని పరిచయం చేశారు. అంతేకాదు.. అద్భుతమైన టీ ఎలా తయారు చేయాలో అక్కడికి వచ్చిన వారందరికీ నేర్పించారు. కేవలం టీ తయారు చేయడమే కాదు.. ఆన్ లైన్ టీ స్టోర్ కూడా నడుపుతున్నారు. వెరైటీ టీ ప్రొడక్ట్స్, క్యాండిల్స్, పాట్స్, కెట్టిల్స్, స్టెయినర్స్ అమ్ముతున్నారు. అందులో చాకొలేట్ టీ వెరీ వెరీ స్పెషల్. ఇవి కాకుండా అప్పుడప్పుడూ టీ చేయడంపై వర్క్ షాప్ కూడా కండక్ట్ చేస్తారు. ఔత్సాహికులకు ఏలకుల వంటి సుగంధ ద్రవ్యాలను వేసి పరిమళభరితమై తేనీరు తయారు చేయడమెలాగో నేర్పిస్తారు. విర్దీ చాయ్‌వాలీగా ఆస్ట్రేలియాలో సంచనలమైంది. ఆమెకు 2016కు గానూ విర్దీకి బిజినెస్ విమెన్ ఆఫ్ ద ఇయర్ అవార్డు కూడా వచ్చింది. అంత ఇష్టంగా తాగే టీ మరింత గొప్పగా ఉండాలన్నదే ఉప్మా విర్దీ లక్ష్యం. భారతీయ సంస్కృతిలో అంతర్భాగమైన తేనీటిని ప్రపంచమంతా తెలియజేయాలి అన్నదే తన లక్ష్యమని అంటారామె.

అబ్జర్వేషన్‌తో అనేక లాభాలు

ఒకటి ఇంటర్వ్యూ చేసేవాడు మన పరిశీలనాశక్తిని, ఆసక్తిని గమనించాలనుకుంటే ఇలాంటి ప్రశ్నలే వేస్తాడు. ఇంటర్వ్యూకు వచ్చేలోగా ఆఫీసులో ఏం గమనించారు? అని అడుగుతాడు. అది మీ అవేర్‌నెస్‌ను తెలుసుకోవడాకి వేసే ప్రశ్న. వెర్రిమొహం వేస్తే తేలిక చేసి చూస్తాడు. లేదా మనకిచ్చే ర్యాంకు తగ్గించేస్తాడు. బాగా రుబ్బితే తప్ప ఉపయోగపడని వాళ్ళ జాబితాలో చేర్చేస్తాడు. అలాంటి ప్రమాదం లేకుండా ఉండడానికి పరిసరాలను గమనించి అవసరమైన మేరకు సమాచారం సేరించుకోవటానికి ప్రయత్నించాలి. ఇది మొదటి ఉపయోగం. ఇక రెండో ఉపయోగం... మీరు వెళ్లిన ఇంటర్వ్యూలో సక్సెస్ అయినా మానినా మీ కెరీర్‌కు సంబంధించిన సమాచారం సేకరించుకున్నారు కనుక అది మరోచోటైనా ఉపయోగపతుంది. విషయం అందుబాటులో ఉన్నప్పుడు తెలుసుకోకుండా దానికోసం వెతుకులాడడం, వెంపర్లాడడం తెలివిపరుల లక్షణం కాదు. ఒక వస్తువు గురించిన సమాచారం ముందే తెలుసుకుని ఉంటే దాన్ని వాడుకోవడం తేలికవుతుంది. అప్పటికప్పుడే తెలుసుకుని, అప్పటికప్పుడే తెలుసుకున్న దాన్ని వాడకంలోకి తీసుకురావాలనే కష్టంగా ఉంటుంది. పనులు తేలిక చేసుకోవడానికి ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుంది.

అడగని వాడు అజ్ఞాని

అడక్కపోతే ఆ తప్పు మనదవుతుంది. అడిగిలేదనిపించుకోవడం అవమానకమేమీకాదు. ఒకవేళ అవతలి వ్యక్తి ముచ్చటపడి మనం అడిగిన విషయాలు చెబితే ఎంతో సమాచారం తెలుసుకున్న వాళ్ళమవుతాం. ఒక వ్యక్తి చెప్పనంత మాత్రాన లోకం గొడ్డుపోయినట్టుకాదు. అదే విషయాన్ని అంతకన్నా బాగా చెప్పేవాడు మరెక్కడో ఉంటాడు. ఎవ్వరూలేకపోయినా కొంపలేం మునిగిపోలేదు. తాజా సమాచారం తెలుసుకోవడాకి లక్షా తొంభైదార్లున్నాయి. ఇంటర్నెట్‌లోకి వెళ్తే దాదాపు అని రకాల సమాచారాలు దొరుకుతాయి. అవన్నీ తరువాత అనుసరించాల్సిన మార్గాలు. కొత్త మనిషితో మాట్లాడడానికి హెజిటేట్ చేయడం మంచిపద్ధతి కాదు. అలా చేయడం వల్ల చొరవచూపడం అనే అతి ముఖ్యమైన విషయం చేయిజారిపోతుంది. డైనమిజం, ఇనిషియేషన్ అనే గొప్ప లక్షణాలు చేజారిపోతాయి. అవే కావాలని కార్పొరేట్ సంస్థల నుంచి ప్రతీ సంస్థా కోరుకుంటున్నాయి. అవి ఉన్న వారికి పెద్దపీట వేసి తీసుకుంటున్నాయి. తెలుసుకోవాలనే కోరికను తీవ్రతరం చేయండి. అందువల్ల తహతహపుడుతుంది. తపన పెరుగుతుంది. తెలుసుకోవాలనే కోరిక కొనసాగాలి... కొనలు సాగి ముందు ముందుకు సాగేదిగా ఉండాలే తప్ప మొండిబారిపోకూడదు. ఏ నాలెడ్జ్ ఎందుకు, ఎప్పుడు, ఎక్కడ, ఎలా ఉపయోగపడుతుందో ముందే తెలియదు కదా.... కావాలనుకున్నప్పుడు అది దొరకదు.

ఎకడమిక్ ఇంట్రెస్ట్‌తో అడగండి

మీరు ఎక్కడికైనా ఇంటర్వ్యూకు వెళ్లారనుకోండి. అక్కడ కంటికి కనిపించే కొత్త విషయాలను అడిగి తెలుసుకోండి. తప్పులేదు. అత్యుత్సాహం చూపించినా, అతిగా వ్యవహరించినా, ప్రోబింగ్ నేచర్ ప్రదర్శించినా అవతలివాడు విసుక్కునే ప్రమాదం ఉంది. తెలుసుకోవాలనే కోరికతో అడగడం వేరు. అవతలి వ్యక్తికి ఏం తెలుసో, ఎంత తెలుసో పరీక్షించడం కోసం అడిగి తెలుసుకోవడం వేరు. మీ నాలెడ్జ్ కోసం అడిగే ప్రతీ ప్రశ్నకూ సమాధానం వస్తుంది. ఎకడమిక్ ఆసక్తితో అడిగే ప్రతీ ప్రశ్నకూ సమాధానం చెప్పే వాడుంటాడు. అప్పటికప్పుడు చెప్పలేకపోయినా తరువాత తెలుసుకునైనా చెప్పేవాళ్లుంటారు. విదేశాలలో ఈ కల్చర్ చాలా ఎక్కువగా ఉంటుంది.

ఐటి ఉద్యోగాలు

టెక్నికల్ సపోర్టు ఇంజినీర్

కంపెనీ	: వెబ్‌యోగ్
అర్హత	: ఎంఇ/ఎం.టెక్, ఎంఎస్‌సి, ఎంసిఎ, బిఇ/బి.టెక్
స్కిల్స్	: గుడ్ కమ్యూనికేషన్ స్కిల్స్
జాబ్ లొకేషన్	: బెంగళూరు
చివరి తేదీ	: 07 ఆగస్టు 2017

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

కంపెనీ	: లుమినస్ సొల్యూషన్స్
అర్హత	: ఎంఇ/ఎం.టెక్, ఎంసిఎ, బిఇ/బి.టెక్
స్కిల్స్	: ఎఎస్‌ఎపి
జాబ్ లొకేషన్	: చెన్నై
చివరి తేదీ	: 04 ఆగస్టు 2017

వెబ్ డెవలపర్

కంపెనీ	: క్రాఫ్ట్‌ప్లస్ ఎడ్యుటెక్ ప్రై.లిమిటెడ్
అర్హత	: బిఎస్‌సి (సిఎస్, ఇంజినీరింగ్)
స్కిల్స్	: హెచ్‌టిఎంఎల్5, సిఎస్‌ఎస్, జావాస్క్రిప్ట్
జాబ్ లొకేషన్	: బెంగళూరు
చివరి తేదీ	: 10 ఆగస్టు 2017

జావా డెవలపర్

కంపెనీ	: ఐలాజిక్ హెచ్‌ఆర్ సొల్యూషన్స్
అర్హత	: ఎంఇ/ఎం.టెక్, బిఇ/బి.టెక్
స్కిల్స్	: హెచ్‌టిఎంఎల్, సిఎస్‌ఎస్, జావాస్క్రిప్ట్
జాబ్ లొకేషన్	: హైదరాబాద్ (అమీర్‌పేట)
చివరి తేదీ	: 07 ఆగస్టు 2017

పిహెచ్‌పి డెవలపర్


కంపెనీ	: ప్లెక్సిస్ సొల్యూషన్స్ ప్రై.లిమిటెడ్
అర్హత	: ఎంఎస్,ఎంఎస్‌సి, బిఎస్‌సి, బిసిఎ, ఎంసిఎ
స్కిల్స్	: అజాక్స్, జావాస్క్రిప్ట్, వర్డ్‌ప్రెస్
జాబ్ లొకేషన్	: హైదరాబాద్ (హిమాయత్‌నగర్)
చివరి తేదీ	: 04 ఆగస్టు 2017

సాఫ్ట్‌వేర్ డెవలపర్

కంపెనీ	: పై టెక్నో సాఫ్ట్ ప్రై.లిమిటెడ్
అర్హత	: బిఇ/బి.టెక్
జాబ్ లొకేషన్	: చెన్నై
చివరి తేదీ	: 10 ఆగస్టు 2017

పై ఉద్యోగాలకు సంబంధించిన మరిన్ని వివరాలకు www. freshersworld.comలో చూడవచ్చు.

కాంగ్రెస్ చిల్లర రాజకీయాలు: తలసాని



మన తెలంగాణ/హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ నేతలు తమ స్వప్రయోజనాల కోసం చిల్లర రాజకీయాలకు దిగజారుతున్నారని పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ మండిపడ్డారు. సచివాలయంలో సోమవారం మంత్రి మాట్లాడుతూ దళితుల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల సంఘటన గురించి ప్రభుత్వం స్పష్టత ఇచ్చినప్పటికీ, కాంగ్రెస్ నేతలు కావాలని దొంగ రాజకీయాలు చేస్తున్నారని, కొత్త డ్రామాకు తెరతీశారని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్ననాళ్లు మరిచి, నేడు దళితులపై కపట ప్రేమ కురిపిస్తున్నారన్నారు. 40 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అణగారిన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం మీరేం చేశారో, మూడేళ్లలో మేమేం చేశామో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. నేరెళ్లలో పరిస్థితులను బట్టే 144 సెక్షన్ విధించారని, ఇసుక మాఫియాపై కఠినంగా ఉన్నందునే 200 వరకు కేసులు నమోదయ్యాయని వివరించారు. ఉద్యమాల్లో పాల్గొన్నందునే సిఎం కుటుంబంలో పదవులు వచ్చాయని, పిసిసి అధ్యక్షుని ఇంట్లో రెండు పదవులు లేవా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ పాలనలో కొనసాగడం లేదా అని ప్రశ్నించారు.

రోడ్డు ప్రమాదాలపై హైపవర్ అథారిటీ

కొత్తగా మరో 10 ట్రామా కేంద్రాలు : మంత్రి మహేందర్ రెడ్డి



మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ప్రమాదాల నివారణకు హైపవర్ అథారిటీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రవాణ శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కొత్తగా మరో 10 ట్రామా కేంద్రాల ఏర్పాటుతో ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందిస్తామన్నారు. సచివాలయంలో 4వ రాష్ట్ర రోడ్డు రవాణ భద్రత మండలి సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. రోజు రోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు నియంత్రించి ప్రాణాలను కాపాడుతామన్నారు. ఒక నూతన విభాగాన్ని ఏర్పాటు చేసి రోడ్డు రవాణ బాధ్యతను అప్పగిస్తామని, ఈ కమిటీలో అబ్కారి, ఆర్ అండ్ బి, రవాణ, పోలీసు శాఖ అధికారులు ఉంటారని తెలిపారు. 2016లో 22815 ప్రమాదాలలో 7227 మంది మృతి చెందగా, 23,050 మంది గాయపడడం బాధకరమన్నారు. సుప్రీం కమిటీ పోలీసు శాఖకు రూ.37 కోట్ల నిధులను కేటాయించిందని, తద్వారా పెట్రోలింగ్ వాహనాలు, స్పీడ్ బ్రేకులు, బ్రీత్ అనలైజర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 6,609 ప్రమాదక కేసుల్లో లైసెన్సులను రద్దు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2016లో 20లక్షలా 71వేల కేసులు నమోదు కాగా, వీటి ద్వారా రూ. 29.74 కోట్లు జరిమాన విధించామని, 2017లో 12కేసులతో రూ. 15.58 కోట్ల జరిమానాలు విధించినట్లు మంత్రి వివరించారు. కొత్త రహదారుల నిర్మాణంలో సైకిల్ ట్రాక్స్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని, ప్రపంచ వ్యాప్తంగా వాహన తయారీ కంపెనీలు కొత్తగా తీసుకొస్తున్న వెహికిల్ ట్రాకింగ్ విజ్ఞానం అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు. ప్రతీ 50 కిలోమీటర్ల వరకు హైవేరహదారులపై 108 వాహనాలను అందుబాటులో పెట్టాలని, నల్లగొండ జిల్లాలో 1033 నెంబర్‌కు 108 వాహనాన్ని అనుసంధాన విధానాన్ని అన్ని జిల్లాల్లో విస్తరించాలని చెప్పారు. కంప్యూటరైజ్డ్ లైసెన్సుల జారీ, ఆటోమెటిక్ టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి రాష్ట్ర రవాణ వ్యవస్థను దేశానికి ఆదర్శంగా నిలుపుతామన్నారు. వేగ నియంత్రణ, ప్రమాదాలనివారణకు రోడ్ సేఫ్టి అథార్టీని ఏర్పాటు చేసి, వాటికి తగిన నిధులను కేటాయించి, అధికారులను నియమిస్తామన్నారు.

సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కనీసం రూ.5 నుంచి రూ.10 కోట్ల నిధులతో రాష్ట్రంలో రోడ్ సేఫ్టిఫండ్‌ను ఏర్పాటు చేసి, బాధితులను ఆదుకుంటామని, అలాగే అవసరమైన చర్యలను తీసుకుంటామని తెలిపారు. రవాణ చట్టాలను అతిక్రమించే వారిపై పాయింట్‌ల విధానాన్ని కఠినంగా అమలు చేస్తామన్నారు. ప్రమాదాలకు నిలయంగా ఉన్న నేషనల్ హైవే 44,163,65, జాతీయ రహదారుతో పాటు 111 ప్రమాద స్థలాల్లో 94 ప్రాంతాలను గుర్తించి తగిన నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్త అబ్కారీ విధానంలో అక్టోబర్ నుంచి జాతీయ రహదారుల్లో 250 మీటర్ల దూరం వరకు మద్యం దుకాణాలు, మద్యం అమ్మకాలు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదాల నివారణకు విద్యాలయాల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ సమావేశంలో రవాణ శాఖ ముఖ్యకార్యదర్శి సునిల్‌శర్మ, రోడ్డు భద్రత, రైల్వే డిజి కృష్ణప్రసాద్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి శివశంకర్, హోం ముఖ్యకార్యదర్శి త్రివేది, ఆర్‌టిసి ఎండి. రమణారావు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల ఘటనపై జ్యుడిషియల్ విచారణ

లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్



మన తెలంగాణ/కరీంనగర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో దళితుల సంక్షేమం కోసం అమలు జరుగుతున్న పథకాలను చూడడానికి రావాలనుకున్నానని దానికి విరుద్ధంగా పోలీసుల చేతిలో తీవ్రంగా గాయపడిన దళితులను పరామర్శించేందుకు కరీంనగర్ జైలుకు రావల్సి వచ్చిందని లోక్ సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురై స్థానిక జిల్లా జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న బాధితులను సోమవారం ఆమె పరామర్శించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ నూతన తెలంగాణలో దళితులకు రెండు పడక గదుల ఇళ్ళు, మూడెకరాల భూములు వస్తాయని అనుకుంటే వారికి కేసులు మాత్రమే దక్కాయన్నారు. తెలంగాణ ఏర్పాటు, ఆ కలను నిజం చేయడానికి నిర్ణయం తీసుకోవడంలో ఎఐసిసి అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ కృతకృత్యులైయ్యారని తెలిపారు. ఆ సందర్భంలో దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందనుకుంటే దళితులపై దాడులు, అత్యాచారాలు ఎక్కువైపోయాయన్నారు. తాను లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో తెలంగాణ ఏర్పాటు కావడం సంతోషాన్ని ఇవ్వగా అదే తెలంగాణలో దళితులపై జరుగుతున్న దాడులు తనను బాధించాయన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని, ఇందుకు కారకులైన స్థానికులతో పాటు సంబంధిత రాష్ట్ర యంత్రాంగం పై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో 8 మంది అమాయకులు పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురైతే ముఖ్యమంత్రికానీ, కేంద్ర మంత్రులుకానీ సంఘటన స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించకపోవడాన్ని ఆమె తప్పుపట్టారు. జైలులో ఇసుక మాఫియా బాధితుల గాయాలు చూసి తాను చలించిపోయానని చెప్పారు. తాము అదుపులోకి తీసుకున్నవారు దళితులు కావడం వల్లనే పోలీసులు వారికి కరెంటు షాక్‌లు పెట్టారని తెలిపారు. దళితులను రక్షించాల్సిన పోలీసులే వారిపై నానారకాల కేసులు పెట్టి, చిత్రహింసలకు గురిచేసి చివరకు థర్డ్ డిగ్రీ అమలు చేశారని ఆరోపించారు. పోలీస్ యంత్రాంగం దళితులు, వారి హక్కులను కాలరాస్తుందని విమర్శించారు.

న్యాయం జరిగేవరకు పోరాటం: ఉత్తమ్‌కుమార్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురైన బాధితులకు న్యాయం జరిగేంత వరకూ పోరాటం చేస్తామని పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఘటనలో బాధితులకు భరోసా ఇచ్చేందుకు లోక్‌సభ మాజీ స్పీకర్ ఢిల్లీ నుండి ఇక్కడికి వచ్చి జైలులో ఉన్న వారిని పరామర్శించారన్నారు. పోలీసులచే చిత్రహింసలకు గురైన వ్యక్తులు ఒంటరి వారుకాదని, వారి వెంట కాంగ్రెస్ పార్టీ ఉందని ఆమె ధైర్యం చెప్పారని సోమవారం స్థానిక ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఇసుక లారీ కారణంగా నేరెళ్లలో ఒక వ్యక్తి మృతి చెందితే ఆగ్రహంతో లారీలను తగలబెట్టిన కారణంతో 8 మంది అమాయకులను ఈ నెల 4న కస్టడీలోకి తీసుకున్న పోలీసులు 8వ తేదీ వరకు చిత్రహింసలకు గురిచేశారన్నారు. తాము అదుపులోకి తీసుకున్న వ్యక్తులకు పోలీసులు విద్యుత్ షాక్ ఇచ్చారని చెప్పారు. పోలీసుల హింసతో బాధితుల్లో ఒకరి కిడ్నీ చెడిపోయి మూత్రం నుండి రక్తం వస్తుండగా మరొకరి ఛాతి ఎముకలు విరిగిపోయాయన్నారు. ఈ విషయమై తాను స్వయంగా ముఖ్యమంత్రికి లేఖ రాయడంతో పాటు డిజిపిని కలిసి ఫిర్యాదు చేశానన్నారు. ఆయనప్పటికీ బాధ్యులపై నేటికి చర్య తీసుకోలేదన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు జానారెడ్డి, గీతారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, షబ్బీర్ అలీ, జీవన్‌రెడ్డి, వి. హన్మంతారావు, మల్లు రవి, పి. సుధాకర్ రెడ్డి, మధుయాస్కీ, పొన్నాల లక్ష్మయ్య, భట్టి విక్రమార్క, దానం నాగేందర్, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఆరెపల్లి మోహన్, నేరేళ్ళ శారద, కె. మృత్యుంజయం, సత్యనారాయణగౌడ్, లక్ష్మీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులకేనా?

(మొదటిపేజీ తరువాయి)

రీతిలో అభివృద్ధి చెందడం లేదన్నారు.దళితులపై దాడులకోసమే తెలంగాణ వచ్చిందా అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తొలుత సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో బాధిత కుటుంబాలను ఆమె పరామర్శించారు. నేరెళ్ల బాధిత కుటుంబాలకు తుదివరకు అండగా ఉంటామని అమాయకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను జైలుకు పంపే వరకు విశ్రమించబోమని లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ అన్నారు.నేరెళ్లలో ఇసుక లారీలను అడ్డగించిన వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం అమానుషమన్నారు. సిరిసిల్ల ప్రాంతంలో ఇసుక మాఫియాను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. నేరెళ్ల సంఘటనకు కారకులైన ఎస్‌పితో సహా పోలీసులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. ఈ సంఘటనను జాతీయ మానవ హక్కుల కమిషన్‌తో పాటు పార్లమెంట్ ఉభయసభల్లో లేవనెత్తుతామన్నారు.

కాంగ్రెస్ పార్టీ దళితులకు, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు. నేరెళ్ల బాధితుల వెంట తాము ఉంటామని ఈ సంఘటన జరగడం అత్యంత బాధాకరం, విచారకరమన్నారు. ఈ సందర్భంగా ఆమె ముందస్తు సాయంగా ఇసుకలారీ ఢీకొన్న ప్రమాదంలో మృతుడు భూమయ్య కుటుంబానికి తమ శక్తి మేరకు అందిస్తున్న సాయంగా రూ. 50 వేలను, పోలీసుల చేతిలో థర్డ్ డిగ్రీకి గురైన కుటుంబాలకు రూ. 25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి కుంతియా, పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసనసభా పక్షనేత జానారెడ్డి, ఉపనేత టి జీవన్‌రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యులు వి హన్మంతరావు, పిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, ఎంఎల్‌సిలు షబ్బీర్ అలీ, పొంగులేటి సుధాకర్ రెడ్డి, మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, శ్రీధర్ బాబు, గీతారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, పిసిసి మహిళా అధ్యక్షురాలు నేరెళ్ల శారద, భట్టి విక్రమార్క, పిసిసి ఎస్‌సి సెల్ అధ్యక్షుడు ఆరెపల్లి మోహన్, డిసిసి అధ్యక్షుడు కటుకం మృత్యుంజయం, కారంపురి రేఖ, ఆడెపు చంద్రకళ, గండ్ర రమ్యరావు, కెకె మహేందర్‌రెడ్డి, నాగుల సత్యనారాయణగౌడ్, సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజ్, బుర్ర నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంటతడిపెట్టిన మీరా కుమార్: తమ కుటుంబ సభ్యులను పోలీసులు చిత్రహింసలకు గురి చేసిన తీరును బాధిత కుటుంబాలు వివరించిన సందర్భంలో చలించిపోయిన లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కంటతడి పెట్టారు. తన ప్రసంగంలోనూ ఉద్విగ్నంగా, ఉద్వేగంగా ప్రసంగించారు. నేరెళ్ల బాధితులకు భరోసా ఇచ్చేందుకు జిల్లా కాంగ్రెస్ సోమవారం సిరిసిల్లలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు పాల్గొనేందుకు మీరా కుమార్ ఆదివారం రాత్రి 11 గంటలకు కరీంనగర్ చేరుకున్నారు. ఎఐసిసి పరిశీలకుడు కుంతియా, జాతీయ కాంగ్రెస్ ఎస్‌సి సెల్ చైర్మన్ కొప్పుల రాజు తో పాటు రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులందరూ కరీంనగర్ బాట పట్టారు. శాంతిభద్రతల పేరుతో కాంగ్రెస్ సభకు పోలీసులు, కలెక్టర్ అనుమతి నిరాకరించడంతో పార్టీ నాయకులు న్యాయస్థానం తలుపు తట్టారు. న్యాయం స్థానం నుండి వచ్చే ఆదేశాల కోసం వేచి చూడాల్సి రావడంతో ఈలోగా ప్రత్యామ్నాయ ప్రయత్నాలపై వారు దృష్టి సారించారు.

అందులో భాగంగా పార్టీ ముఖ్య నాయకులందరూ అందుబాటులో ఉన్నా బాధితుల పరామర్శకు ఉద్దేశించిన జైలు సందర్శనను మధ్యాహ్నం 12 గంటల తరువాత ప్రారంభించారు. సుమారు గంట సేపు జైలు వద్దే గడిపిన కాంగ్రెస్ నేతలు అక్కడి నుండి నేరుగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా భవన్‌కు చేరుకున్నారు. అక్కడ విలేకరులతో లోక్ సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ మాట్లాడిన అనంతరం సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల గ్రామానికి చేరుకున్నారు.

కాంగ్రెస్ సభకు అనుమతి నిరాకరిస్తూ 30 యాక్ట్ కింద నిషేధాజ్ఞలు విధించిన పోలీసులు ఆ గ్రామానికి వెళ్ళకుండా నిరోధిస్తారని భావించినా వారి నుండి ఎలాంటి ప్రతిఘటన ఎదురుకాలేదు. నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ వందల సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున వాహన శ్రేణితో నేరెళ్లలో అడుగుపెట్టారు. బహిరంగ సభకు అనుమతి లేకున్నా నేరెళ్లలో ఓపెన్ టాప్ జీపుకు అమర్చిన మైకుల ద్వారా బహిరంగ సభ మాదిరిగానే తమ కార్యక్రమాన్ని కొనసాగించారు. మొదట బాధిత కుటుంబాలతో జరిగిన ఘటన గురించి మాట్లాడించిన నేతలు ఆతర్వాత తాము మాట్లాడుతూ సిరిసిల్ల బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని భరోసా ఇచ్చారు. పోలీస్ యంత్రాంగం కరీంనగర్ నుంచినేరెళ్ల వరకు భారీగా మోహరించినప్పటికీ కాంగ్రెస్ నాయకులను అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. తెలంగాణ కు మద్దతుగా వ్యవహరించిన లోక్‌సభ మాజీ స్పీకర్, అందులోనూ దళితురాలైన మీరా కుమార్‌ను అడ్డుకుంటే ప్రభుత్వానికి అప్రతిష్ట తప్పదని భావించి చివరి క్షణంలో రాష్ట్ర స్థాయి నుండి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగానే పోలీసులు కాంగ్రెస్ కార్యక్రమాన్ని వీక్షించడానికే పరిమితమైయ్యారు. నేరెళ్ల బాధితులకు అండగా మొదటి నుండి కార్యక్రమాలు చేపడుతూ ఈ సమస్యను రాష్ట్ర స్థాయికి తీసుకువెళ్లిన కాంగ్రెస్ నాయకులు సోమవారం నాటి కార్యక్రమానికి మీరా కుమార్‌ను ఢిల్లీ నుండి రప్పించడం ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడిని పెంచగలిగారు. సభకు పోలీసులు అనుమతి నిరాకరించినా సభ జరిపితీరుతామని ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు నేరెళ్లలో అన్నంత పని చేసి చూపారు.

జూడాల మెరుపు సమ్మె

(మొదటిపేజీ తరువాయి)

విధులు బహిష్కరిస్తామని ప్రకటించారు. సోమవారం సూపరింటెండెంట్ డాక్టర్ జీవిఎస్ మూర్తి, డీఎంఈ డాక్టర్ రమేష్‌రెడ్డిలతో జూడాస్ చర్చలు విఫలమయ్యాయి. దీంతో సమ్మె కొనసాగుతూనే ఉంది.

సమ్మెతో ఇబ్బందులు : జూనియర్ డాక్టర్ల సమ్మెతో ఉస్మానియా ఆసుపత్రిలో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం రాత్రి నుంచి అన్ని సేవలను నిలిపివేసిన జూనియర్ డాక్టర్లు అత్యవసర సేవలను మాత్రం కొనసాగిస్తామని ప్రకటించారు. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వస్తున్న రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలువురు రోగులను గాంధీ ఆసుపత్రికి తరలించారు.

జూనియర్ వైద్యుల డిమాండ్లు: వైద్యులపై జరుగుతున్న దాడులు ఆగాలంటే ఆసుపత్రిలో ముందుగా అన్ని ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి. అన్ని వార్డుల్లో అలారం సిస్టమ్ ఏర్పాటు చేయాలి. ఎక్కడైనా గొడవ జరిగితే ఒక బటన్ ప్రెస్ చేయగానే అన్ని వార్డుల్లో తెలిసేలా ఉండాలి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌ను పెంచాలి. అన్ని ఐసీయూ వార్డుల వద్ద స్పెషల్ పోలీసు ఫోర్స్ ఏర్పాటు చేయాలి. ఆసుపత్రిలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి. బిపి మిషన్, వెంటిలేటర్ వంటి అన్ని అత్యవసర పరికరాలను అందుబాటులో ఉంచాలని వైద్యులు డిమాండ్ చేశారు.

విచారణ కమిటీ....

వైద్యులపై దాడి విషయంపై సూపరింటెండెంట్‌ను వివరణ కోరగా ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను సేకరించేందుకు ఓ కమిటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో వాస్తవాలు బయట పడతాయని, ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. రోగుల బంధువులు వైద్యులపై దాడులు చేయడం సరికాదన్నారు.

పాయింట్ల పనిష్మెంట్

(మొదటిపేజీ తరువాయి)

లెక్కించాల్సిందే. ఇప్పటికే ఈ విధానంపై ట్రయల్ రన్ నిర్వహించిన అధికారులు దేశంలోనే తొలిసారిగా ఆగస్టు 1వ తేదీ నుంచి దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నారు. నగరంలో 1.20 కోట్ల మంది జనాభా ఉంటే 52 లక్షలకు పైగా వాహనాలు ఉన్నాయి. 80 శాతం ద్విచక్ర వాహనాలుంటే, మిగిలినవి ఇతర వాహనాలున్నాయి.దేశంలోనే అధిక వాహనాలున్న పట్టణాల్లో నగరం నాలుగో స్థానంలో ఉంది.

ప్రమాదాలను నివారించేందుకే...డిసిపి ఎవి రంగనాథ్

దేశంలో రోడ్డు ప్రమాదాలలో ప్రతి యేటా లక్షాయాభై వేలమంది మృతి చెందుతుంటే తెలంగాణలో మాత్రం 7 వేల మంది చనిపోతున్నారు. ఈ పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు ఉల్లంఘనులపై పలు చర్యలు తీసుకున్నాం. ముఖ్యంగా మద్యం తాగి వాహనం నడిపినా, రేసింగ్‌కు పాల్పడినా అధిక పాయింట్ల కింద పరిగణిస్తున్నాం. గతంలో ఉల్లంఘనులకు జరిమానా విధించేవారం. మూడోసారి దొరికితే లైసెన్స్‌ను రద్దు చేయాలని ఆర్టివో అధికారులకు సిఫార్సు చేశాం. చాలా మంది లైసెన్స్‌లపై ఆరు నెలలు, ఏడాది పాటు వేటు పడింది. అయినా చాలా మంది వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రతీ ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించొచ్చు. ముఖ్యంగా పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థులకు పాఠాలే కాకుండా ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన పెంపొందిస్తే మంచి ఫలితాలు వస్తాయి.

పాయింట్లు ఇలా...

ఆటోలో సామర్థ్యంకంటే అదనంగా ప్రయాణికుల్ని ఎక్కిస్తే1
సీట్ బెల్ట్ పెట్టకుండా కారు నడిపితే, శిరస్త్రాణం లేకుండా ద్విచక్ర వాహనం నడిపితే1
గూడ్స్ వాహనాల్లో ప్రయాణికుల్ని తరలిస్తే2
రాంగ్ రూట్‌లో వాహనం నడిపితే2
సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపితే, సిగ్నల్ జంపింగ్ చేస్తే, స్టాప్ లైన్ క్రాస్ చేస్తే, ప్రమాదకరంగా డ్రైవింగ్ చేస్తే2
ప్రమాదకర వస్తువుల్ని రవాణా చేసే వాహనాలకు పబ్లిక్ లయబిలిటీ సర్టిఫికేట్ లేపోతే2
వాహనదారులకు ఐపిసి 279/336/337/338 సెక్షన్‌ను ఉల్లంఘిస్తే2
నిర్దేశిత వేగాన్ని మించుతూ, 40కి.మీ లోపు వేగంతో వాహనం నడిపితే2
రేసింగ్‌లకు పాల్పడితే3
మద్యం తాగి ద్విచక్ర వాహనం నడిపితే3
మద్యం తాగి బస్సు/క్యాబ్/ఆటో నడిపితే5
ఐపిసి 304(ఎ), 304(2)ని ఉల్లంఘిస్తే (వాహనం అజాగ్రత్తగా నడిపి ఎదుటి వ్యక్తి మరణించేందుకు కారకులైతే)5
వాహనంపై వెళ్తూ గొలుసు చోరీ/దోపిడీకి పాల్పడితే5

మంట గ్యాసే

(మొదటిపేజీ తరువాయి)

ప్రాధాన్యత ఇస్తుంది' అని ఆమె విమర్శించారు. 'ప్రజలకిచ్చిన హామీల నుంచి బిజెపి ప్రభుత్వం తప్పుకుంటోంది, కాషాయ పార్టీకి ప్రజల సంక్షేమం పట్టదు, వారు డబ్బుకే విలువనిస్తున్నారు' అని ఆమె ట్వీట్‌లో రాశారు. 'బిజెపి సామాజిక బాధ్యతలను ఎందుకు విస్మరిస్తోంది? అతి పెద్ద సమాజంపట్ల వారికున్న నిబద్ధత ఏమిటి? నేనైతే సామాన్యుల విషయంలో ఆందోళన చెందుతున్నాను. ఇదివరకే ఎల్పీజిపై సబ్సిడీని ఉపసంహరించారు, ఇప్పుడు మళ్లీ ఉపసంహరించారు. ప్రజలంటే బిజెపికి లెక్కలేదు' అని మమతా బెనర్జీ పేర్కొన్నారు.

రిటర్న్‌లకు 5 వరకు గడువు

(మొదటిపేజీ తరువాయి)

నెంబర్), ఆధార్ నెంబర్ జత చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. పెద్ద నోట్ల రద్దు తర్వాత గత ఏడాది నవంబర్ 9 నుంచి డిసెంబర్ 30 వరకూ రూ.2 లక్షలు, అంతకుమించి బ్యాంకు అకౌంట్లలో జమ చేసి ఉంటే వాటి వివరాలను కూడా పన్ను చెల్లింపుదారులు వెల్లడించాలని కూడా ఐటి శాఖ ఆదేశించింది. ఆగస్టు 31వ తేదీలోపు ఆధార్ నెంబర్‌తో లింక్ చేయని పాన్ కార్డులు చెల్లవని ఆర్థికమంత్రిత్వ శాఖ సోమవారం ప్రకటించింది. నిర్దేశిత గడువు లోపల పాన్ కార్డును ఆధార్‌తో లింక్ చేసుకోవాలని ఆర్థికశాఖ సూచించింది. 31వ తేదీలోపు ఆధార్ నెంబర్‌తో లింక్ చేయని ఐటి రిటర్న్స్ కూడా చెల్లవని స్పష్టం చేసింది. కాగా 2017వరకు ఎవరైతే పాన్ కార్డు కలిగి ఉంటారో, వారంతా సెక్షన్ 139 ఎఎ సబ్‌సెక్షన్–2 ప్రొవిజన్స్ కింద ఆధార్ నెంబర్‌ను పాన్ కార్డులకు లింక్ చేసుకోవాలని ఆదాయ పన్ను శాఖ ప్రకటించింది.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు

(మొదటిపేజీ తరువాయి)

వ్యాప్తంగా సోమవారం నుంచి అమలు చేస్తున్నారు. ఆఫ్‌లైన్‌తో లేదా ఆన్‌లైన్‌లలో ఏదైనా ఎంచుకునే వెసులుబాటు ఉంటుంది. గతంలో మాదిరి దస్తావేజులు చేతపట్టుకుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇళ్లు లేదా ఇంటర్‌నెట్ కేఫ్ నుంచి తమ దస్తావేజులు, రికార్డులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి, తమకు నచ్చిన లేదా కేటాయించిన సమయంలో వెళ్లి ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చు. సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి నిమిషాల వ్యవధిలో తమ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను తీసుకుని ఇంటికి వెళ్లిపోవచ్చు. అయితే ఈ విధానం బాగున్నా సాంకేతికంగా తప్పులు దొర్లినా, తెలిసి తెలియక తప్పుడు సమాచారం ఇస్తే కొనుగోలుదారుడే బాధ్యత వహించాలనే నిబంధన విధించారు. రిజిస్ట్రేషన్‌కు ముందు తప్పులు దొర్లిన సందర్భంలో తెలియచేస్తే సబ్ రిజిస్ట్రార్ సవరిస్తారు.

రిజిస్ట్రేషన్, స్టాంపుల విభాగం (రిజిస్ట్రేషన్.తెలంగాణ.గవ్.ఇన్) వెబ్‌ఫోర్టల్‌లో ఆన్‌లైన్‌కు సంబంధించిన వివరాలు పొందుపరిచారు. తనఖా, బహుమతి, లీజ్, విక్రయం డాక్యుమెంట్ల నమూనాల పత్రాలను సైట్‌లో పెట్టారు. ఎవరి ప్రమేయం లేకుండా క్రయ, విక్రయదారులు కూర్చుని వివరాలను ఫోర్టల్‌లో పొందుపరిచేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. పబ్లిక్ డేటా ఎంట్రీ అనే ఆప్షన్ ద్వారా రిజిస్ట్రేషన్‌కు ముందస్తు ప్రక్రియ పూర్తి చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత ఎప్పుడు, ఏ సమయంలో రావాలనేది మొబెల్ నెంబర్‌కు మెస్సేజి ఇస్తారు. ఏ రోజుకారోజు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అనుకునేవారు మధ్యాహ్నం 12.30లోపు వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అన్ని వివరాలు నమోదు చేసిన తరువాత చెక్ స్లిప్ వస్తుంది. దాన్ని తీసుకుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే పని పూర్తవుతుంది.

సాయం కొందరికే?

(మొదటిపేజీ తరువాయి)

ఈ పథకం నుండి పెద్ద రైతులను మినహాయించాలని, అలాగే భూమికి కూడా పరిమితి విధించాలని భావిస్తున్నట్లు సమాచారం. అంతే కాకుండా రైతుల ఆదాయాన్ని కూడా పరిగణలోకి తీసుకునే అంశంపై చర్చ జరుగుతోంది. రైతు సర్వేను ఇప్పటికే పలు రకాలు సరిచేసుకుంటున్న వ్యవసాయ శాఖ పూర్తిస్థాయి నివేదికను త్వరలో సిఎం కెసిఆర్‌కు సమర్పించనున్నట్లు తెలిసింది. ఇందులోనే వ్యవసాయ పెట్టుబడి నథకానికి సంబంధించిన మార్గదర్శకాలు, విధించాలనుకుంటున్న పరిమితులకు సంబంధించిన ప్రతిపాదనలు ఉండబోతున్నాయి.

నిర్ణీత ఎకరాలకే పెట్టుబడిః ఒక రైతుకు నిర్ణీత ఎకరాలకే వ్యవసాయ పెట్టుబడి వర్తింపజేసే అంశాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోంది. ఆ పరిమితి ఎంత ఉండాలని నిర్ధారణకు రానప్పటికీ, 10 నుండి 15 ఎకరాల మధ్య ఉండొచ్చని తెలుస్తోంది. అంటే అంత కంటే ఎక్కువ ఎకరాలు సాగు చేసినా, మిగతా భూమికి పెట్టుబడి ఇవ్వబోరన్న మాట. రైతు సర్వేలో వచ్చిన వివరాల ఆధారంగా ఏయే రైతుకు ఎంత భూమి ఉందనే లెక్కలు తీస్తున్నారు. సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1.25 కోట్ల ఎకరాలు, 45.55 లక్షల మంది రైతులు సమాచారాన్ని నమోదు చేశారు. వీటి ఆధారంగా 0 నుంచి 2.5 ఎకరాలు, 2.5 నుంచి 5 ఎకరాలు, 5 నుంచి 10 ఎకరాలు , 1025 ఎకరాలు, 25 ఎకరాలు ఆపైన అని రైతులను ఐదు వర్గాలుగా విభజిస్తున్నారు. ఈ వివరాల ఆధారంగా ఏ రైతులకు పెట్టుబడి పథకం అమలు చేయాలనే దానిపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది.

బీడు భూమికి నోః సాగుభూములు కలిగిన మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నత హోదా కలిగిన అధికారులు పెట్టుబడి పథకాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాలనే సంకేతాలు వస్తున్నాయి. అలాగే వ్యవసాయ భూమిలో పంట వేసే రైతులకే పెట్టుబడి పథకం కింద సాయం అందించాలనుకుంటోంది. నీటి వసతి లేకపోవడం, తదితర కారణాలతో కొందరు రైతులు తమ భూములను బీడ్లుగా వదిలేస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ భూమి ఉంటే చాలు ఎకరానికి రూ.4 వేలు చొప్పున పెట్టుబడి పథకం వర్తిస్తుందా, లేదా అనే అంశంపై రైతుల్లో అనుమానాలున్నాయి. అయితే ఏదో ఒక పంట వేయాల్సిందేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ముందు రైతు ఖాతాలో సొమ్ము జమ చేసినప్పటికీ, తరువాత ఏ పంట వేసారో క్షేత్రస్థాయిలో సర్వే చేయనున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుత సాగు వివరాల ప్రకారం వ్యవసాయ పెట్టుబడి పథకానికి రూ. 6 వేల నుంచి 6500 కోట్ల వరకు నిధులు అవసరమౌతాయని అధికార యంత్రాంగం భావిస్తోంది. వానాకాలంలో సాగు అయ్యే భూమితో పోల్చితే యాసంగిలో సాగు సాధారణంగా సగానికి పడిపోతుంది. ఫలితంగా నిధుల కేటాయింపులు కూడా తగ్గుతాయి. అయితే ప్రభుత్వం సహాయం అందిస్తే బీడు పడిన భూములను సాగులోకి తెస్తామని రైతులు చెబుతున్నారు. దీని ఫలితంగా కొంత సాగు పెరగనుంది. ఈ రకంగా పెట్టుబడి బడ్జెట్ కూడా పెరగనుంది. ఏదీ ఏమైనా మార్గదర్శకాలు ఖరారయ్యాకే ఒక స్పష్టత రానుంది.

జనాదేశాన్ని కాలరాయడమే

(మొదటిపేజీ తరువాయి)

తాము బాగా కలత చెందుతున్నట్లు, ఎన్నికలప్పుడు ఏర్పడ్డ మహాకూటమి విచ్ఛిన్నం కావడం బాధకల్గిస్తోందని, మహాకూటమిని దెబ్బతీసుకునేందుకు ప్రజలు తీర్పు ఇవ్వలేదని తెలిపారు. సోమవారం పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొడానికి వచ్చిన సందర్భంగటా రాజ్యసభ సభ్యుడు అయిన శరద్ యాదవ్ విలేకరులతో మాట్లాడారు. నితీశ్ కుమార్ తాజా నిర్ణయం తరువాత శరద్ యాదవ్ పలువురు ప్రతిపక్ష నేతలతో సమావేశం అవుతూ వస్తున్నారు. కాంగ్రెస్, వామపక్షాల సీనియర్ నేతలు కొందరు యాదవ్‌ను కలిసి నితీశ్ నిర్ణయంతో లౌకికశక్తుల ఐక్యతకు భంగం వాటిల్లుతుందని, లోక్‌సభ ఎన్నికలకు సరైన ప్రతిపక్ష వేదిక లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకూ ప్రతిపక్ష నేతలతో సమావేశం అవుతూ వస్తున్న శరద్ యాదవ్ ఇప్పుడు నితీశ్ నిర్ణయంపై విమర్శలకు దిగారు. నితీశ్ కంటే ఎక్కువగా శరద్ యాదవే జెడియూ పార్టీ స్థాపనలో కీలక పాత్ర పోషించారు. దేశరాజధానిలో జెడియూ తరపున యాదవ్‌కే ఎక్కువగా ప్రాధాన్యత ఉంది. ఇది ఇలా ఉండగా యాదవ్ వ్యాఖ్యలపై నితీశ్ కుమార్ ప్రాధాన్యత ఇవ్వడం లేదు. పార్టీ నేతల భిన్నాభిప్రాయాలను ఆగస్టు 19న పాట్నాలో జరిగే జాతీయ కార్యవర్గసమావేశంలో వ్యక్తం చేయవచ్చునని తెలిపారు. పాట్నాలో సోమవారం నితీశ్ విలేకరులతో మాట్లాడారు. పార్టీ బీహార్ విభాగం నుంచి జెడియూ–బిజెపి బంధానికి ఆమోదం దక్కిందని తెలిపారు. బీహార్‌లోనే పార్టీకి గుర్తింపు ఉందని, ఇతర రాష్ట్రాలలో ఇది నామమాత్రంగా ఉందని తెలిపారు. శరద్ యాదవ్ తాను ఏది చెపితే దానిని వ్యతిరేకిస్తున్నారని, రామ్‌నాథ్ కోవింద్‌కు మద్దతు విషయంలోనూ అభ్యంతరం తెలిపారని వివరించారు. ఢిల్లీలో యాదవ్ వ్యాఖ్యలు, పాట్నాలో నితీశ్ స్పందనతో కీలక స్థాయిలో పార్టీలో విభేదాలు రాజకునే స్థాయికి చేరినట్లు వెల్లడైంది.

తెలంగాణ ప్రభుత్వము, రెవెన్యూ (భూసేకరణ) శాఖ
కలెక్టరు, రంగారెడ్డి జిల్లా

ఫారం-సి
(సెక్షన్ 11 క్రింద 10ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు)

ఫైల్ నెం. G1/3271/17, తేది: 28-07-2017
గెజిట్ నెం. 22. తేది: 28-07-2017

ప్రాథమిక ప్రకటన

హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ కొరకు మేడిపల్లి గ్రామము, యాచారం మండలము, రంగారెడ్డి జిల్లాలో 2088-03½ ఎకరముల భూమి అవసరమైనదిగా కలెక్టరు, రంగారెడ్డి జిల్లావారు భావించుచున్నారు. కావున రంగారెడ్డి జిల్లా, యాచారం మండలము, మేడిపల్లి గ్రామములోని పైన పేర్కొన్న పబ్లిక్ ప్రాజెక్టు కొరకు దిగువ వివరించబడిన విధంగా గుర్తించిన ప్రామాణిక కొలతలు ఎ 245.36 గుంటలు ఎక్కువ లేదా తక్కువ విస్తీర్ణ భూమి యొక్కభాగము భూసేకరణ క్రింద కలదని ప్రకటించడమైనది.

షెడ్యూలు

జిల్లా రంగారెడ్డి | మండలము యాచారం | గ్రామము మేడిపల్లి

క్రమసంఖ్య	సర్వే నెంబర్	భూమి స్వభావం: పైరేట్	భూమి స్వభావం: రకం	సేకరణ విస్తీర్ణం ఎ.సి.	ఆసక్తి గల వ్యక్తుల పేర్లు చిరునామా	సరిహద్దులు (సర్వే నెంబర్ ప్రకారం): ఉ	ద	తూ	ప	చెట్లు రకం/సంఖ్య	నిర్మాణములు రకం/విస్తీర్ణం	
1	2	3		4	5	6				7	8	
1.	124/అ	పట్టా	మెట్ట	10.00	వెలిమోని జంగయ్య తండ్రి పాయిలు గ్రా మేడిపల్లి	288 297	125 131	122 123	126	-	-	-
2.	124/ఆ	పట్టా	మెట్ట	1.01	సిరందం లావణ్య భర్త గుండాలు, కనమోని స్వప్న భర్త గణేష్, బుడ్డన్నగారి లక్ష్మీ భర్త పెద్దనాంది గ్రా మేడిపల్లి	288 297	125 131	122 123	126	మామిడి-33 కొబ్బరి-20	1 బోర్‌వెల్	
3.	124/ఆ-1	పట్టా	మెట్ట	0.20	కనమోని గణేష్ తండ్రి రాములు గ్రా మేడిపల్లి	288 297	125 131	122 123	126	మామిడి తోట	-	-
4.	124/ఆ-2	పట్టా	మెట్ట	0.15	కంచోజు భారతమ్మ భర్త పెత్యాచారి గ్రా మేడిపల్లి	288 297	125 131	122 123	126	-	-	-
5.	125/ఇ	పట్టా	మెట్ట	1.09	కాంచోజు పద్మాచారి తండ్రి యాదయ్య గ్రా మేడిపల్లి	288 297	125 131	122 123	126	కొబ్బరి-8 వేప-2	2 బోర్‌వెల్	-
6.	125/ఆ	పట్టా	మెట్ట	3.18	కాంచోజు భారతమ్మ భర్త పెత్యాచారి గ్రా మేడిపల్లి	126 124	131	123 105	126	-	-	-
7.	125/ఆ	పట్టా	మెట్ట	0.15	కాంచోజు పద్మాచారి తండ్రి యాదయ్య గ్రా మేడిపల్లి	126 124	131	123 105	126	-	-	-
8.	125/ఇ	పట్టా	మెట్ట	3.13	కనమోని గణేష్ తండ్రి రాములు గ్రా మేడిపల్లి	126 124	131	123 105	126	మామిడి-230 చింత-2 టేకు-100 నిమ్మ-7	2 బోర్‌వెల్ పి.పి. బేస్‌మెంట్	60 చ.గ
9.	125/ఈ	పట్టా	మెట్ట	0.20	కాంచోజు పద్మాచారి తండ్రి యాదయ్య గ్రా మేడిపల్లి	126 124	131	123 105	126	-	1 బోర్‌వెల్	-
10.	125/ఉ	పట్టా	మెట్ట	1.29	కాంచోజు పద్మాచారి తండ్రి యాదయ్య గ్రా మేడిపల్లి	126 124	131	123 105	126	కొబ్బరి-8	-	-
11.	129/అ	పట్టా	మెట్ట	2.00	ఆరెపల్లి పాయిలు తండ్రి రాంచంద్రయ్య జి. ఆశోక్ గౌడ్ గ్రా మేడిపల్లి	128	130	126	280	-	-	-
12.	129/అ	పట్టా	మెట్ట	0.27	ఆరెపల్లి జంగయ్య గ్రా మేడిపల్లి	128	130	126	280	-	1 బోర్‌వెల్	-
13.	129/అ/2	పట్టా	మెట్ట	0.27	ఆరెపల్లి కిష్టమ్మ గ్రా మేడిపల్లి	128	130	126	280	-	-	-
14.	129/అ/3	పట్టా	మెట్ట	0.26	ఆరెపల్లి నర్సింహా గ్రా మేడిపల్లి	128	130	126	280	-	-	-
15.	129/ఇ	పట్టా	మెట్ట	1.10	ఆరెపల్లి జంగయ్య గ్రా మేడిపల్లి	128	130	126	280	-	-	-
16.	129/ఇ/1	పట్టా	మెట్ట	1.10	ఆరెపల్లి కిష్టయ్య గ్రా మేడిపల్లి	128	130	126	280	-	-	-
17.	129/ఇ/2	పట్టా	మెట్ట	1.10	ఆరెపల్లి నర్సింహా గ్రా మేడిపల్లి	128	130	126	280	-	-	-
18.	129/ఈ	పట్టా	మెట్ట	3.27	వెంకటరంగ రావు, జి. ఆశోక్ గౌడ్ గ్రా మేడిపల్లి	128	130	126	280	-	-	-
19.	129/ఈ/1	పట్టా	మెట్ట	1.24	ఆరెపల్లి యాదయ్య తండ్రి రాంచంద్రయ్య గ్రా మేడిపల్లి	128	130	126	280	-	-	-
20.	129/ఉ	పట్టా	మెట్ట	2.00	ఆరెపల్లి మల్లయ్య తండ్రి రాంచంద్రయ్య గ్రా మేడిపల్లి	128	130	126	280	-	-	-
21.	129/ఊ	పట్టా	మెట్ట	0.27	ఆరెపల్లి జంగయ్య గ్రా మేడిపల్లి	128	130	126	280	-	-	-
22.	129/ఋ	పట్టా	మెట్ట	0.27	ఆరెపల్లి కిష్టమ్మ గ్రా మేడిపల్లి	128	130	126	280	-	-	-
23.	129/ౠ	పట్టా	మెట్ట	0.26	ఆరెపల్లి నర్సింహా గ్రా మేడిపల్లి	128	130	126	280	-	-	-
24.	129/ఌ	పట్టా	మెట్ట	2.00	ఆరెపల్లి యాదయ్య గ్రా మేడిపల్లి	128	130	126	280	-	-	-
25.	130	పట్టా	మెట్ట	8.24	బాలెమోని రాములు తండ్రి లక్ష్మయ్య జి. ఆశోక్ గౌడ్ గ్రా మేడిపల్లి	129	131 133	131	131	-	-	-
26.	254/అ	పట్టా	మెట్ట	1.10	బుక్క చెన్నయ్య తండ్రి జంగయ్య గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	చింత-2	-	-
27.	254/ఆ	పట్టా	మెట్ట	1.10	బుక్క కిష్టయ్య తండ్రి జంగయ్య గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
28	254/ఇ	పట్టా	మెట్ట	1.10	బుక్క పుష్పమ్మ భర్త జంగయ్య గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
29	254/ఈ	పట్టా	మెట్ట	1.10	బుక్క మల్లయ్య తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
30	254/ఉ	పట్టా	మెట్ట	1.33	జోగు చెంద్రయ్య తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	1 బోర్‌వెల్	-
31	254/ఊ	పట్టా	మెట్ట	1.33	జోగు బలరాం తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	1 బోర్‌వెల్	-
32	254/ఋ	పట్టా	మెట్ట	0.34	జోగు చెన్నయ్య తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	1 బోర్‌వెల్	-
33	254/ౠ	పట్టా	మెట్ట	1.10	జోగు పెద్ద చెన్నయ్య తండ్రి వెంకయ్య గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	మామిడి-3	1 బోర్‌వెల్	-
34	254/ఌ	పట్టా	మెట్ట	1.10	జోగు అప్పమ్మ తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
35	254/ౡ	పట్టా	మెట్ట	0.33	జోగు బాలయ్య తండ్రి దుర్గయ్య గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	మామిడి-1	-	-
36	254/ఎ	పట్టా	మెట్ట	0.33	జోగు చెన్నయ్య తండ్రి దుర్గయ్య గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
37	254/ఏ	పట్టా	మెట్ట	0.34	జోగు యాదయ్య తండ్రి దుర్గయ్య గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
38	254/ఐ	పట్టా	మెట్ట	0.30	కల్లం లక్ష్మి గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
39	254/ఒ	పట్టా	మెట్ట	0.30	కల్లం లక్ష్మి గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
40	254/ఓ	పట్టా	మెట్ట	0.30	కల్లం లక్ష్మి గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
41	254/ఔ	పట్టా	మెట్ట	2.20	కల్లం లక్ష్మి గ్రా మేడిపల్లి	261	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	టేకు-82	1 బోర్‌వెల్	-
42	254	పట్టా	మెట్ట	0.30	కల్లం లక్ష్మి గ్రా మేడిపల్లి	262	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
43	255/అ	పట్టా	మెట్ట	0.34	బుక్క చెన్నయ్య తండ్రి జంగయ్య గ్రా మేడిపల్లి	262	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
44	255/ఆ	పట్టా	మెట్ట	0.33	బుక్క క్రిష్ణయ్య తండ్రి జంగయ్య గ్రా మేడిపల్లి	263	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
45	255/ఇ	పట్టా	మెట్ట	0.34	బుక్క పుష్పమ్మ భర్త జంగయ్య గ్రా మేడిపల్లి	264	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
46	255/ఈ	పట్టా	మెట్ట	0.33	బుక్క మల్లయ్య తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	265	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
47	255/ఉ	పట్టా	మెట్ట	0.22	జోగు చెంద్రయ్య తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	266	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
48	255/ఊ	పట్టా	మెట్ట	0.22	జోగు బలరాం తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	267	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
49	255/ఋ	పట్టా	మెట్ట	0.23	జోగు చెన్నయ్య తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	268	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
50	255/ౠ	పట్టా	మెట్ట	0.33	జోగు పెద్ద చెంద్రయ్య తండ్రి వెంకయ్య గ్రా మేడిపల్లి	269	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
51	255/ఌ	పట్టా	మెట్ట	0.34	జోగు అప్పమ్మ భర్త పాయప్ప గ్రా మేడిపల్లి	270	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
52	255/ౡ	పట్టా	మెట్ట	0.22	జోగు బాలయ్య తండ్రి దుర్గయ్య గ్రా మేడిపల్లి	271	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
53	255/ఎ	పట్టా	మెట్ట	0.23	జోగు చెన్నయ్య తండ్రి దుర్గయ్య గ్రా మేడిపల్లి	272	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
54	255/ఏ	పట్టా	మెట్ట	0.23	జోగు యాదయ్య తండ్రి దుర్గయ్య గ్రా మేడిపల్లి	273	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
55	255/ఐ	పట్టా	మెట్ట	1.09	జోగు రాములు తండ్రి జోగయ్య గ్రా మేడిపల్లి	274	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	1 బోర్‌వెల్	-
56	255/ఒ	పట్టా	మెట్ట	1.10	జోగు జంగయ్య తండ్రి జోగయ్య గ్రా మేడిపల్లి	275	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
57	255/ఓ	పట్టా	మెట్ట	1.10	జోగు యాదయ్య తండ్రి జోగయ్య గ్రా మేడిపల్లి	276	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
58	255/ఔ	పట్టా	మెట్ట	1.10	జోగు సత్తయ్య తండ్రి జోగయ్య గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	1 బోర్‌వెల్	-
59	256/అ	పట్టా	మెట్ట	0.28	బుక్క చెన్నయ్య తండ్రి జంగయ్య గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
60	256/ఆ	పట్టా	మెట్ట	0.28	బుక్క కృష్ణయ్య తండ్రి జంగయ్య గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
61	256/ఇ	పట్టా	మెట్ట	0.28	బుక్క పుష్పమ్మ భర్త జంగయ్య గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
62	256/ఈ	పట్టా	మెట్ట	0.28	బుక్క మల్లయ్య తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
63	256/ఉ	పట్టా	మెట్ట	0.18	జోగు చంద్రయ్య తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
64	256/ఊ	పట్టా	మెట్ట	0.19	జోగు బలరాం తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
65	256/ఋ	పట్టా	మెట్ట	0.19	జోగు చెన్నయ్య తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
66	256/ౠ	పట్టా	మెట్ట	0.28	జోగు పెద్ద చంద్రయ్య తండ్రి వెంకయ్య గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
67	256/ఌ	పట్టా	మెట్ట	0.28	జోగు అప్పమ్మ భర్త పాయప్ప గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
68	256/ౡ	పట్టా	మెట్ట	0.19	జోగు బాలయ్య తండ్రి దుర్గయ్య గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
69	256/ఎ	పట్టా	మెట్ట	0.19	జోగు చెన్నయ్య తండ్రి దుర్గయ్య గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
70	256/ఏ	పట్టా	మెట్ట	0.19	జోగు యాదయ్య తండ్రి దుర్గయ్య గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
71	256/ఐ	పట్టా	మెట్ట	1.03	జోగు రాములు తండ్రి జోగయ్య గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
72	256/ఒ	పట్టా	మెట్ట	1.02	జోగుజంగయ్య తండ్రి జోగయ్య గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
73	256/ఓ	పట్టా	మెట్ట	1.02	జోగు యాదయ్య తండ్రి జోగయ్య గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
74	256/ఔ	పట్టా	మెట్ట	1.03	జోగు సత్తయ్య తండ్రి జోగయ్య గ్రా మేడిపల్లి	277	236 తాండ్ర వెంకయ్య జంగయ్య	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి కందుకూర్	-	-	-
75	258/అ	పట్టా	మెట్ట	1.08	కువ్వెరెడ్డి నారాయణరెడ్డి తండ్రి చంద్రారెడ్డి గ్రా మేడిపల్లి	239 రెండి స్వామి	257 కువ్వెరెడ్డి స్వామి, యాదిరెడ్డి	430 ప్రభుత్వ భూమి	బోగు చెన్నయ్య చంద్రయ్య	-	-	-
76	258/ఆ	పట్టా	మెట్ట	2.16	కువ్వెరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గ్రా మేడిపల్లి	239 రెండి స్వామి	257 కువ్వెరెడ్డి స్వామి, యాదిరెడ్డి	430 ప్రభుత్వ భూమి	బోగు చెన్నయ్య చంద్రయ్య	-	-	-
77	258/ఇ	పట్టా	మెట్ట	1.08	కజారి సుదర్శ కువ్వెరెడ్డి మల్లారెడ్డి గ్రా మేడిపల్లి	239 రెండి స్వామి	257 కువ్వెరెడ్డి స్వామి, యాదిరెడ్డి	430 ప్రభుత్వ భూమి	బోగు చెన్నయ్య చంద్రయ్య	-	-	-
78	258/ఈ	పట్టా	మెట్ట	1.08	కువ్వెరెడ్డి రాఘవరెడ్డి తండ్రి శివారెడ్డి గ్రా మేడిపల్లి	239 రెండి స్వామి	257 కువ్వెరెడ్డి స్వామి, యాదిరెడ్డి	430 ప్రభుత్వ భూమి	బోగు చెన్నయ్య చంద్రయ్య	-	-	-
79	258/ఉ	పట్టా	మెట్ట	2.16	బొగ్గుల ఆండాలు గ్రా మేడిపల్లి	239 రెండి స్వామి	257 కువ్వెరెడ్డి స్వామి, యాదిరెడ్డి	430 ప్రభుత్వ భూమి	బోగు చెన్నయ్య చంద్రయ్య	-	-	-
80	258/ఊ	పట్టా	మెట్ట	2.16	కువ్వెరెడ్డి నర్సిరెడ్డి తండ్రి అచ్చిరెడ్డి లక్ష్మారెడ్డి, పద్మశ్రీ, భర్త అచ్చిరెడ్డి గ్రా మేడిపల్లి	239 రెండి స్వామి	257 కువ్వెరెడ్డి స్వామి, యాదిరెడ్డి	430 ప్రభుత్వ భూమి	బోగు చెన్నయ్య చంద్రయ్య	-	1 బోర్‌వెల్	-
81	258/ఋ	పట్టా	మెట్ట	3.38	కువ్వెరెడ్డి యాదవ రెడ్డి తండ్రి జంగారెడ్డి గ్రా మేడిపల్లి	239 రెండి స్వామి	257 కువ్వెరెడ్డి స్వామి, యాదిరెడ్డి	430 ప్రభుత్వ భూమి	బోగు చెన్నయ్య చంద్రయ్య	-	-	-
82	258/ౠ	పట్టా	మెట్ట	1.08	కువ్వెరెడ్డి మోహన్‌రెడ్డి తండ్రి చంద్రారెడ్డి గ్రా మేడిపల్లి	239 రెండి స్వామి	257 కువ్వెరెడ్డి స్వామి, యాదిరెడ్డి	430 ప్రభుత్వ భూమి	బోగు చెన్నయ్య చంద్రయ్య	-	-	-
83	259/అ	పట్టా	మెట్ట	0.32 1/2	రెండి విజయేందర్‌రెడ్డి తండ్రి జంగారెడ్డి, డి. రాణి భర్త విజయేందర్ రెడ్డి గ్రా మేడిపల్లి	బి ఎల్లయ్య	కువ్వెరెడ్డి నారాయణ రెడ్డి	ఓరుగంటి కొండయ్య	బోగు ఎల్లయ్య మల్లయ్య పోచమ్మ	నిమ్మ-2	1 బోర్‌వెల్	-
84	259/అ-1	పట్టా	మెట్ట	0.34 1/2	రెండి తిరుపతిరెడ్డి తండ్రి జంగారెడ్డి గ్రా మేడిపల్లి	బి ఎల్లయ్య	కువ్వెరెడ్డి నారాయణ రెడ్డి	ఓరుగంటి కొండయ్య	బోగు ఎల్లయ్య మల్లయ్య పోచమ్మ	నిమ్మ-2	1 బోర్‌వెల్	-
85	259/అ-2	పట్టా	మెట్ట	0.34	రెండి వెంకటరెడ్డి తండ్రి జంగారెడ్డి గ్రా మేడిపల్లి	బి ఎల్లయ్య	కువ్వెరెడ్డి నారాయణ రెడ్డి	ఓరుగంటి కొండయ్య	బోగు ఎల్లయ్య మల్లయ్య పోచమ్మ	కొబ్బరి-2	1 బోర్‌వెల్	-
86	259/ఆ	పట్టా	మెట్ట	1.22	రెండి విజయేందర్‌రెడ్డి తండ్రి జంగారెడ్డి, రెండి రాణి భర్త విజయేందర్ రెడ్డి గ్రా మేడిపల్లి	బి ఎల్లయ్య	కువ్వెరెడ్డి నారాయణ రెడ్డి	ఓరుగంటి కొండయ్య	బోగు ఎల్లయ్య మల్లయ్య పోచమ్మ	-	-	-
87	259/ఇ	పట్టా	మెట్ట	1.21	రెండి తిరుపతి రెడ్డి తండ్రి జంగారెడ్డి గ్రా మేడిపల్లి	బి ఎల్లయ్య	కువ్వెరెడ్డి నారాయణ రెడ్డి	ఓరుగంటి కొండయ్య	బోగు ఎల్లయ్య మల్లయ్య పోచమ్మ	-	-	-
88	259/ఇ-1	పట్టా	మెట్ట	2.04	కాస పెద్దయ్య తండ్రి వాగయ్య గ్రా మేడిపల్లి	ముత్యాల చంద్ర రెడ్డి	రెండి వెంకట్ రెడ్డి	ఓరుగంటి కొండయ్య	రెండి వెంకట్ రెడ్డి	కొబ్బరి-8 తుమ్మ-2	2 బోర్‌వెల్ ఆర్.సి.సి	45 చ.గ
89	259/ఈ	పట్టా	మెట్ట	2.23	రెండి వెంకట్ రెడ్డి తండ్రి జంగారెడ్డి గ్రా మేడిపల్లి	బి ఎల్లయ్య	కువ్వెరెడ్డి నారాయణ రెడ్డి	ఓరుగంటి కొండయ్య	బోగు ఎల్లయ్య మల్లయ్య పోచమ్మ	టేకు-20	1 బోర్‌వెల్ ఎ.సి.సి.	100 చ.గ
90	260/అ	పట్టా	మెట్ట	0.37	విజయేందర్‌రెడ్డి తండ్రి జంగారెడ్డి గ్రా మేడిపల్లి	బి ఎల్లయ్య	కువ్వెరెడ్డి నారాయణ రెడ్డి	ఓరుగంటి కొండయ్య	బోగు ఎల్లయ్య మల్లయ్య పోచమ్మ	-	-	-
91	260/అ-1	పట్టా	మెట్ట	0.37	రెండి తిరుపతి రెడ్డి తండ్రి జంగారెడ్డి గ్రా మేడిపల్లి	బి ఎల్లయ్య	కువ్వెరెడ్డి నారాయణ రెడ్డి	ఓరుగంటి కొండయ్య	బోగు ఎల్లయ్య మల్లయ్య పోచమ్మ	-	-	-
92	260/అ-2	పట్టా	మెట్ట	0.36	రెండి తిరుపతి రెడ్డి తండ్రి జంగారెడ్డి గ్రా మేడిపల్లి	బి ఎల్లయ్య	కువ్వెరెడ్డి నారాయణ రెడ్డి	ఓరుగంటి కొండయ్య	బోగు ఎల్లయ్య మల్లయ్య పోచమ్మ	-	-	-
93	260/ఆ	పట్టా	మెట్ట	1.27	రెండి విజయేందర్‌రెడ్డి తండ్రి జంగారెడ్డి గ్రా మేడిపల్లి	బి ఎల్లయ్య	కువ్వెరెడ్డి నారాయణ రెడ్డి	ఓరుగంటి కొండయ్య	బోగు ఎల్లయ్య మల్లయ్య పోచమ్మ	-	-	-
94	260/ఇ	పట్టా	మెట్ట	1.28	రెండి తిరుపతి రెడ్డి తండ్రి జంగారెడ్డి గ్రా మేడిపల్లి	బి ఎల్లయ్య	కువ్వెరెడ్డి నారాయణ రెడ్డి	ఓరుగంటి కొండయ్య	బోగు ఎల్లయ్య మల్లయ్య పోచమ్మ	-	-	-
95	260/ఇ-1	పట్టా	మెట్ట	2.04	కాస పెద్దయ్య తండ్రి వాగయ్య గ్రా మేడిపల్లి	ముత్యాల చంద్ర రెడ్డి	రెండి వెంకట్ రెడ్డి	ఓరుగంటి కొండయ్య	రెండి వెంకట్ రెడ్డి	-	1 బోర్‌వెల్	-
96	260/ఈ	పట్టా	మెట్ట	2.30	రెండి వెంకట్ రెడ్డి తండ్రి జంగారెడ్డి గ్రా మేడిపల్లి	బి ఎల్లయ్య	కువ్వెరెడ్డి నారాయణ రెడ్డి	ఓరుగంటి కొండయ్య	బోగు ఎల్లయ్య మల్లయ్య పోచమ్మ	-	-	-
97	261/అ	పట్టా	మెట్ట	1.34	జోగు జోగయ్య తండ్రి రామయ్య గ్రా మేడిపల్లి	261, 31 వాగు	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
98	261/ఆ	పట్టా	మెట్ట	1.33	జోగు దుర్గయ్య తండ్రి రామయ్య గ్రా మేడిపల్లి	261, 31 వాగు	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
99	261/ఇ	పట్టా	మెట్ట	1.34	జోగు ఎల్లయ్య తండ్రి రామయ్య గ్రా మేడిపల్లి	261, 31 వాగు	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
100	261/ఈ	పట్టా	మెట్ట	1.33	జోగు వెంకటమ్మ భర్త పోచయ్య గ్రా మేడిపల్లి	261, 31 వాగు	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
101	261/ఉ	పట్టా	మెట్ట	0.25	జోగు చంద్రయ్య తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	261, 31 వాగు	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	చింత-1	-	-
102	261/ఊ	పట్టా	మెట్ట	0.25	జోగు బలరాం తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	261, 31 వాగు	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
103	261/ఋ	పట్టా	మెట్ట	0.25	జోగు చెన్నయ్య తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	261, 31 వాగు	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
104	261/ౠ	పట్టా	మెట్ట	0.37	బుక్క చెన్నయ్య, బుక్క చెన్నయ్య, జోగు రాములు యాదయ్య సత్తయ్య,జంగయ్య గ్రా మేడిపల్లి	261, 31 వాగు	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
105	261/ఌ	పట్టా	మెట్ట	0.37	బుక్క కిష్టయ్య తండ్రి జోగయ్య గ్రా మేడిపల్లి	261, 31 వాగు	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
106	261/ఊ	పట్టా	మెట్ట	0.37	బోగు చెంద్రయ్య తండ్రి వెంకయ్య గ్రా మేడిపల్లి	261, 31 వాగు	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	మామిడి20	1 బోర్‌వెల్	-
107	261/ఎ	పట్టా	మెట్ట	0.36	బోగు బాలయ్య తండ్రి వెంకయ్య గ్రా మేడిపల్లి	261, 31 వాగు	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
108	261/ఏ	పట్టా	మెట్ట	0.36	బుక్క పుష్పమ్మ భర్త జంగయ్య గ్రా మేడిపల్లి	261, 31 వాగు	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
109	261/ఐ	పట్టా	మెట్ట	0.37	బుక్క మల్లయ్య తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	261, 31 వాగు	254, 255, 256.	జంగారెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
110	262/అ	పట్టా	మెట్ట	0.35	బోగు జోగయ్య తండ్రి రామయ్య గ్రా మేడిపల్లి	263 జోగు స్వామి	254 జోగు స్వామి	260 రెండి తిరుపతిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
111	262/ఆ	పట్టా	మెట్ట	0.35	బోగు దుర్గయ్య తండ్రి రామయ్య గ్రా మేడిపల్లి	263 జోగు స్వామి	254 జోగు స్వామి	260 రెండి తిరుపతిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
112	262/ఇ	పట్టా	మెట్ట	0.35	బోగు ఎల్లయ్య తండ్రి రామయ్య గ్రా మేడిపల్లి	263 జోగు స్వామి	254 జోగు స్వామి	260 రెండి తిరుపతిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
113	262/ఈ	పట్టా	మెట్ట	0.35	బోగు వెంకటమ్మ భర్త పోచయ్య గ్రా మేడిపల్లి	263 జోగు స్వామి	254 జోగు స్వామి	260 రెండి తిరుపతిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
114	262/ఉ	పట్టా	మెట్ట	0.12	బోగు చంద్రయ్య తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	263 జోగు స్వామి	254 జోగు స్వామి	260 రెండి తిరుపతిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
115	262/ఊ	పట్టా	మెట్ట	0.12	బోగు బలరాం తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	263 జోగు స్వామి	254 జోగు స్వామి	260 రెండి తిరుపతిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
116	262/ఋ	పట్టా	మెట్ట	0.12	బోగు చెన్నయ్య తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	263 జోగు స్వామి	254 జోగు స్వామి	260 రెండి తిరుపతిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
117	262/ౠ	పట్టా	మెట్ట	0.18	బుక్క చెన్నయ్య తండ్రి జంగయ్య గ్రా మేడిపల్లి	263 జోగు స్వామి	254 జోగు స్వామి	260 రెండి తిరుపతిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
118	262/ఌ	పట్టా	మెట్ట	0.18	బోగు కిష్టమ్మ భర్త జంగయ్య గ్రా మేడిపల్లి	263 జోగు స్వామి	254 జోగు స్వామి	260 రెండి తిరుపతిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
119	262/ౡ	పట్టా	మెట్ట	0.18	బోగు చంద్రయ్య తండ్రి వెంకయ్య గ్రా మేడిపల్లి	263 జోగు స్వామి	254 జోగు స్వామి	260 రెండి తిరుపతిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
120	262/ఎ	పట్టా	మెట్ట	0.18	బుక్క బాలయ్య తండ్రి వెంకయ్య గ్రా మేడిపల్లి	263 జోగు స్వామి	254 జోగు స్వామి	260 రెండి తిరుపతిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
121	262/ఏ	పట్టా	మెట్ట	0.18	బుక్క పుష్పమ్మ భర్త జంగయ్య గ్రా మేడిపల్లి	263 జోగు స్వామి	254 జోగు స్వామి	260 రెండి తిరుపతిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
122	262/ఐ	పట్టా	మెట్ట	0.17	బుక్క మల్లయ్య తండ్రి పాయప్ప గ్రా మేడిపల్లి	263 జోగు స్వామి	254 జోగు స్వామి	260 రెండి తిరుపతిరెడ్డి	రోడ్ మేడిపల్లి నుండి చెరికొండ	-	-	-
123	272/అ	పట్టా	మెట్ట	1.31	పెద్ద వెంకటరెడ్డి తండ్రి సత్యనారాయణ రావు గ్రా మేడిపల్లి	[illegible]	273	బోడ	263 బుక్క చెన్నయ్య	-	-	-
124	272/ఆ	పట్టా	మెట్ట	4.00	బొగ్గుల పాపిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి గ్రా మేడిపల్లి	[illegible]	273	బోడ	263 బుక్క చెన్నయ్య	కొబ్బరి-1 జామ-2 మామిడి-20	2 బోర్‌వెల్	-
125	272/ఇ	పట్టా	మెట్ట	4.00	బొగ్గుల కొండారెడ్డి తండ్రి వెంకటరెడ్డి గ్రా మేడిపల్లి	[illegible]	273	బోడ	263 బుక్క చెన్నయ్య	కొబ్బరి-1 జామ-2 మామిడి-20	2 బోర్‌వెల్	-
126	273/అ	పట్టా	మెట్ట	2.10	ముత్యాల క్రిష్ణారెడ్డి తండ్రి చంద్రారెడ్డి గ్రా మేడిపల్లి	పాటి రెడ్డి	జంగారెడ్డి	రోడ్	263 శ్రీనివాస్ రావు	మామిడి తోట	1 బోర్‌వెల్	-
127	273/ఆ	పట్టా	మెట్ట	2.10	ముత్యాల మహిపాల్‌రెడ్డి తండ్రి చంద్రారెడ్డి గ్రా మేడిపల్లి	పాటి రెడ్డి	జంగారెడ్డి	రోడ్	263 శ్రీనివాస్ రావు	మామిడి తోట	1 బోర్‌వెల్	-
128	273/ఇ	పట్టా	మెట్ట	6.32	ముత్యాల జంగారెడ్డి తండ్రి పిరారెడ్డి గ్రా మేడిపల్లి	పాటి రెడ్డి	జంగారెడ్డి	రోడ్	263 శ్రీనివాస్ రావు	మామిడి తోట	1 బోర్‌వెల్	-
129	273/ఈ	పట్టా	మెట్ట	2.11	మధుసూదన్‌రెడ్డి తండ్రి చంద్రారెడ్డి గ్రా మేడిపల్లి	పాటి రెడ్డి	జంగారెడ్డి	రోడ్	263 శ్రీనివాస్ రావు	మామిడి తోట	1 బోర్‌వెల్	-
130	274/అ	పట్టా	మెట్ట	4.07	ఓరుగంటి కొండయ్య తండ్రి చంద్రయ్య గ్రా మేడిపల్లి	[illegible]	యాదయ్య	రోడ్	1. పెద్దయ్య	తాటిచెట్లు-20	2 బోర్‌వెల్	-
131	274/ఆ	పట్టా	మెట్ట	7.21	వల్లాల యాదమ్మ భర్త శివరాములు గ్రా మేడిపల్లి	[illegible]	వెంకట్ రెడ్డి	రోడ్	1. పెద్దయ్య	సిమ్మచెట్లు-4	2 బోర్‌వెల్	-
132	274/ఇ	పట్టా	మెట్ట	2.20	బుస్సు వెంకటరెడ్డి తండ్రి మల్లారెడ్డి గ్రా మేడిపల్లి	[illegible]	కువ్వెరి బాలయ్య	రోడ్	కువ్వెరి యాదవ రెడ్డి	-	2 బోర్‌వెల్	-
133	274/ఈ	పట్టా	మెట్ట	2.20	బుస్సు నర్సిరెడ్డి తండ్రి మల్లారెడ్డి గ్రా మేడిపల్లి	273	కువ్వెరి బాలయ్య	రోడ్	కువ్వెరి యాదవ రెడ్డి	-	ఎస్.సి. టీనూరు షెడ్	160 చ.గ
134	280	పట్టా	మెట్ట	3.00	మోరుగు సిద్దిరామయ్య తండ్రి దర్గయ్య గ్రా మేడిపల్లి	284, 281	131, 278	129	279	-	-	-
135	280	పట్టా	మెట్ట	6.20	పోరెడ్డి తండ్రి వెంకటరెడ్డి, యస్. సీతమూర్తి, హిమాద్రి వెంకట రమణ, రావ్. అరుణకుమార్ గ్రా మేడిపల్లి	284, 281	131, 278	129	279	మామిడి-200 చింత-2	2 బోర్‌వెల్	-
136	280	పట్టా	మెట్ట	6.20	ఆర్రెడ్డి రాములు తండ్రి వీరయ్య గ్రా మేడిపల్లి	284, 281	131, 278	129	279	-	-	-
137	280	పట్టా	మెట్ట	0.10	వెంకటరంగా రావు తండ్రి సత్యనారాయణ గ్రా మేడిపల్లి	284, 281	131, 278	129	279	-	-	-
138	284/అ	పట్టా	మెట్ట	1.00	టి. రఘుపతి తండ్రి రామకిష్టారెడ్డి గ్రా మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
139	284/అ-1	పట్టా	మెట్ట	1.00	టి. పద్మలత భర్త రఘుపతి గ్రా మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
140	284/ఆ	పట్టా	మెట్ట	1.00	జక్కర్ల కళమ్మ భర్త జంగయ్య గ్రా మేడిపల్లి	285	280	286, 128	283, 281	మామిడి-2	-	-
141	284/ఇ	పట్టా	మెట్ట	1.00	జక్కర్ల కళమ్మ భర్త జంగయ్య గ్రా మేడిపల్లి	285	280	286, 128	283, 281	తాటి-10	-	-
142	284/ఈ	పట్టా	మెట్ట	1.00	జక్కర్ల కళమ్మ భర్త జంగయ్య గ్రా మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
143	284/ఉ	పట్టా	మెట్ట	1.00	వెంకటరంగా రావు తండ్రి సత్యనారాయణ గ్రా మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
144	284/ఉ	పట్టా	మెట్ట	0.02	వెంకటరంగా రావు తండ్రి సత్యనారాయణ గ్రా మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
145	284/ఊ	పట్టా	మెట్ట	1.20	జక్కర్ల కళమ్మ భర్త జంగయ్య గ్రా మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
146	284/ఊ	పట్టా	మెట్ట	2.30	మేరుగు నర్సమ్మ భర్త లక్ష్మయ్య గ్రా మేడిపల్లి	285	280	286, 128	283, 281	జామచెట్లు-8	1 బోర్‌వెల్	-
147	284/ఋ	పట్టా	మెట్ట	1.00	మేరుగు లక్ష్మయ్య తండ్రి రాములు గ్రా మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
148	284/ౠ	పట్టా	మెట్ట	2.00	వంగూరి క్రిష్ణ తండ్రి బాలయ్య గ్రా మేడిపల్లి	285	280	286, 128	283, 281	-	-	-
149	288/అ	పట్టా	మెట్ట	0.09	ఎడుకలి బుచ్చయ్య తండ్రి రాంచంద్రయ్య గ్రా మేడిపల్లి	293, 291	126, 127	297, 124	287	-	-	-
150	288/ఆ	పట్టా	మెట్ట	1.12	ఎడుకలి నర్సింహ తండ్రి సోమయ్య గ్రా మేడిపల్లి	293, 291	126, 127	297, 124	287	-	-	-
151	288/అ-1	పట్టా	మెట్ట	0.26	ఎడుకలి జంగమ్మ భర్త నర్సయ్య గ్రా మేడిపల్లి	293, 291	126, 127	297, 124	287	-	-	-
152	297	పట్టా	మెట్ట	1.22	జెబివాన్ రావు తండ్రి వరలక్ష రావు గ్రా మేడిపల్లి	దర్గా భూమి	124	310	288	-	-	-
153	310/అ	పట్టా	మెట్ట	6.35	జెబివాన్ రావు తండ్రి వరలక్ష రావు గ్రా మేడిపల్లి	313	124, 121	121, 119	దర్గా భూములు	-	-	-
154	310/అ/1	పట్టా	మెట్ట	1.12	ఉప్పల ప్రభాకర్ గ్రా మేడిపల్లి	313	124, 121	121, 119	దర్గా భూములు	-	పైప్ లైన్	1-12
155	310/ఆ	పట్టా	మెట్ట	0.08	ముత్యాల జయమ్మ భర్త జంగారెడ్డి గ్రా మేడిపల్లి	313	124, 121	121, 119	దర్గా భూములు	-	పైప్ లైన్	0-08
156	310/ఇ	పట్టా	మెట్ట	0.20	వడల సాయిరెడ్డి తండ్రి రామిరెడ్డి గ్రా మేడిపల్లి	313	124, 121	121, 119	దర్గా భూములు	-	పైప్ లైన్	0-20
157	408/అ	పట్టా	మెట్ట	0.21	యం.డి. మహిద్ అలీ తండ్రి ... చెంచులకు మెహర్, చంద్రలోక్ గ్రా మేడిపల్లి	దర్గా భూమి	428, 429	428	430	కొబ్బరి-1	1 బోర్‌వెల్	-
158	408/ఆ	పట్టా	మెట్ట	2.00	గుండెపల్లి ప్రవీణ్‌రెడ్డి గ్రా మేడిపల్లి	దర్గా భూమి	428, 429	428	430	కొబ్బరి-2	1 బోర్‌వెల్	-
159	408/అ-1	పట్టా	మెట్ట	1.00	గుండెపల్లి ప్రవీణ్‌రెడ్డి కొడుకు తండ్రి వెంకయ్య గ్రా మేడిపల్లి	దర్గా భూమి	428, 429	428	430	కొబ్బరి-1	1 బోర్‌వెల్	-
160	428/అ	పట్టా	మెట్ట	1.01	మోగిలిమోని మల్లేష్ తండ్రి పాపయ్య హిద బషీ గ్రా మేడిపల్లి	408	283	427, 286	429	-	-	-
161	428/అ-1	పట్టా	మెట్ట	3.20	హిదబాషా గ్రా మేడిపల్లి	408	283	427, 286	429	-	1 బోర్‌వెల్	-
162	428/ఆ	పట్టా	మెట్ట	1.21	మోగిలిమోని అంజమ్మ భర్త ఐయిన్న గ్రా మేడిపల్లి	408	283	427, 286	429	-	1 బోర్‌వెల్	-
163	428/ఇ	పట్టా	మెట్ట	1.20	మోగిలిమోని జంగయ్య తండ్రి మల్లయ్య గ్రా మేడిపల్లి	408	283	427, 286	429	-	1 బోర్‌వెల్	-
164	428/ఈ	పట్టా	మెట్ట	1.20	మోగిలిమోని రామచంద్రయ్య తండ్రి మల్లయ్య గ్రా మేడిపల్లి	408	283	427, 286	429	-	1 బోర్‌వెల్	-

మొత్తం 245.36

భూసేకరణలో పారదర్శకం న్యాయబద్దమైన నష్టపరిహారం రిహాబిలిటేషన్ మరియు రీసెటిల్‌మెంట్ చట్టం 2013 (కేంద్రప్రభుత్వ చట్టం 30/2013)లోని సెక్షన్11(1) క్రింద మరియు సవరించిన న్యాయ బద్దమైన నష్టపరిహారం మరియు భూసేకరణలో పారదర్శకం, రిహాబిలిటేషన్ మరియు రీసెటిల్‌మెంట్ (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం. 21/2017) ప్రకారం ఆసక్తి గల వ్యక్తులందరికీ తెలియ చేయడమైనది.

సేకరణ భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యాలయములో అందుబాటులో ఉండును. ఆసక్తి గల వ్యక్తులెవరైనను ప్రభుత్వ పనిదినములలో మరియు పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ ప్రభుత్వము/కలెక్టర్, రంగారెడ్డి జిల్లాగారు చట్టంలో సెక్షన్ 12 ప్రకారం కల్పించిన మరియు పేర్కొన్నట్లుగా వారి పనిని నిర్వహించుటకు అవసరమైన అన్ని ఇతర పనులు అనగా భూమి సర్వే భూమి పరిశీలన కొరకు భూమి పొరలను త్రవ్వుటకు మరియు సంబంధిత పనులు చేయుటకు కావలసిన అన్ని చర్యలు నిర్వహించుటకు భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి ఇబ్రహీంపట్నం డివిజన్, రంగారెడ్డి జిల్లా గారిని నియమించినారు.

చట్టం యొక్క సెక్షన్ 11(4) క్రింద కలెక్టరు గారి ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి సదరు స్థలములో ఏ వ్యక్తి కూడా భూమి యొక్క ఏవేని లావాదేవీలు అనగా అమ్మకం/కొనుగోలు/లేదా ఏవేని తాకట్టు రుణభారాలను చేయరాదు.

భూసేకరణ సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి, ఇబ్రహీంపట్నం డివిజన్, రంగారెడ్డి జిల్లా ముందు చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద పేర్కొన్నట్లుగా ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 60 (అరవై రోజులు)లోపు ఆసక్తిగల వ్యక్తులు దాఖలు చేసుకోవచ్చును.

తహసిల్దారు, యాచారం మండలం, రంగారెడ్డి జిల్లా. | భూసేకరణ అధికారి/ రెవెన్యూ డివిజనల్ అధికారి ఇబ్రహీంపట్నం డివిజన్, రంగారెడ్డి | జాయింట్ కలెక్టర్ రంగారెడ్డి | జిల్లా కలెక్టర్ రంగారెడ్డి

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

● రజకులకు సూచించిన మంత్రి ఈటల

మన తెలంగాణ/హైదరాబాద్ /హిమాయత్‌నగర్ : కులవృత్తులను కొన సాగించేందుకు బ్యాంకులతో సంబంధం లేకుండా లబ్ధిదారులకు రుణాలు, పరికరాలను అందజేసే కార్యక్రమం మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. ఈ రుణ పరికరాలను సంబంధిత వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర రజకుల అభివృద్ధికై వాషింగ్ యంత్రాల ప్రదర్శన, అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పాత పద్ధతులలోనే కుల వృత్తులను కొనసాగిస్తున్న వారికి అధునాతన పరికరాలు అందజేసి వృత్తిలో అధిక ఆదాయం చేకూర్చాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభిస్తుందన్నారు. ఈ సదస్సుకు వచ్చిన రజక సోదరులందరూ ఆయా పరికరాల పనితీరుపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర బిసి అభివృద్ధి శాఖ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా బిసిలకు 119 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదన్నారు. దుస్తులను శుభ్రం చేసేందుకు అధునాతన వాషింగ్ మిషన్లను అందజేసేందుకు సిఎం కెసిఆర్ ఈ బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించి రూ.250 కోట్ల నిధులను కేటాయించారని తెలిపారు. బిసి కమిషన్ చైర్మన్ బిఎస్ రాములు మాట్లాడుతూ బిసిలు ఏ రంగంలో ఎదగాలనుకుంటే ఆ రంగంలో చేయూతనిచ్చేందుకు బిసి కమిషన్, బిసి అభివృద్ధి శాఖ, ఎంబిసి తగు తోడ్పాటు అందిస్తాయన్నారు. బిసి కమిషన్ సభ్యులు వకుళా భరణం కృష్ణ మోహన్, అంజనేయగౌడ్, ప్రభుత్వ గౌరవ సలహాదారు రామలక్ష్మణ్, బిసి అభివృద్ధి శాఖ కమిషనర్ జెడి అరుణ, కార్పొరేషన్ ఎండి మల్లయ్యభట్, రజక కుల కోఆపరేటివ్ సోసైటీస్ ఫెడరేషన్ ఎండిఎం చంద్రశేఖర్, రజక సంఘాల అధ్యక్షులు, 31జిల్లాల అధ్యక్షులు రజక సభ్యులు పాల్గొన్నారు.

చేవేళ్లలో విద్యార్థి కిడ్నాప్ కలకలం..!



మన తెలంగాణ/చేవెళ్ల: రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో సోమవారం విద్యార్థి కిడ్నాప్ కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కందవాడ గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామం మల్లారెడ్డిగూడకు చెందిన పడమటి ఉదయ్‌కుమార్(18) మండల కేంద్రంలోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 28న కళాశాలకు వెళ్లిన ఉదయ్‌కుమార్ తిరిగి ఇంటికి వచ్చాడు. సాయంత్రం 5 గంటల సమయంలో బంధువుల ఇంటికి వెళ్తున్నానని తాత మల్లయ్యకు చెప్పి వెళ్లాడు. నాలుగు రోజులు గడుస్తున్నా ఇంటికి రాకపోవడంతో బంధువుల వద్ద ఆరా తీయగా రాలేదని తెలిసింది. కాగా 31న ఉదయం 8గంటల సమయంలో గుర్తుతెలియని ఫోన్ నంబర్ ద్వారా ఉదయ్‌కుమార్ తండ్రి నర్సింలుకు ఒక మేసేజ్ వచ్చింది. ఆ మెసేజ్‌లో సాయంత్రం 5 గంటల లోపు రూ.5లక్షలు తీసుకొనిరావాలని.. లేకుంటే నీ కొడుకును చంపుతామని ఉందని తెలిపారు. ఇదే విషయమై ఉదయ్‌కుమార్ తండ్రి నర్సింలు వెంటనే చేవెళ్ల పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. తండ్రి ఫిర్యాదు మేరకు కిడ్నాప్ కేసు నమోదు చేసుకున్నట్లు చేవెళ్ల ఎస్సై ఎన్. శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. ఇదే కేసు విషయమై పోలీసులు పలు ఆధారాలను సేకరిస్తున్నారని, పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

తాగునీటి పథకాలకు ప్రథమ ప్రాధాన్యత

మన తెలంగాణ/హైదరాబాద్: జాతీయ జల విధానంలో తాగునీటి పథకాలకే ప్రథమ ప్రాధాన్యత ఉందని సాగునీటి శాఖ మంత్రి టి.హరీశ్‌రావు అన్నారు. జలాశయాల్లో కనీస నీటిమట్టాలను నిర్ధారించాలని, సాగునీటి అధికారులను ఆయన ఆదేశించారు. 2017 డిసెంబరు నాటికి నీరిచ్చే లక్ష్యంతో మిషన్ భగీరథకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. దీనికి తగ్గట్లుగా సాగునీటి ప్రాజెక్టుల్లో కనీస నీటిమట్టాలను పాటించాల్సి ఉందని మంత్రి ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎల్లంపల్లి, మిడ్ మానేరు జలాశయాలు బ్యాలెన్సింగ్ జలాశయాలు కాబట్టి, గోదావరి నీటిని ఈ జలాశయాల్లో నింపగలిగితే హైదరాబాద్‌తో పాటు మిషన్ భగీరథ ద్వారా వందలాది గ్రామాలకు తాగునీటి సమస్య శాశ్వతంగా తీరుతుందన్నారు. హైదరాబాద్ మెట్రోవాటర్ సప్లయి బోర్డు, మిషన్ భగీరథ, పట్టణ తాగునీటి సరఫరా, ఇరిగేషన్ అధికారులతో మంత్రి సోమవారం జలసౌధలో సమీక్షించారు. నాగార్జునసాగర్, సింగూరు, గండిపేట, హిమాయత్‌సాగర్ జలాశయాల్లోకి నీరు తగినంతగా రాకపోవడంతో గత మూడేళ్లుగా హైదరాబాద్ తాగునీటి సరఫరా సంక్లిష్టంగా మారిందని అధికారులు మంత్రికి వివరించారు. గతేడాది ఎల్లంపల్లిని నింపడంతో సాఫీగా నడిచిందన్నారు. మొదటిదశలో ఎల్లంపల్లి నుంచి 10 టిఎంసిల నీటిని తరలించడానికి పనులు పూర్తయ్యాయన్నారు.

తెలంగాణ పథకాలు భేష్



మన తెలంగాణ/హైదరాబాద్ సిటీ బ్యూరో : రాష్ట్రంలో యాదవుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలను ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ యాదవ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రశంసించింది. అంతర్జాతీయ యాదవ ఛాంబర్స్ ప్రతినిధి బృందం సోమవారం నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఆయన సతీమణి శ్రీదేవిలను వారి నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల పురోగతికి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టి, అమలు చేస్తోందన్నారు. ప్రధానంగా యాదవుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని వారు అన్నారు. మేయర్ దంపతులను కలిసిన వారిలో ఇంటర్నేషనల్ యాదవ ఫెడరేషన్ ఛాంబర్స్‌కు చెందిన అరుణ గిరియాదవ్, పిచాయ్ యాదవ్, శశి యాదవ్, జితేందర్ యాదవ్, రామచందర్ యాదవ్, ముత్తుకుమార్ ఉన్నారు.

పాటలు, ఇంటర్వెల్ లేని సినిమా!

మన దేశంలో సినిమా అంటే ఒక విందు భోజనంలా ఉంటుంది. మనకు సినిమా అంటే పూర్తి వినోదం. ఆ వినోదం కోసం మనం అన్నీ మరచి సినిమా చూసి ఆనందపడుతుంటాం. కానీ ఈ వినోదంలో కూడా కాస్త విరామం కావాలి. అందుకే గంట సినిమా అయ్యాక ఇంటర్వెల్ బ్రేక్ ఇస్తారు. ఇక మన సినిమాల్లో ముఖ్యమైనవి పాటలు. కొంతమంది ఈ పాటల కోసమే సినిమాలకు వస్తుంటారు. అయితే పాటలు లేని, విరామం లేని సినిమా ఉంటుందా... అలా తీయడం అసలు వీలుపడుతుందా? కానీ తమిళ్ యంగ్ స్టార్ శింబు నెక్స్ట్ మూవీలో పాటలు లేకుండా విరామం లేకుండా సినిమా ఉండ బోతుందట. ఇదే విషయాన్ని ట్విట్టర్ ద్వారా తెలియజేస్తూ... ''నా నెక్స్ట్ మూవీలో పాటలు ఉండవు. ఇంటర్వెల్ కూడా ఉండదు. సినిమాకు వచ్చే ముందే అన్నీ చూసుకొని రండి. తినాలి అనుకున్నా... ఏదైనా తాగాలి అనుకున్నా అన్నీ సినిమా మొదలుకాకముందే చూసుకోండి''అని చెబుతున్నాడు శింబు. ఈ సినిమాకు యువన్ శంకర్ రాజా సంగీతాన్ని అందిస్తున్నాడు. ఇలాంటి సినిమాకు తాను మొదటి సారి సంగీతాన్ని అందిస్తున్నానని చెప్పాడు యువన్ శంకర్. ఈ చిత్రాన్ని సెప్టెంబర్‌లో విడుదల చేయ డానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.


శింబు

చిరు హీరోయిన్లపై తర్జనభర్జనలు


చిరంజీవి

చిరంజీవి హీరోగా వస్తున్న 'ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి' స్క్రిప్ట్ వర్క్ అయ్యిందిలే అనుకుంటే ఇప్పుడు ఈ మెగా ప్రాజెక్ట్‌కు ఓ సమస్య వచ్చింది. ఈ సినిమాలో చిరు పక్కన హీరోయిన్‌గా ఎవరు నటిస్తే బాగుంటుందని ఫిల్మ్‌మేకర్స్ తర్జనభర్జన పడుతున్నారు. ఈ సినిమాకు ముగ్గురు హీరోయిన్లు కావలసి ఉంటుంది. అందులో ఇద్దరి కోసం సౌత్ స్టార్ హీరోయిన్ నయనతార, బాలీవుడ్ బ్యూటీ క్వీన్ ఐశ్వర్యారాయ్‌ను అడిగినట్లు తెలిసింది. కాకపోతే వాళ్లు ఈ సినిమా చేస్తారా లేదా అనేది ఖచ్చితంగా తెలియదు. ఇద్దరు హీరోయిన్లు బాగా పేరున్న వారు కాబట్టి వాళ్లు పారితోషికాన్ని కూడా బాగానే అడుగుతున్నారట. ఇప్పుడు ఫిల్మ్‌మేకర్స్, ఈ హీరోయిన్లకు మధ్య చర్చలు జరుగుతున్నాయట. ఐశ్వర్యారాయ్ అయితే ఏకంగా 9 కోట్లు అడుగుతోందని టాక్. అయిగే నయన్ కూడా 5 కోట్లకు తక్కువైతే చేయనందట. అందుకే ఇప్పుడు ఏ నిర్ణయం తీసుకోవాలో చిత్ర నిర్మాత రామ్‌చరణ్ అండ్ టీమ్‌కు అర్థం కావట్లేదని అంటున్నారు. ఈ హిస్టారికల్ డ్రామాను సురేందర్ రెడ్డి డైరెక్ట్ చేయనుండగా... కొణిదెల ప్రొడక్షన్ బ్యానర్‌పై రామ్‌చరణ్ నిర్మించనున్నాడు. ఈ సినిమాకు సహ నిర్మాతగా లైకా ప్రొడక్షన్ ఉండబోతుంది. ఈ చిత్రాన్ని తమిళ్, హిందీలో కూడా విడుదల చేయబోతున్నారు. ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి షూటింగ్‌ను దేశ స్వాతంత్య్ర దినోత్సవం రోజున కానీ చిరంజీవి పుట్టినరోజైన ఆగస్టు 22న కానీ ప్రారంభించవచ్చని సమాచారం.

యాక్షన్ ప్రధానంగా సాగే హైటెక్ మూవీ


ప్రభాస్


మూడు నెలల కిందట రిలీజైన 'సాహో' టీజర్ ముగింపులో వచ్చే దృశ్యాలు చూస్తే ఇదో సైంటిఫిక్ థ్రిల్లర్‌లాగా అనిపించింది. ప్రభాస్ ఇందులో సూపర్‌మ్యాన్ తరహా పాత్రేమైనా చేస్తున్నాడేమో అన్న సందేహాలు కలిగాయి. అయితే అలాంటివేమీ ఊహించుకోవద్దని అంటున్నాడు ప్రభాస్. 'సాహో' సైంటిఫిక్ థ్రిల్లర్ కాదని ఈ స్టార్ హీరో స్పష్టంచేశాడు. ''బాహుబలి సినిమాతో పోలిస్తే 'సాహో' పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఈ సినిమా వర్తమానంలో నడుస్తుంది. అయితే టీజర్ చూసి చాలా మంది ఇది సైంటిఫిక్ థ్రిల్లర్ అని అనుకుంటున్నారు. అది వాస్తవం కాదు. ఇది యాక్షన్ ప్రధానంగా సాగే హైటెక్ మూవీ. ఇందులోని యాక్షన్ ఘట్టాల్ని హాలీవుడ్ కొరియోగ్రాఫర్లు డిజైన్ చేస్తున్నారు. యాక్షన్ ద్వారా సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాలని చూస్తున్నాం. సుజిత్ చక్కటి స్క్రిప్ట్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. 'బాహుబలి' తర్వాత అదే స్థాయిలో ఎక్కడైనా రిలీజ్ చేయగలిగే యూనివర్సల్ సినిమా కోసం చూశాం. 'సాహో' అలాంటి సినిమానే. ఇది మరో మోడర్న్‌గా ఉంటుందని అనను. కానీ సినిమాను చాలా స్టైలిష్‌గా... ఈ తరం ప్రేక్షకులు మెచ్చేలా తీర్చిదిద్దుతాం''అని ప్రభాస్ చెప్పాడు. 'సాహో' సినిమాను యూరప్, దుబాయ్, అబుదాబి, ముంబయ్, హైదరాబాద్ ప్రాంతాల్లో చిత్రీకరించనున్నట్లు ప్రభాస్ తెలిపాడు. ఈ స్టార్ హీరో స్నేహితులైన వంశీ, ప్రమోద్‌లు యువి క్రియేషన్స్ బ్యానర్ మీద 'సాహో'ను నిర్మిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ భాషల్లో తెరకెక్కుతోంది. మలయాళంలోకి కూడా ఈ సినిమా అనువాదం కానుంది.

యాడ్ ఫిలింమేకర్‌గా నాగచైతన్య



నేడు హీరోలు సినిమాల్లో డిఫరెంట్ రోల్స్ చేయాలని కోరుకుంటున్నారు. విభిన్నమైన పాత్రల్లో ప్రేక్షకులను అలరించాలని వారు తహతహలాడుతున్నారు. ఈ నేపథ్యంలో 'ప్రేమమ్'లో ఒక స్టూడెంట్‌గా... ఆతర్వాత 'రారండోయ్ వేడుక చూద్దాం'లో కాంట్రాక్టర్ కమ్ సివిల్ ఇంజినీర్‌గా కనిపించిన నాగచైతన్య ఇప్పుడు తన తదుపరి సినిమాలో మరో ప్రొఫెషన్‌లోకి అడుగుపెట్టబోతున్నాడు. గతంలో 'బద్రి'లో పవన్‌కళ్యాణ్, 'మన్మథుడు'లో నాగార్జున యాడ్ ఏజెన్సీ నడుపుతూ యాడ్ ఫిలిం మేకర్లుగా కనిపించారు. ఇప్పుడు అదేవిధంగా నాగచైతన్య కూడా త్వరలో మొదలుకానున్న చందు మొండేటి సినిమాలో ఒక యాడ్ ఫిలింమేకర్‌గా కనిపిస్తాడట. ఈ సినిమా ఒక రొమాంటిక్ కామెడీ కావడంతో... ఇది మన్మథుడు సినిమాకు సీక్వెల్ అనే టాక్ కూడా వినిపిస్తోంది. అయితే మొన్నటివరకు వరుసగా రొమాంటిక్ కామెడీలు చేసిన ఈ యంగ్ హీరో ఇప్పుడు తాజాగా చేస్తున్న 'యుద్ధం శరణం' సినిమాతో మరోసారి యాక్షన్ బాట పట్టాడు. అంతగా తనకు అచ్చిరాని యాక్షన్ జోనర్‌లో ఎటువంటి హిట్ కొడతాడో తెలియాలంటే కాస్త వేచి చూడాల్సిందే.

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా పర్వతనేని కిరణ్


పర్వతనేని కిరణ్‌ను అభినందిస్తున్న చిరంజీవి

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా ప్రముఖ నిర్మాత పర్వతనేని కిరణ్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో నిర్వహించిన ఎన్నికల్లో భాగంగా ప్రొడ్యూసర్స్ సెక్టార్, డిస్ట్రిబ్యూటర్ సెక్టార్, ఎగ్జిబిటర్స్ సెక్టార్, స్టూడియో సెక్టార్‌లకు ఎన్నికలు జరిగాయి. అయితే ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిని ఒక్కోసారి ఒక్కో సెక్టార్ నుంచి ఎన్నుకుంటారు. నిబంధనల ప్రకారం ఈసారి ప్రొడ్యూసర్స్ సెక్టార్‌కు ఆ అవకాశం దక్కింది. ఈ సెక్టార్ నుంచి గెలిచిన 12 మందిలో ఒకరైన పర్వతనేని కిరణ్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఫిల్మ్ ఛాంబర్ ఉపాధ్యక్షులుగా పి.వీరినాయుడు, పి.శ్రీనివాసరావు, కె.బసి రెడ్డి, కార్యదర్శులుగా ఎం.రాందాస్, కె.శివ ప్రసాద రావు, సంయుక్త కార్యదర్శులుగా మోహన్ వడ్లపట్ల, వి.రామకృష్ణ, ఎం.సుధాకర్, జె.మోహన్ రెడ్డి, పి.సాంబ మూర్తి, ఎన్.నాగార్జున, కోశాధికారిగా టి.రామసత్యనారాయణలు ఎన్నికయ్యారు. ప్రొడ్యూసర్ సెక్టార్ ఛైర్మన్‌గా వల్లూరి రమేష్ బాబు, స్టూడియో సెక్టార్ ఛైర్మన్‌గా వై.సుప్రియ, ఎగ్జిబిటర్ సెక్టార్ ఛైర్మన్‌గా జి.వీరనారాయణబాబు, డిస్ట్రిబ్యూటర్ సెక్టార్ ఛైర్మన్‌గా వి.నాగేశ్వరరావులు నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా టి.ప్రసన్నకుమార్, వి.సాగర్, సి.కళ్యాణ్, బెక్కం వేణుగోపాల్, మల్కాపురం శివకుమార్, వి.రామకృష్ణ గౌడ్, నట్టి కుమార్ తదితరులు ఎన్నికయ్యారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా పర్వతనేని కిరణ్ ఎన్నికైన సందర్భంగా ఆయనను మెగాస్టార్ చిరంజీవి పూల బొకేతో సత్కరించారు. చిత్ర పరిశ్రమ మంచి, చెడులపై పూర్తి అవగాహన ఉన్న పి.కిరణ్ వంటి వ్యక్తి ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్ష పదవికి ఎంపికవడం పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడుతుందని చిరంజీవి ఆకాంక్షించారు.

'గ్రీన్‌కార్డ్' కోసం తిప్పలు


రమ్స్, చలపతిరావు, ఎంజెలినా

మాస్టర్ దేవాన్ష్ సమర్పణలో సింహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై శత్రుఘ్న రాయపాటి, స్టెఫానీ, జోసెలిన్ తారాగణంగా రమ్స్ దర్శకత్వంలో శ్రీనివాస్ గుప్తా, మోహన్.ఆర్, నరసింహ, నాగశ్రీనివాసరెడ్డి నిర్మించిన చిత్రం 'గ్రీన్‌కార్డ్'. ఈ చిత్రం అన్ని పనులు పూర్తిచేసుకొని ఈనెల 4న విడుదలకానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ఇదే వేదికపై ఎన్ఆర్ఐ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ లోగోతో పాటు వారి వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు రమ్స్ మాట్లాడుతూ ''90 శాతం సినిమాను అమెరికాలోనే చిత్రీకరించాం. అమెరికాలో లైఫ్ ఎలా ఉంటుంది? వైఫ్ ఎలా ఉంటుంది? అన్న విషయాలను సినిమాలో చూడాల్సిందే. అమెరికాలో ఉన్న వారికి కూడా తెలియని చాలా విషయాలు ఇందులో చూపించబోతున్నాం. కథ అంతా సరదాగా సాగిపోతుంది''అని అన్నారు. నటుడు చలపతిరావు మాట్లాడుతూ ''ఇండియా నుంచి అమెరికాకు వెళ్లేవారు గ్రీన్ కార్డు కోసం ఎన్ని తిప్పలు పడతారనే కాన్సెప్ట్‌తో రమ్స్ ఈ సినిమాను చక్కగా తెరకెక్కించాడు. తెలుగు ప్రేక్షకులకు కొత్త ఫీల్‌ను ఇచ్చే సినిమా ఇది''అని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నరసింహ మాట్లాడుతూ ''సినిమా చాలా బాగా వచ్చింది. ఇందులో ఓ మంచి పాత్ర పోషించాను. చలపతిరావు క్యారెక్టర్ హైలైట్‌గా ఉంటుంది''అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం సంస్థ పంపిణీదారుడు బాబు, ఎన్ఆర్ఐ దంపతులు మాథ్యూస్, ఎంజెలినా పాల్గొన్నారు.

ఛాలెంజింగ్ పాత్రలో...


విజయ్ దేవరకొండ

తెలుగువారు ఎంతో గర్వించదగిన మహానటి సావిత్రి జీవితంపై ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 'మహానటి' పేరుతో రూపొందుతున్న ఈ సినిమాలో క్యాస్టింగ్ ఆద్యంతం ఆసక్తికరంగానే ఉంది. సావిత్రి పాత్రలో కీర్తి సురేష్, జెమిని గణేశన్ పాత్రలో దుల్కర్ సల్మాన్ నటిస్తున్నారు. అయితే తెలుగువారు ఈ సినిమాలో చూసే అతి ముఖ్యమైన పాత్రలు ఎన్టీఆర్, ఏఎన్నార్. ఈ పాత్రలు ఎవరు చేస్తున్నారనే విషయం ఆసక్తికరంగా మారింది. గతంలో ఈ పాత్రలను జూ.ఎన్టీఆర్, నాగచైతన్యలు తిరస్కరించిన నేపథ్యంలో ఇప్పుడు ఈ పాత్రలను ఎవరు చేస్తున్నారనేది సస్పెన్స్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం ఎన్టీఆర్ లేదా ఏఎన్నార్ పాత్రలో యంగ్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్నాడని తెలిసింది. ఇదివరకే నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో 'ఎవడే సుబ్రమణ్యం' సినిమాలో విజయ్ దేవరకొండ చక్కగా నటించాడు. అందుకే అతన్ని ఈ సినిమాలో ముఖ్యమైన పాత్రకు తీసుకున్నాడట దర్శకుడు. అయితే విజయ్... ఎన్టీఆర్ పాత్రనే పోషిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం. మొత్తానికి తెలుగు ఇండస్ట్రీకే లెజెండ్స్ అయిన నటుల్లో ఒకరి పాత్రను వెండితెరపై పోషించడం అంటే పెద్ద చాలెంజే. ఇది దర్శకుడికి ఎంత ఛాలెంజో... ఆ నటుడికి కూడా అంతే ఛాలెంజ్.

తరగని అందం.. కాజల్ సొంతం



ఓ హీరోయిన్ వయసు 30కి చేరిందంటే చాలు ఆమె గ్లామర్‌లో కొంచెం తేడా వచ్చేస్తుంది. అవకాశాలు తగ్గుముఖం పట్టేస్తాయి. కానీ కొందరు మాత్రం ఆ వయసులోనూ గ్లామర్‌ను కాపాడుకుంటారు. మంచి అవకాశాలను అందుకుంటారు. అందుకు కాజల్ అగర్వాల్ ఓ మంచి ఉదాహరణ. దశాబ్దానికి పైగా ఇండస్ట్రీలో కొనసాగుతూ ఇంకా తన ప్రత్యేకతను చాటుకుంటోంది ఈ బ్యూటీ. తన కొత్త సినిమా 'నేనే రాజు నేనే మంత్రి' సినిమాలో కాజల్ ఎంత అందంగా కనిపిస్తుందో ఇప్పటికే కొన్ని పోస్టర్లలో చూశాం. ఇప్పుడు లేటెస్టుగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో ఈ భామ తన అందచందాలతో మురిపిస్తోంది. చూపు తిప్పుకోనివ్వని గ్లామర్‌తో కుర్రాళ్ల మతి పోగొట్టేస్తోంది కాజల్. తెలుగులో తన సినిమా 'లక్ష్మీ కళ్యాణం' చేసిన దర్శకుడు తేజతోనే ఈ భామ 'నేనే రాజు నేనే మంత్రి' చేస్తుండటం విశేషం. అప్పటికీ ఇప్పటికీ కాజల్ అందంలో పెద్దగా మార్పేమీ రాలేదని చెప్పుకోవచ్చు. ఆగస్టు 11న 'నేనే రాజు నేనే మంత్రి' చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మరి ఈ చిత్రం కాజల్‌కు ఎలాంటి ఫలితాన్నిస్తుందో చూడాలి.

పుస్తకాలు చదవకుండా ఉండలేను


కాజోల్

తమిళ్ స్టార్ ధనుష్ హీరోగా నటించిన 'విఐపి 2'లో బాలీవుడ్ మాజీ హీరోయిన్ కాజోల్ కూడా నటించిన విషయం తెలిసిందే. సౌందర్య రజనీకాంత్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది. ఇందులో కాజోల్ ప్రతినాయక పాత్రలో అలరిస్తుందట. ఈ సినిమా హిందీలో విడుదల చేయడానికి ఇది కూడా ఒక కారణంగా చెప్పుకోవచ్చు. అయితే కాజోల్ అందం గురించి, ఆమె నటన గురించి తెలిసిన అభిమానులకు ఆమె ఒక పుస్తకాల పురుగు అనే విషయం తెలిసి ఉండదు. ఆమె సన్నిహితులు ఎవరిని అడిగినా చెబుతారు ఆమె ఎంతలా పుస్తకాలు చదువుతుందో. పుస్తకాలు చదివే అలవాటుపై కాజోల్ మాట్లాడుతూ.. ''నేను పుస్తకాలు చదవకుండా ఉండలేను. నా దగ్గర ఇప్పుడు ఒక పెద్ద లైబ్రరీ ఉంది. నేను ఈ మధ్యనే నా పాత పుస్తకాలు అన్నింటినీ ఒక లైబ్రరీగా మార్చి చదవటం మొదలుపెట్టాను. నాకు కొంచెం బాధగా కూడా ఉంది. ఎందుకంటే ఇప్పుడు చాలా వరకు అందరూ పుస్తకాలు చదవటం మానేశారు. ఈ రోజులలో ఎవరి చేతిలోనూ పుస్తకం కనిపించటం లేదు''అని బాధపడింది ఈ సుందరి. ఇప్పుడు ఏమి చదువుతున్నారు అని అడిగితే ''నా రొమాంటిక్ నవలలు అన్నీ కలెక్ట్ చేసుకొని ఒక్కొక్కటి చదవటం మొదలుపెట్టాను''అని చెప్పింది. ఒక నిర్మాతగా ఏదైనా పుస్తకాన్ని సినిమాగా నిర్మించవచ్చు కదా అంటే ''అన్ని మంచి పుస్తకాలను సినిమాలుగా తీయవచ్చు. కానీ చాలా తక్కువ పుస్తకాలను మాత్రమే వెండితెరపై చూడగలం. ఇప్పుడు బాలీవుడ్‌లో అది సాధ్యపడటం కొంచెం కష్టమే''అని పేర్కొంది. ఇక కాజోల్ ఎక్కడికెళ్లినా ఓ పుస్తకాన్ని వెంట బెట్టుకొని వెళ్తుందట. ఖాళీ సమయం దొరికితే చాలు పుస్తక పఠనాన్ని మొదలుపెడుతుందట ఈ భామ.



భీమ్ యాప్‌తో రూ.1500 కోట్ల లావాదేవీలు

న్యూఢిల్లీ: మొబైల్ ద్వారా చెల్లింపులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో తీసుకొచ్చిన భీమ్ యాప్‌ను దాదాపు రెండు కోట్ల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారని, ఇప్పటి వరకు రూ.1500 కోట్ల వరకు లావాదేవీలు జరిగాయని కేంద్ర ఐటిమంత్రి రవిశంకర్ ప్రసాద్ తెలిపారు. సభలో ఎస్‌పి సభ్యురాలు జయా బచ్చన్ అడిగిన ప్రశ్నకు రవిశంకర్ ప్రసాద్ ఈ విధంగా సమాధానమిచ్చారు. యుపిఐ(యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్)ని వినియోగించి లావాదేవీలను జరిపేందుకు భీమ్(భారత్ ఇంటర్‌ఫేస్ ఫర్ మనీ) యాప్‌కు అనుమతి ఇచ్చారు. అంతేకాకుండా డిజిటల్ పేమెంట్స్ చెల్లింపులపై 2 కోట్లమందికి కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. బీమ్ యాప్‌ను 2 కోట్ల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ యాప్ ద్వారా 50 లక్షల లావాదేవీలు జరగ్గా ఈ మొత్తం విలువ రూ.1500 కోట్లు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జయా బచ్చన్ మాట్లాడుతూ, పెద్దనోట్ల రద్దును ప్రణాళికా రహితంగా ప్రకటించారని, ప్రజలు గందరగోళానికి గురయ్యారని ఆరోపించారు. ఆ సమయంలో 20 లక్షల పాయింట్ ఆఫ్ సేల్ (పిఓఎస్) యంత్రాలు అవసరం కాగా, కేవలం 15.1 లక్షలు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు.

వడ్డీ రేటు తగ్గించిన ఎస్‌బిఐ

- 0.5 శాతం కోతతో 3.5 శాతానికి రేటు
- రూ.1 కోటి లోపు సేవింగ్ ఖాతాలకు మాత్రమే



న్యూఢిల్లీ : దేశీయ అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంక్ ఎస్‌బిఐ వడ్డీ రేట్లను 0.5 శాతం మేరకు తగ్గించింది. రూ.1 కోటి లోపు సేవింగ్ బ్యాంక్ ఖాతా డిపాజిట్లపై ఈ వడ్డీ రేటు తగ్గింపు ఉంటుంది. దీంతో బ్యాంక్ వడ్డీ రేటు ఆరేళ్ల కనిష్ఠ స్థాయికి చేరగా, ఈ నిర్ణయంతో 90 శాతం మంది కస్టమర్లు ప్రయోజనం పొందనున్నారు. ఎస్‌బిఐ తాజా నిర్ణయం ప్రకారం సేవింగ్ ఖాతాల్లో రూ.కోటి కంటే తక్కువ బ్యాలెన్స్ ఉంటే వడ్డీ రేటు 50 బేసిస్ పాయింట్లు తగ్గి 3.5 శాతం అవుతుంది. జులై 31 నుంచి ఈ కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చాయి. ఆర్‌బిఐ ద్రవ్యపరపతి విధాన సమీక్ష మరో రెండు రోజుల్లో నిర్వహించడానికి ముందే ఎస్‌బిఐ(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈసారి ఆర్‌బిఐ సమీక్షలో తప్పనిసరిగా వడ్డీ రేటు తగ్గింపు ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కాగా ఎస్‌బిఐ సేవింగ్ బ్యాంక్ ఖాతాల మొత్తం రూ.9 లక్షల కోట్ల వరకు ఉంటుంది. పొదుపు ఖాతాలపై రెండంచెల వడ్డీరేట్ల విధానాన్ని బ్యాంకు ప్రవేశ పెడుతోంది. బ్యాంకు ఖాతాలో రూ. కోటి కంటే ఎక్కువ బ్యాలెన్స్ ఉంటే యథావిధిగా ప్రస్తుత 4 శాతం వడ్డీరేటు కొనసాగిస్తారు. రూ. కోటి కంటే తక్కువ ఉంటే మాత్రం 3.5 శాతం వడ్డీరేటు ఉంటుంది. జులై 31 నుంచి ఈ వడ్డీ రేట్లు అమలవుతాయని ఎస్‌బిఐ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ద్రవ్యోల్బణ రేటు తగ్గిపోవడం, ఇతరత్రా కారణాల వల్ల వడ్డీరేట్లు తగ్గించాల్సి వచ్చిందని ఎస్‌బిఐ వెల్లడించింది.

గత ఏడాది నవంబర్‌లో డిమానిటైజేషన్(నోట్ల రద్దు) సమయంలో సేవింగ్, కరెంట్ ఖాతాల్లోకి పెద్ద మొత్తంలో డిపాజిట్లు వచ్చాయి. ద్రవ్యోల్బణం దిగిరావడం, అధికంగా వాస్తవ వడ్డీ రేట్లు ఉండడం వంటి అంశాల నేపథ్యంలో వడ్డీ రేట్లను మరింత తగ్గించాలనే నిర్ణయానికి వచ్చినట్టు బ్యాంక్ వెల్లడించింది. ఎస్‌బిఐ ఎండి రజనీష్ కుమార్ మాట్లాడుతూ, 2011 సంవత్సరం నాటి స్థాయికి వడ్డీ రేట్లు దిగివచ్చాయని అన్నారు. ప్రస్తుత వడ్డీ రేట్లు వాస్తవానికి అధికంగా ఉన్నాయని, వడ్డీ రేట్లు తగ్గించడం అనివార్యమని, దీనికి సరైన సమయం కోసం వేచిచూశామని అన్నారు. బ్యాంకు సేవింగ్ ఖాతాల వడ్డీ రేట్లను సవరణతో ఎంసిఎల్‌ఆర్ నిర్వహణకు దోహదం చేస్తుంది. దీంతో ఎస్ఎంఇ, వ్యవసాయ, గృహ రంగాల్ల రిటైల్ రుణగ్రస్తులు లబ్ధిని పొందనున్నారని అన్నారు. అనిశ్చితి పరిస్థితులను తగ్గించేందుకు ఎఫ్‌డిఆర్(ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లు) వైపు కస్టమర్లను బ్యాంక్ ప్రోత్సహిస్తోంది. ఎస్‌బిఐ 42 కోట్లకు పైగా కస్టమర్లను కల్గి ఉండగా, దీనిలో 2 కోట్ల మంది మొబైల్ బ్యాంకింగ్‌ను వినియోగిస్తారు. 3.27 కోట్ల మంది ఇంటర్నెట్ బ్యాంకింగ్ కస్టమర్లు, 1.03 కోట్ల మంది స్టేట్ బ్యాంక్ బుడ్డీ, 34.5 కోట్ల మంది డెబిట్ కార్డు హోల్డర్లు ఉన్నారు.



2018నాటికి రామగుండం నుంచి యూరియా ఉత్పత్తులు

సిఅండ్ఎండి మనోజ్ మిశ్రా వెల్లడి

మనతెలంగాణ/ ఫెర్టిలైజర్‌సిటీ : రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, 2018 నాటికి ప్లాంటునుండి యూరియా ఉత్పత్తులు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎన్ ఎఫ్ ఎల్ సిఅండ్‌యండి మనోజ్ మిశ్రా అన్నారు. సోమవారం రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలోని విఐపి గెస్ట్ హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎఫ్‌సిఐకి చెందిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరణ చేయడం జరుగుతుందని, ఆర్ఎఫ్‌సిఎల్‌ను రూ. 5. 354కోట్లతో ప్లాంటును బొగ్గు ఆధారిత నుండి గ్యాస్ ఆధారితంగా మార్చి యూరియా ఉత్పత్తులు చేసే ప్రక్రియను చేపట్టామని తెలిపారు. గ్యాస్ ఆధారితంగా యూరియా ఉత్పత్తి చేయడం కోసం ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకొని రాజమండ్రి నుండి గ్యాస్‌పైప్‌లైన్ కూడా వేగవంతంగా కొనసాగిస్తున్నామని అన్నారు. రామగుండం ప్లాంటులో యూరియా ప్లాంటుకు సంబంధించిన వివిధ నిర్మాణం పనులను వేగవంతంగా చేపట్టి కొనసాగిస్తున్నామని ఆయన ఈసందర్భంగా వివరించారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఇంకా మిగిలి ఉన్న 26శాతం షేర్లను అమ్మనున్నామని, ఇందులో 11శాతం డెన్మార్క్ కంపెనీ కొనుగోలు చేయడానికి చర్చలు జరుగుతున్నాయని, మిగిలిన 15శాతం గుజరాత్‌కు చెందిన గ్యాస్ ఏజన్సీ కొను గోలు చేయడానికి చర్చలు కొనసాగుతున్నాయన్నారు.

పుంజుకున్న కార్ల మార్కెట్

మన తెలంగాణ / హైదరాబాద్ : వస్తు సేవల పన్ను జిఎస్‌టి అమలులోకి వచ్చాక కార్ల మార్కెట్ భారీగా పుంజుకుంది. టయోటా కిర్లోస్కర్ మోటార్స్ ఒక్క జులై మాసంలోనే 12,404 కార్లను దేశీయ మార్కెట్‌లో విక్రయించగా, మరో 1,344 ఇథియో సిరీస్ కార్లను ఎగుమతి చేసింది. జిఎస్‌టిపై తొలుత ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నా.. జిఎస్‌టిలో కార్ల ధరలు తగ్గడంతో క్రమంగా పరిస్థితులు మెగరుపడ్డాయని టయోటా కిర్లోస్కర్ మోటార్స్ డైరెక్టర్ అండ్ సీనియర్ వైస్ ప్రసిడెంట్ ఎన్. రాజా పేర్కొన్నారు.



స్టాక్ మార్కెట్

ఈరోజు మార్కెట్	ముగింపు	మార్పు	%
సెన్సెక్స్	32514.94	205.06	0.63%
నిఫ్టీ	10077.10	62.60	0.63%

కరెన్సీ మారక రేట్లు

అమెరికన్ డాలర్	64.4700
యూరో	70.4270
బ్రిటిష్ పౌండ్	83.4957
ఆస్ట్రేలియన్ డాలర్	47.4050
కెనెడియన్ డాలర్	47.0500
ఎమిరైట్ దిర్హామ్	17.5040
స్విస్ ఫ్రాంక్	64.5500
చైనీస్ యువాన్	9.3344
మలేషియన్ రింగిట్	14.8460
న్యూజిలాండ్ డాలర్	44.4990
హాంగ్‌కాంగ్ డాలర్	8.2824
జపనీస్ యెన్	0.5688
కువైట్ దినార్	212.0888
సౌతాఫ్రికన్ రాండ్	4.7209

బులియన్






బంగారం ధర

నగరం	ధర (రూ / 10 గ్రాములు)		
	22క్యారట్	24క్యారట్	మార్పు(%)
చెన్నై	27300	29197.86	0.22%
ముంబై	28130	30085.56	0.57%
ఢిల్లీ	27650	29572.19	0.36%
కోల్‌కతా	28170	30128.34	0%
కేరళ	26700	28556.15	0%
బెంగళూరు	26700	28556.15	0%
హైదరాబాద్	27360	29262.03	0%
గల్ఫ్	1346.63	1440.25	0.02%

వెండి ధర (రూ./ కిలో)

నగరం	సోమవారం	ఆదివారం	మార్పు (%)
చెన్నై	41000.00	41000.00	0.00
ముంబై	41000.00	41000.00	0.00
ఢిల్లీ	41000.00	41000.00	0.00
కోల్‌కత్తా	41000.00	41000.00	0.00
హైదరాబాద్	41000.00	41000.00	0.00



కోడిగుడ్లు (100కు) నెక్ రేటు

హైదరాబాద్	310	విశాఖపట్నం	317
వరంగల్	312	చిత్తూరు	365
విజయవాడ	305	చెన్నై	372
గోదావరి	305	బెంగళూరు	360

ఈక్విటీ మార్కెట్ల రికార్డుల మోత



న్యూఢిల్లీ: ఎస్‌బిఐ వడ్డీ రేట్లను తగ్గించడంతో సోమవారం సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు రికార్డు స్థాయి గరిష్టానికి చేరుకున్నాయి. అదే సమయంలో ఆర్‌బిఐ వడ్డీ రేట్ల తగ్గింపు కోసం ఇన్వెస్టర్లు వేచిచూడడం, ఇదే సమయంలో దేశీయ అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించడంతో సానుకూల వాతావరణం ఏర్పడింది. దీంతో రికార్డు స్థాయి గరిష్ఠానికి ఈక్విటీ మార్కెట్లు చేరుకున్నాయి. సెన్సెక్స్ 200 పాయింట్లకు పైగా లాభపడింది. మరోవైపు నిఫ్టీ 10,070 దాటి సరికొత్త జీవన కాల గరిష్ఠస్థాయికి చేరింది. కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో గత వారాంతంలో 73 పాయింట్లు నష్టపోయి 32310 వద్ద స్థిరపడిన సెన్సెక్స్ తాజాగా పుంజుకుంది. బ్యాంకింగ్, టెక్నాలజీ, ఇన్‌ఫ్రా రంగాల షేర్ల అండతో సెన్సెక్స్ లాభాల జోరును కొనసాగించింది. సెన్సెక్స్ ఆఖరికి 205 పాయింట్లు పెరిగి 32,515 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 63 పాయింట్ల లాభంతో 10,077 వద్ద స్థిరపడి కొత్త రికార్డును సాధించింది. వడ్డీ రేట్లను తగ్గించడంతో ఎస్‌బిఐ షేరు భారీగా 4.58 శాతం మేరకు పెరిగి రూ.312.80 వద్ద స్థిరపడింది. ప్రధానంగా లాభపడిన షేర్లలో ఎస్‌బిఐ, పవర్ గ్రిడ్ 4.23 శాతం, టాటా స్టీల్ 2.89 శాతం, ఎల్ అండ్ టి 2.85 శాతం, 2.82 శాతంతో ఓఎన్‌జిసి ఉన్నాయి. మరోవైపు సన్‌ఫార్మా 3.47 శాతం, డా.రెడ్డీస్ 3.11 శాతం, లుపిన్ 2.9 శాతం, ఐటిసి 2.09 శాతం, సిప్లా 1.18 శాతం నష్టపోయాయి.

'కాయకల్ప్' ఆవిష్కరించిన ఇన్‌సెక్టిసైడ్స్

మన తెలంగాణ/ హైదరాబాద్: నేల సేంద్రీయ సామర్థ్యాన్ని మెరుగుపరిచే సహజ ఉత్ప్రేరకం 'కాయకల్ప్'ను ఇన్‌సెక్టిసైడ్స్ సంస్థ సోమవారం ఆవిష్కరించింది. నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో కాయకల్ప్‌ను సంస్థ ఎం.డి రాజేశ్ అగర్వాల్, జనరల్ మేనేజర్ వికె గార్గ్ ఆవిష్కరించారు. కాయకల్ప్ వినియోగంతో సురక్షిత ఆహారం పండుతుందని, సేంద్రీయ కర్బనం వృద్ధికి, నీటిని నేలలోనే ఒడిసిపట్టే సామర్థ్యం పెంచడానికి తోడ్పాటునందిస్తుందని ఎండి రాజేశ్ అగర్వాల్ అన్నారు. నేల ఆరోగ్యం పెరగడంతో పంట దిగుబడిని అధికమవుతుందన్నారు. జనరల్ మేనేజర్ వికె గార్గ్ మాట్లాడుతూ రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నాకే, 500 పైగా ట్రయల్స్ నిర్వహించాకే కాయకల్ప్‌ను వాణిజ్య ఉత్పత్తిగా మార్చామని పేర్కొన్నారు. 'భూమి కాయకల్ప్ అభియాన్' పేరుతో కార్పొరేట్ సామాజిక బాధ్యతగా తీసుకొని సేంద్రీయ వ్యవసాయంపై రైతుల్లో అవగాహన పెంచుతున్నామని వివరించారు. రూ.3 వేల కోట్ల టర్నోవర్ ఉన్న ఇన్‌సెక్టిసైడ్స్ సంస్థ పది శాతం వృద్ధి రేటు లక్ష్యంతో ముందుకు పోతున్నామన్నారు. మార్కెట్లో 6.2 శాతం ఉన్న వాటాను 0.5 శాతం పెంపుతో 6.7 శాతానికి చేరుతామని ధీమా వ్యక్తం చేశారు.

81 శాతానికి ద్రవ్య లోటు

తొలి త్రైమాసికంలో బడ్జెట్ అంచనాలు



న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ద్రవ్య లోటు 80.8 శాతానికి (రూ.4.42 లక్షల కోట్లు)గా ఉంది. 2017 18 బడ్జెట్ అంచనా ప్రకారం ఈసారి లోటు పెరిగింది. గత ఏడాది ఇదే సమయంలో ద్రవ్య లోటు పరిస్థితి 61.1 శాతంగా ఉంది. ప్రభుత్వ వ్యయం, ఆదాయానికి మధ్య తేడా ద్రవ్య లోటు రూ.4.42 లక్షల కోట్లుగా ఉందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. జిడిపి(స్థూల దేశీయోత్పత్తి)లో లోటు 201617లో 3.5 శాతంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3.2 శాతంగా ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. 3.2 శాతం లోటు రూ.5,46,532 కోట్లుగా ఉండనుంది. ఏప్రిల్‌జూన్ త్రైమాసికంలో ప్రభుత్వం మొత్తం వసూళ్లు రూ.2,09,046 కోట్లు(13.1 శాతం)గా ప్రభుత్వం అంచనా వేసింది. 201617 సంవత్సరానికి 12.8 శాతంగా అంచనా వేశారు. మొత్తం ప్రభుత్వ వ్యయం(ఏప్రిల్‌జూన్) రూ.6,50,731 కోట్లు(30.3 శాతం) అంచనా వేశారు. సిజిఏ గణాంకాల ప్రకారం, మూడు నెలల్లో రెవెన్యూ లోటు రూ.3,83,101 కోట్లు(119.1 శాతం) అంచనా వేశారు.

జూన్‌లో 0.4 శాతానికి కీలక రంగాల వృద్ధి



జూన్‌లో ఎనిమిది కీలక రంగాల వృద్ధి రేటు 0.4 శాతానికి మందగించింది. బొగ్గు, రిఫైనరీ ఉత్పత్తులు, ఫెర్టిలైజర్, సిమెంట్ వంటి రంగాల్లో ఉత్పత్తి ఆశించిన మేరకు లేకపోవడం వల్ల వృద్ధి రేటు పతనమైంది. వీటి ఉత్పత్తి మే నెలలో రికార్డు స్థాయిలో 4.1 శాతంగా ఉండడం గమనార్హం. ఎనిమిది కీలక మౌలిక సదుపాయ రంగాలు బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఫెర్టిలైజర్, స్టీల్, సిమెంట్, విద్యుత్.. వీటి వృద్ధి గతేడాది పోలిస్తే ఈసారి భారీగా తగ్గింది. గత సంవత్సరంలో కీలక రంగాల వృద్ధి 7 శాతంగా ఉంది. బొగ్గు ఉత్పత్తి 6.7 శాతంతో తగ్గుముఖం పట్టగా, రిఫైనరీ ఉత్పత్తులు 0.2 శాతం, ఫెర్టిలైజర్ 3.6 శాతం, సిమెంట్ 5.8 శాతం నమోదైనట్టు అధికారిక గణాంకాలు వెల్లడించాయి. ముడి చమురు ఉత్పత్తి 0.6 శాతానికి చేరింది. జూన్‌లో సహజ వాయువు ఉత్పత్తి 6.4 శాతంతో పెరిగింది. స్టీల్ ఉత్పత్తి, విద్యుత్ ఉత్పత్తి వరుసగా 5.8 శాతం, 0.7 శాతంతో మందగించాయి. గతేడాది ఇదే సమయంలో వీటి ఉత్పత్తి వరుసగా 8.8 శాతం, 9.8 శాతంగా ఉంది. కీలక రంగాల్లో మందగమన పరిస్థితులు ఐఐపి(పారిశ్రామిక ఉత్పత్తి సూచీ)పై ప్రభావం చూపనున్నాయి.

37 శాతం పెరిగిన ఇండిగో లాభం



న్యూఢిల్లీ : జూన్ ముగింపు నాటి తొలి త్రైమాసిక ఫలితాల్లో ప్రైవేటు విమాన సంస్థ ఇండిగో పిఎటి(పన్ను అనంతరం లాభం) రూ.811.15 కోట్లు నమోదైంది. గత ఏడాదిలో ఇదే సమయంలో లాభంతో పోలిస్తే ఈసారి 37 శాతం వృద్ధిని నమోదు చేసింది. కంపెనీ ప్రెసిడెంట్, హోల్‌టైమ్ డైరెక్టర్ ఆదిత్య ఘోష్ మాట్లాడుతూ, ఈ త్రైమాసికంలో గణనీయమైన లాభాలను నమోదు చేశామని అన్నారు. పన్ను ముందు లాభం రూ.1124.33 కోట్లుగా నమోదవగా, గత ఏడాదిలో ఇదే సమయంతో పోలిస్తే 51 శాతం పెరిగింది. మొత్తం రెవెన్యూ రూ.5955.54 కోట్లతో 25.6 శాతం వృద్ధి నమోదైంది.

20 ఏళ్లలో 2,100 కొత్త విమానాలు: బోయింగ్

భారత్ విమానయాన రంగం వృద్ధి పథాన నడుస్తోందని బోయింగ్ సంస్థ పేర్కొంది. వచ్చే 20 ఏళ్లలో 2,100 కొత్త విమానాలను భారత్ కొనుగోలు చేసే అవకాశం ఉందని వెల్లడించింది. వీటి విలువ 290 బిలియన్ డాలర్లుగా ఉండనుందని, ఇతర ఆసియా దేశాలతో పోలిస్తే భారత్‌లో విమానయానం అధిక వృద్ధి కనబరుస్తోందని బోయింగ్ ఆసియా పసిఫిక్, ఇండియా సేల్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దినేశ్ కేస్కర్ పేర్కొన్నారు. కొన్నేళ్లుగా పరిశీలిస్తే భారత్‌లో 20 శాతం మేర వృద్ధి నమోదవుతోందని, వచ్చే 20 ఏళ్లలో దక్షిణాసియాలో ప్రయాణికుల్లో వృద్ధి రేటు సగటు 8 శాతంగా ఉండనుందని అన్నారు. ప్రపంచవ్యాప్త సగటు 4.7 శాతం ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీన్ని భారత్ అధిగమిస్తుందని తెలిపారు. ఎక్స్ఛేంజ్ రేట్ స్థిరంగా ఉండడం, తక్కువ ఇంధన ధరలు, తక్కువ ధరకే విమాన ప్రయాణం వంటి కారణాలు భారత్‌లో విమాన ప్రయాణాలకు పెరుగుదలకు దోహదం చేస్తుందన్నారు. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త పథకం (ఉడాన్) ఎలాంటి ఫలితాలను ఇస్తుందో చూసి దానిబట్టి తమ అంచనాలను సవరిస్తామని పేర్కొన్నారు. భవిష్యత్‌లో తీసుకురాబోయే 737, 737 మ్యాక్స్ వంటి 1780 విమానాలను భారత్ కొనుగోలు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

విలీనమొద్దు.. సోలోగా ముందుకు..

- ఫ్లిప్‌కార్ట్‌తో ఒప్పందానికి గుడ్‌బై చెప్పిన స్నాప్‌డీల్



న్యూఢిల్లీ : ఇకామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో విలీనం ప్రతిపాదనను స్నాప్‌డీల్ విరమించుకుంది. 950 మిలియన్ డాలర్ల(రూ.6,000 కోట్ల) ఫ్లిప్‌కార్ట్ ఆఫర్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో డీల్ ఆలోచనను రద్దు చేసుకుంటున్నట్టు సంస్థ పేర్కొంది. ఈ చర్చలను ఇక మీదట నిలిపివేస్తున్నామని, ఒంటరిగానే తమ కార్యకలాపాలు చేపడతామని స్నాప్‌డీల్ సోమవారం వెల్లడించింది. ఇటీవల స్నాప్‌డీల్‌ను కొనుగోలు చేసేందుకు ఫ్లిప్‌కార్ట్ 900 950 మిలియన్‌డాలర్ల ఆఫర్‌ను ఇచ్చింది. దీనికి స్నాప్‌డీల్ బోర్డు అంగీకరించగా, వాటాదారుల అభిప్రాయం సేకరించాల్సి ఉంది. అయితే దీనిపై చర్చలు జరుపుతున్నట్టు చెప్పిన స్నాప్‌డీల్ తాజాగా వాటిని నిలిపివేసింది. ఒంటరిగానే సంస్థను నడిపించాలని, ఏ సంస్థలో విలీనం ఒప్పందం చేసుకోబోమని స్నాప్‌డీల్ అధికార ప్రతినిధి ఈమెయిల్ ద్వారా వెల్లడించారు. స్నాప్‌డీల్‌కు చెందిన డిజిటల్ పేమెంట్ ప్లాట్‌ఫాం ఫ్రీఛార్జ్‌ను యాక్సిక్ బ్యాంక్ కొనుగోలు చేసిన కొన్ని రోజులకే ఒప్పందానికి తెరపడటం గమనార్హం. ఒకానొక సమయంలో ఇకామర్స్ రంగంలో దూసుకెళ్లిన స్నాప్‌డీల్.. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ దిగ్గజ సంస్థ దెబ్బకు ఈ మధ్యకాలంలో చతికిలపడ్డాయి. ఫ్లిప్‌కార్ట్‌లో సంస్థ విలీనానికి మార్చిలోనే చర్చలు ప్రారంభించింది. కాని పలుమార్లు చర్చించిన తర్వాత డీల్ విలువ విషయంలో ఇరు సంస్థలు ఏకాభిప్రాయానికి రాలేదు. గత కొద్ది నెలలుగా స్నాప్‌డీల్ పలు వ్యూహాత్మక అవకాశాలను అన్వేషించింది. ఆఖరికి ఇప్పుడు స్వతంత్రంగానే నడవాలని నిర్ణయించుకుని, ఇక ఎలాంటి ఒప్పందం చర్చలు జరపబోమని.. ఫ్లిప్‌కార్ట్ పేరును ప్రస్తావించకుండా స్నాప్‌డీల్ స్పష్టం చేసింది. స్నాప్‌డీల్‌లోని 35 శాతం వాటాను కల్గి ఉన్న జపాన్ సంస్థ సాఫ్ట్‌బ్యాంక్ ఇరు సంస్థల చర్చలకు మధ్యవర్తిత్వం వహించింది. అదేసమయంలో ఫ్లిప్‌కార్ట్ ఇచ్చిన 900950 మిలియన్ డాలర్ల ఆఫర్‌కు కూడా బోర్డు అంగీకరించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. త్వరలోనే ఒప్పందం కుదురుతుందని అంతా అనుకున్న సమయంలో స్నాప్‌డీల్ ఒక్కసారిగా నిర్ణయాన్ని మార్చుకుంది. స్నాప్‌డీల్‌కు చెందిన ఫ్రీఛార్జ్‌ను రూ.385 కోట్లకు యాక్సిస్ బ్యాంక్ కొనుగోలు చేసిన వెంటనే ఈ నిర్ణయానికి రావడం అందరినీ ఆశ్చర్యపర్చింది. ఇకపై ఒంటరిగా ప్రత్యర్థులను ఎదుర్కొనేందుకు సంస్థ సిద్ధమైంది.

వేటు వార్తలను కొట్టిపారేసిన స్నాప్‌డీల్

భారీగా ఉద్యోగులను తొలగించనున్నట్టు వచ్చిన వార్తలను స్నాప్‌డీల్ కొట్టిపారేసింది. గత ఏడాది జూలైలో 9వేలమంది ఉద్యోగులను కలిగి వున్న స్నాప్‌డీల్ ఇటీవల ఈ సంఖ్యను 12 వందలకు కుదించాలని నిర్ణయించిందని వార్తలొచ్చాయి. మొత్తం ఉద్యోగుల్లో 80శాతం మందిని తొలగించనున్నట్టు, సంస్థ వ్యవస్థాపకులు కునాల్ బాల్, రోహిత్ బన్సల్ గత గురువారంనాడే ఈ కీలక ఆదేశాలను జారీ చేసినట్టు వచ్చిన వార్తలు నిరాధారమని పేర్కొంది. ఫ్లిప్‌కార్ట్‌తో విలీన చర్చలను రద్దు చేసుకున్న నేపథ్యంలో స్నాప్‌డీల్ కీలక నిర్ణయాలు తీసుకోనుందని భావిస్తున్నారు. సిబ్బంది కోత ఉంటుందని, అధిపతులకు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు వచ్చిన నివేదిక వాస్తవం కాదని కంపెనీ ప్రకటించింది.

కేంద్రానికి జిజెఎం 10రోజుల డెడ్‌లైన్



డార్జిలింగ్ : పశ్చిమ బెంగాల్‌లో గోర్ఖాలాండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం నిర్వహిస్తున్న నిరవధిక బంద్ సోమవారానికి 47వ రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో పది రోజుల్లోగా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ గోర్ఖా జనముక్తి మోర్చా కేంద్రానికి డెడ్‌లైన్ విధించింది. 47 రోజులుగా నిరవధికంగా బంద్ నిర్వహిస్తున్నప్పటికీ కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదని, డార్జీలింగ్ తగులబడుతున్నా ప్రేక్షక పాత్ర వహిస్తుందని, దీంతో ఈ అంశంపై జోక్యం చేసుకునేందుకు డెడ్‌లైన్ విధించినట్లు జిజెఎం అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బినయ్ టమంగ్ మీడియాకు వెల్లడించారు. 30 మంది సభ్యులతో కూడిన గోర్ఖాలాండ్ ఉద్యమ కో ఆర్డినేషన్ కమిటీ (జిఎంసిసి), డార్జీలింగ్‌లోని అన్ని పార్టీలు కలిసి ఢిల్లీలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాయి. ప్రస్తుతం నెలకొన్న సంక్షోభాన్ని వివరించేందుకు జిఎంసి కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అపాయింట్‌మెంట్ కోరింది. అదే విధంగా 47 రోజుల నిరవధిక బంద్‌కు ముగింపు పలికేందుకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా రాజ్‌నాథ్‌ను కోరినట్లు భారతీయ గోర్ఖా పరిసంఘ్ అధ్యక్షుడు సుఖ్మాన్ మోక్తన్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ అంశంపై కేంద్రం గట్టి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరముందన్నారు.

గో దళాల గూండాగిరి

లోక్‌సభలో కాంగ్రెస్ ధ్వజం
గుజరాత్ పరిణామాలపైనా మండిపాటు



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వమే గో రక్షక దళాల హింసాకాండను ప్రోత్సహిస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది.మోడీ అధికారంలోకి వచ్చిన తరువాతనే మతం పేరిట , గో సంరక్షణ పేరిట మనుష్యులను కొట్టిచంపే విషసంస్కృతి ఆరంభం అయిందని కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విమర్శించింది.గోరక్షకుల దౌర్జన్యాలపై లోక్‌సభలో సోమవారం లోక్‌సభలో కాంగ్రెస్ నేత మల్లిఖార్జున ఖర్గే చర్చను ప్రారంభించారు. హిందూస్థాన్ ఇలాంటి ఘటనలతో లించిస్థాన్ కాకూడదని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ అడపాదడపా గోరక్షకుల దౌర్జన్యాలను సహించేది లేదని చెపుతున్నారని, అయితే ఇంతవరకూ వారిపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ప్రధాని చెప్పేదొకటి, చేసేదొకటిగా ఉందని తెలిపారు.నిందితులపై ఎలాంటి చర్యలూ లేకపోవడంతో వారు మరింతగా రెచ్చిపోతున్నారని తెలిపారు.దౌర్జన్య ఘటనలు అన్ని దాదాపుగా బిజెపి పాలిత రాష్ట్రాలలోనే జరిగాయని ఖర్గే వాటి వివరాలు ప్రస్తావించారు. ఈ ఘటనలపై రాష్ట్రపతిగా చివరి సందేశంలో ప్రణబ్ ముఖర్జీ కూడా ప్రస్తావించారని తెలిపారు. సంఘపరివార్ సిద్ధాంతాలు దేశంలో పాతుకుపొయ్యేలా చేసేందుకే ఇలాంటి చర్యలు ప్రభుత్వ ప్రోత్సాహంతోనే జరుగుతున్నాయని ఆయన ఆరోపించడంపై బిజెపి సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంత్‌కుమార్ కలుగచేసుకుని ఖర్గే హద్దులు మీరుతున్నారని, మాజీ రాష్ట్రపతి వ్యాఖ్యలను సభలో ప్రస్తావించడం తగదని సూచించారు. బిజెపి నేత హుకుందేవ్ నారాయణ్ యాదవ్ ప్రతిపక్షంపై ఎదురుదాడికి దిగారు. ప్రధాని మోడీ అనేక సార్లు ఈ ఘటనలను ఖండించారని, కొన్ని శక్తులు కావాలనే ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు ఈ చర్యలకు పాల్పడుతున్నారని వారే తిరిగి తమపై నిందలకు దిగుతున్నారని తెలిపారు.

కాంగ్రెస్ ఎంఎల్‌ఎలకు తల రూ. 15 కోట్లు

గుజరాత్‌లో బిజెపి రాజకీయ బేరసారాలు తీవ్రస్థాయిలో సాగాయని కాంగ్రెస్ దుయ్యబట్టింది. రాజ్యసభ ఎన్నికలలో బిజెపికి మద్దతు కోసం తమ పార్టీ ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి 15 కోట్ల రూపాయల చొప్పున ఇవ్వచూపారని లోక్‌సభలో కాంగ్రెస్ ఆరోపించింది. ఇతరత్రా కూడా తమ పార్టీ ఎమ్మెల్యేలను లోబర్చుకోవడానికి బిజెపి యత్నించిందని తెలిపింది. సోమవారం లోక్‌సభ ప్రారంభం కాగానే కాంగ్రెస్ సభాపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే గుజరాత్‌లో రాజకీయ పరిస్థితి గురించి ప్రస్తావించారు. బిజెపి గాలానికి చిక్కకుండా ఉండేందుకు గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బెంగళూరులో రిసార్ట్‌కు తరలించారు. ఆగస్టు ఎనిమిదిన గుజరాత్‌లో రాజ్యసభ స్థానాల ఖాళీలకు ఎన్నిక జరుగనుంది. దీనితో అక్కడ రాజకీయ హైడ్రామా చోటుచేసుకుంది. గుజరాత్ నుంచి అమిత్ షాతో పాటు ముగ్గురు అభ్యర్థులను పోటీకి నిలబెట్టారు. వారిలో కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీతో పాటు కాంగ్రెస్ రెబెల్ ఎంఎల్ఎ ఉన్నారు.

మంత్రాలు చేస్తున్నారని మలాన్ని తినిపించారు

ఒడిశాలో 34మంది అరెస్ట్

బెర్హంపూర్(ఒడిశా): గంజాం జిల్లాలోని గోవరలుంది గ్రామంలో మాంత్రిక విద్యలను ఆచరిస్తున్నారన్న అనుమానంతో ఓ కుటుంబంపై దాడిచేసిన 34 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఐదుగురు మహిళలున్నారు. గ్రామస్తులు ఆ కుటుంబసభ్యులపై దాడిచేయడమేకాక వారితో అశుద్ధాన్ని తినిపించారని పోలీసులు చెప్పారు. ఆ బాధిత కుటుంబ సభ్యులను తర్వాత సోరద ఆసుపత్రిలో చేర్పించారు. మలాన్ని తిన్నందుకు వారిప్పుడు అతిసారం వ్యాధితో బాధపడుతున్నారు. ఆ గ్రామంలో తాము 50 మందిని నిర్బంధంలోకి తీసుకున్నప్పటికీ అరెస్టు చేసింది 34 మందినే అని బడాగడా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జీబనంద జెనా తెలిపారు. బాధిత కుటుంబానికి చెందిన మొత్తం ఏడుగురు సభ్యులు తమ గ్రామానికి 15 కిమీ. దూరంలో ఉన్న బడాగడాలో ఆశ్రయం పొందారు. గ్రామస్తులు విధించిన రూ. 4 లక్షలు తాము కట్టలేమని అశక్తతను ఆ కుటుంబం వ్యక్తం చేసినప్పుడు వారితో మలాన్ని తినిపించారని పోలీసులు తెలిపారు.


సలహాలివ్వండి : మోడీ

న్యూఢిల్లీ: రానున్న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోట మీదగా తాను చేయబోయే ప్రసంగానికి సలహాలు ఇవ్వాలని దేశ ప్రజలను ప్రధాని నరేంద్ర మోడీ కోరారు. ఈ మేరకు సోమవారంనాడు ఆయన ఒక ట్వీట్ చేశారు. ఎలాంటి అంశాలను తన ప్రసంగంలో జొప్పించాలనే దానిపై తన పేరిట ఉన్న యాప్‌కు పంపించాలని సూచించారు.

పార్లమెంట్‌లో ప్రధాని ప్రారంభోత్సవాలు

న్యూఢిల్లీ: పార్లమెంట్ హౌస్ భవనసముదాయంలో ఓ కొత్త భవనానికి ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఇది వివిధ పార్లమెంటరీ కమిటీల గదులు, కార్యాలయాలకు నెలవుగా ఉండనున్నది. ఈ కొత్త భవనంలో సాంప్రదాయ విద్యుత్‌ను ఆదా చేసే విధంగా సౌర విద్యుత్‌ను ఉపయోగించనున్నారు. ఈ కొత్త భవనానికి రెండు బ్లాకులున్నాయి. ఒకటి కమిటీ గదులకు, ఆడిటోరియంకు ఉపయోగపడితే, ఎత్తైన బ్లాక్ వివిధ కమిటీల చైర్‌పర్సన్స్ కార్యాలయాలకు ఉపయోగపడనుంది. ఈ ప్రారంభోత్సవ వేడుకలో లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంత్ కుమార్, పట్టణాభివృద్ధి మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ పాల్గొన్నారు.

బిజెపి అధ్యక్ష పదవిని వీడే ప్రశ్నే లేదు



లక్నో: రాజ్యసభకు ఎన్నికైన తర్వాత బిజెపి జాతీయ అధ్యక్షపదవి నుంచి వైదొలగబోతున్నారంటూ వస్తున్న వార్తలను అమిత్ షా కొట్టిపారేశారు. ఇప్పటి వరకైతే అప్పగించిన బాధ్యతలను సంతోషంగా నిర్వర్తిస్తున్నానని, పార్టీ అధ్యక్ష పదవిని వదిలిపెట్టే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. కేంద్రమంత్రివర్గంలో చోటుపై మీడియాలో వస్తున్నవన్నీ ఊహాగానాలేనని అన్నారు. సోమవారంనాడిక్కడ ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన అమిత్ షా పలువురు పార్టీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాజ్యసభకు ఎన్నికైనా బిజెపి అధ్యక్షుడిగా కొనసాగుతానని అన్నారు. బీహార్‌లో ఇటీవలి రాజకీయ పరిణామాలతో తమకు ఎలాంటి సంబంధం లేదని, అయితే నితీశ్ తీసుకున్న నిర్ణయానికి తర్వాత మద్దతు పలికామన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోనూ బిజెపి ఘన విజయాన్ని సాధించి అధికారంలో వస్తుందని అమిత్ షా పేర్కొన్నారు. ఇటీవలి గుజరాత్ పరిణామాలను గురించి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంఎల్‌ఎలను బెంగళూరులో ఎందుకు దాచిపెడుతున్నారని ఆ పార్టీని ప్రశ్నించారు.

భారత్‌కు 2100 విమానాలు అవసరం: బోయింగ్

న్యూఢిల్లీ: రానున్న 20 ఏళ్లలో భారత్ 290 బిలియన్ డాలర్ల విలువ మేరకు తక్కువ ధర విమానాలు 2100 కొనుక్కుంటుందని బోయింగ్ విమాన సంస్థ సోమవారం తెలిపింది. ఇది భారత్‌కు సంబంధించిన 'అతి పెద్ద జోస్యం'గా అభివర్ణించింది. ప్రపంచవ్యాప్తంగా 41,030 విమానాల డిమాండ్ ఉండగా అందులో భారత్ వాటా 5.1 శాతం కన్నా ఎక్కువే ఉండనుందని ఆ అమెరికా దిగ్గజ విమాన సంస్థ పేర్కొంది. భారత్‌కు సంబంధించిన కొత్త విమానాలు ఒకే కిటీకీ(సింగిల్ ఐజెల్)తో తక్కువ ధరవిగా ఉండనున్నాయని బోయింగ్ తన 'కరెంట్ మార్కెట్ ఔట్‌లుక్'లో పేర్కొంది. భారత్‌లో లోకాస్ట్ క్యారియర్‌లతో ప్రయాణికుల సంఖ్య పెరుగనుందని బోయింగ్ వాణిజ్య విమానాల ఆసియా పసిఫిక్, భారత అమ్మకాల సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ దినేశ్ కెస్కర్ తెలిపారు. రాబోయే సంవత్సరాలలో ప్రభుత్వానికి చెందిన ప్రాంతీయ అనుసంధాన పథకం(ఆర్‌సిఎస్) కింద ప్రయోజనాలు పొందగలమని బోయింగ్ భావిస్తున్నది.

మాజీ ఎంపిల నివాసాల ఖాళీకి బిల్లు

న్యూఢిల్లీ: గడువుకు మించి అధికారిక నివాసాలలో ఉండే ఎంపిలు, ప్రముఖులు, అధికారులను సజావుగా, సకాలంలో, సత్వరంగా ఖాళీ చేయించేందుకు ఉద్ధేశించిన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర మంత్రి రావు ఇందర్‌జిత్ సింగ్ సోమవారం ఈ సవరణ బిల్లును తీసుకువచ్చారు. ప్రస్తుతమున్న నిబంధనలు అనధికారికంగా నివాసాలలో కొనసాగేందుకు వీలుగా ఉందని , దీనిని అడ్డుకునేందుకే ఈ బిల్లును ప్రవేశపెట్టామని మంత్రి తెలిపార. పదవీకాలం ముగిసిన తరువాత కూడా అధికారిక నివాసాల్లో ఉండేవారిని తొలిగించే అధికారం సంబంధిత భవనాల అధికారులకు బిల్లుతో కల్పిస్తారు. గడువు తీరిన తరువాత మూడు రోజులలోపున నివాసాలను ఖాళీ చేయించేందుకు ఈ బిల్లుతో వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు.

పిలవకుండా ఎందుకొచ్చినట్లు ?

మీడియాపై కేరళ సిఎం ఆగ్రహం

తిరువనంతపురం: కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సోమవారం మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్ వారితో తాను ఏర్పాటు చేసిన శాంతిసభ నుంచి విలేకరులు అంతా వెళ్లిపోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త హత్య, ఘర్షణాయుత వాతావరణం గురించి చర్చించేందుకు ముఖ్యమంత్రి సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన వేదిక వద్దకు వచ్చేసరికే హాలులోపల ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పత్రికా విలేకరులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. దీనితో విజయన్ ఆగ్రహం చెంది, మీడియాను ఉద్దేశించి వెంటనే ఇక్కడి నుంచి వెళ్లిపోండని ఆదేశించారు. ఆ తరువాత అక్కడి నిర్వాహకులను పిలిచి,మీడియా వారిని ఎందుకు రానిచ్చారని విసుక్కున్నారు. విలేకరులు వెళ్లిపోయిన తరువాతనే విజయన్ లోపలికి ప్రవేశించారు. మీడియాను ఎందుకు బయటకు పంపించారనే ప్రశ్నకు తరువాత విజయన్ స్పందించలేదు. తరువాత సిఎం కార్యాయలం నుంచి ఓ ప్రకటన వెలువడింది. ఇందులో సమావేశానికి మీడియాను ముందుగా పిలవలేదని, ఇది ముఖ్యమంత్రికి రాష్ట్రంలోని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నేతలకు మధ్య చర్చల ప్రక్రియ అని, అయితే సిఎం ఇతరులు రాకముందే లోపల మీడియావారే ఉండటంతో వారిని వెళ్లిపోవాలని సిఎం చెప్పినట్లు వివరణ ఇచ్చారు.మీడియా సమక్షంలో తమ చర్చలు సాధ్యం కాదని ఆయన భావించారని తెలిపారు.

ఊపిరి ఆడక కార్మికులు మృతి

దేవస్ : మధ్యప్రదేశ్‌లో విషాదం చోటు చేసుకుంది. బర్దు గ్రామంలో సోమవారం తెల్లవారు జామున సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేస్తుండగా నలుగురు పారిశుద్ధ్య కార్మికులు ఊపిరి ఆడక మృత్యువాత పడ్డారు. మృతులను విజయ్ సిహోట్ (20), ఇష్వార్ షిహోట్ (35), దినేష్ గోయల్ (35), రింకు గోయల్ (16)గా గుర్తించినట్లు పిపల్‌రవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బిఎల్ మీనా తెలిపారు. కమల్ సింగ్ సంధావ్ అనే వ్యక్తి వారిని ట్యాంక్ శుభ్రం చేసేందుకు తీసుకువెళ్లినట్లు వారు పేర్కొన్నారు. మృతదేహాలను పోస్టుమార్టంకు పంపామని, నివేదిక వస్తే తప్ప ఘటనకు గల కచ్చితమైన కారణాలను వెల్లడించలేమన్నారు. అయితే వారు ఊపిరి ఆడనందువల్లే మృతి చెందినట్లుగా కనిపిస్తోందన్నారు. విషయ వాయువులు పీల్చుకొని కూడా మరణించే అవకాశాలు లేకపోలేదన్నారు.

పాముకాటుకు నలుగురు మృతి

బలియా: ఉత్తరప్రదేశ్‌లో నలుగురు పాముకాటుతో దుర్మరణం చెందారు.మృతులలో ముగ్గురు మహిళలు ఉన్నారు. పూరా గ్రామంలో 15 సంవత్సరాల అమర్ యాదవ్, చౌపతహ గ్రామంలో 14 ఏళ్ల కరిష్మా పాముకరిచి చనిపొయ్యారని, బలియా జిల్లాలోని తిర్నాయ్ కుర్ద్, బాబ్బనౌలీ గ్రామాలలో పాతికేళ్ల షబ్నా, రాణిలు పాముకాటుకు చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.

అవినీతిపరులతో వేగలేకే బయటికొచ్చా

2019లోనూ మోడీకి ఎవరూ సాటిరారు : నితీశ్



పాట్నా: చాలా వరకూ భరించాను, ఇక వేరే మార్గం లేకపోవడంతోనే మహా ఘట్‌బంధన్ నుంచి బయటపడ్డాను అని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లా డారు. బిజెపితో పొత్తుకుదుర్చుకుని, ఎన్‌డిఎ బంధంలోకి వెళ్లిపోయిన తరువాత ఈ సందర్భంగా సమగ్ర వివరణ ఇచ్చుకున్నారు. లాలూ, ఆయన కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావించకుండా నితీశ్ వారి వైఖరిని దుయ్యబ ట్టారు. వారిపై అవినీతి ఆరోపణలు వచ్చాయి, ఏకంగా కేసులు దాఖలు అయ్యాయి. తాను ఎన్నోసార్లు వారికి సరైన విధంగా స్పందించాలని చెప్పాను. కానీ వారు తనను ఆటపట్టించే విధంగా మాట్లాడారు. తమ వివరణ అడగడానికి నితీశ్ సిబిఐ అధికారా? పోలీసా? అని అడిగారని తెలిపారు. ఇక తాను ఏమి చేయాలో తోచలేదని, ఇలాంటి వారితో మహాఘట్‌బంధన్‌లోనే ఇమిడి ఉండటం అంటే అవినీతికి తలొగ్గినట్లు అవుతుందని భావించానని, అందుకే రాజీనామా చేశానని తెలిపారు. అవినీతి ఆరోపణలపై సమాధానాలు ఇచ్చుకోవాలని వారిని కోరడం తప్పా? అని నితీశ్ ప్రశ్నించారు.ఓ వైపు తాము అవినీతిని సహించేది లేదని చెపుతూ వస్తున్నప్పుడు, బంధుప్రీతితో సాగే వ్యవహారాలను భరిస్తూ రావాలా? అని నితీశ్ పేర్కొన్నారు. వేరే మార్గం లేకపోవడంతోఏ ఘట్‌బంధన్ నుంచి బయటపడ్డట్లు తెలిపారు. ప్రధాని మోడీకి 2019లోనూ సరితూగే నేత మరెవ్వరూ లేరని ఈ సందర్భంగా నితీశ్ కొనియాడారు. ఆర్జేడీ వారు అదేపనిగా మోడీకి వ్యతిరేకంగా అభ్యంతరకర ప్రకటనలు చేశారని, అయితే కూటమిలో ఉన్నందున తాము వారిని ఏమీ అనలేదని, తాను కానీ జెడియూలోని ఇతరులు ఎవరు కానీ ఆర్జేడీ సుప్రీంపై పల్లెత్తు మాట్లా అనలేదని స్పష్టం చేశారు. లౌకికవాదం గురించి ప్రస్తావించగా నితీశ్ స్పందిస్తూ లౌకిక వాదం అంటే వేలాది కోట్ల రూపాయలను వెనుకేసుకురావడమా? అని ప్రశ్నించారు. అయినా తన లౌకికవాదం గురించి ఇతరుల సర్టిఫికెట్లు అవసరం లేదన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలలో జెడియూ మద్దతు ప్రతిక్షాల అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీకే ఉంటుందా? అని అడగ్గా, ఉంటుందని ఇప్పటికే ఆయనకు మాట ఇచ్చామని నితీశ్ తెలిపారు.

ఆన్‌లైన్ గేమ్ అంతం చేసింది

భవంతిపై నుంచి దూకి బాలుడు మృతి



ముంబై: దుసాహసం సేయకురా డింభకా.. ప్రైజ్‌మనీ సంగతేమో కానీ నిండైన పసిప్రాణాలు పోతాయి.. ఈ హెచ్చరికలను ఖాతరు చేయని ఓ బాలుడు వికృత వీడియో గేమ్‌కు బలయ్యాడు. ముంబైలోని అంధేరీ ప్రాంతంలో నివసించే 14 ఏళ్ల బాలుడు మన్‌ప్రీత్ సింగ్‌కు వీడియోగేమ్‌లంటే పిచ్చి. తాజాగా వచ్చిపడ్డ వీడియోగేమ్ బ్లూ వేల్ ఛాలెంజ్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ బాలుడు వీడియో గేమ్‌లో చెప్పినట్లుగా చేశాడు. తాముండే ఏడంతస్తుల మేడ టెర్రస్ నుంచి కిందికి దూకాడు. దీంతో అక్కడికక్కడే తలపగిలి మృతి చెందాడు. ఆన్‌లైన్ వీడియోగేమ్‌గా దాపురించిన బ్లూ వేల్ ఛాలెంజ్ మత్తుకు అలవాటుపడ్డ ఈ బాలుడు వరుసగా 50 రోజులుగా ఈ గేమ్ ఆడుతున్నాడు. ఈ గేమ్ నిర్వాహకులు పోటీలో పాల్గొనేవారికి రోజువారి చేయాల్సిన పని గురించి సంకేతాలు ఇచ్చేవారు. ఫైనల్స్‌కు చేరిన వారు ఆత్మహత్య చేసుకోవాలని, దీనిని రక్తి కట్టించి, ఎంతబాగా చనిపోతారనేదానిని బట్టి విజేతలను ఎంపిక చేసి బహుమతి ఇస్తామని ప్రకటించారు. మన్‌ప్రీత్ సింగ్ శనివారం సాయం త్రం ఏడవ అంతస్తు పై భాగానికి చేరుకున్నాడు. మొబైల్ ఫోన్‌లోని కెమె రాను ఆన్‌చేసి పై నుంచి కిందికి దూకాడు. దీనితో అక్కడికక్కడే చనిపో యాడు. విదేశాలలో వందలాది మంది ఈ ఆటలో పడి తమ ప్రాణాలు తీసుకున్నారు. అయితే భారతదేశంలో ఈ వెర్రి ఆట చేష్టలలో ఆత్మహ త్యకు పాల్పడ్డ తొలి కేసుగా మన్‌ప్రీత్ ఉదంతం నమోదు అయింది. నగర పోలీసు అధికారి ఎన్‌డి రెడ్డి ఈ ఘటనపై స్పందించారు. ప్రత్యక్ష్య సాక్షి ఇచ్చిన వివరణను నమోదు చేసినట్లు, ఎడిఆర్ (ప్రమాదంలో మృతి నివేదిక)ను దాఖలు చేసినట్లు తెలిపారు.

బ్లూ వేల్ గేమ్ అంటే..? :

ఈ బ్లూవేల్ గేమ్ తొలుత రష్యాలో పుట్టింది. ఇది అత్యంత ప్రమాద కరమైనది. పోటీలో పాల్గొనేవారికి వరుసగా చేయాల్సిన 50 టాస్క్‌లు అప్పగిస్తారు. వీటికి అంతిమఘట్టంగా సదరు పోటీదారు బిల్డింగ్ టెర్రస్ నుంచి కిందికి దూకాలి. తాము పోటీ నుంచి విరమించుకుంటామనే ఆప్షన్ తుది రౌండ్‌లో ఉండకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వైదొలుగుతా మని అంటే వెళ్లితే వెళ్లండి కానీ ఇంటివారు సురక్షితంగా ఉండరని బెదిరిస్తున్నారు. దీనితో విధిలేక తుది రౌండ్‌లో దిగిన వారు తాము పై నుంచి దూకుతున్నట్లుగా తెలిపే ఫోటోలను తమ కెమెరా సెల్ ద్వారా బంధించి పొందుపర్చాలి. ఇక తొలి దశలో ఈ పోటీదార్లు రోజూ హారర్ సినిమాలు చూడాలి. అంతా నిద్రపోతున్న సమయంలో మేల్కొనాలి. తమను తాము గాయపర్చుకుంటూ ఉండాలి.

మళ్లీ చైనా చొరబాటు

తాజాగా ఉత్తరాఖండ్‌లోని చమోలీలో అడుగు.. పశువుల కాపరులకు బెదిరింపులు

న్యూఢిల్లీ: చైనా సైనిక దళాలు భారత భూభాగంలోకి కిలో మీటరు మేరకు చొరబడ్డాయి. అంతేకాక ఉత్తరాఖండ్‌కు చెందిన చమోలీ జిల్లాలోని బారాహోతి ప్రాంతంలో పశువులను మేపుకుంటున్న పశుకాపరులను అక్కడి నుంచి ఖాళీ చేసి పొమ్మంటూ చైనా పిఎల్‌ఎ సైనికులు బెదిరించారు. ఈ ఘటన జులై 25న జరిగింది. పేరు తెలుప నిరాకరించిన అధికారులు ఈ విషయాన్ని చెప్పారు. సిక్కిం సమీపంలోని డోక్లాం వద్ద భారత్, చైనా సైనికుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఉత్తరఖండ్ రాజధాని డెహ్రాడూన్‌కు దాదాపు 140 కిలో మీటర్ల దూరంలో 80 చకిమీ. ఏటవాలుగా ఉన్న పచ్చికబయలు ప్రాంతం బారాహోతి. ఇది మూడు సరిహద్దు పోస్ట్‌లలో ఒకటి. దీనిని 'మిడిల్ సెక్టార్' అని పిలుస్తారు. ఇందులో ఉత్తర్ ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరఖండ్ ఉన్నాయి. ఇదో నిస్సైనికీకరణ మండలం. ఇక్కడ ఇండోటిబెటన్ సరిహద్దు పోలీసు(ఐటిబిపి) జవానులు ఆయుధాలు ఉపయోగించడానికి వీలులేదు. బారాహోతిని 1958లో వివాదాస్పద ప్రాంతంగా భారత్, చైనాలు గుర్తించాయి. ఏ పక్షమూ తన దళాలను పంపడానికి వీలులేదు. 1962 యుద్ధంలో సైతం చైనా పిఎల్‌ఎ మిడిల్ సెక్టార్‌లోకి ప్రవేశించలేదు. నాడు చైనా దళాలు పశ్చిమ(లడఖ్), తూర్పు(అరుణాచల్ ప్రదేశ్)సెక్టార్లపైనే దృష్టి పెట్టింది. ఆ యుద్ధం తర్వాత ఐటిబిపి జవానులు ఆయుధాలుతోనైతే గస్తీ తిరుగుతున్నారు కానీ దాడికి దిగని పద్ధతిలో... తుపాకుల బ్యారెల్లను నేలకు అభిముఖంగా ఉంచి. సరిహద్దు వివాదం పరిష్కార చర్చల సందర్భంగా బారాహోతి, కౌరిల్, హిమాచల్‌ప్రదేశ్‌లోని శిప్కి మూడు పోస్ట్‌లలోనూ ఐటిబిపి దళాలు ఆయుధాలు ధరించి తిరగవని 2000 జూన్‌లో భారత్ ఏకపక్షంగా తీర్మానించింది. బారాహోతి పచ్చికబయలు భూముల్లోకి ఐటిబిపి జవానులు సాదా దుస్తులలోనే వెళ్లి గస్తీ తిరుగుతుంటారు. సరిహద్దు గ్రామాలలోని భారత పశుకాపరులు తమ గొర్రెలు మేపుకోడాన్ని, టిబెట్‌కు చెందిన ప్రజలు తమ యాక్‌లను మేపుకోడాన్ని గమనిస్తుంటారు.

ఒడిశాలో పిడుగుపాటుకు 14 మంది మృతి

భువనేశ్వర్: ఒడిశాలో సోమవారం పిడుగుపాటుకు 16 మంది మృతి చెందారు. దీనితో రాష్ట్రంలో పిడుగుపాట్లకు మృతుల సంఖ్య రెండురోజుల వ్యవధిలో 34కు చేరింది. రాష్ట్రంలో భారీ వర్షాల సందర్భంగా వ్యవసాయ కూలీలు ఎక్కువగా బాధలకు గురి అవుతున్నారు. కటక్,సంబల్పూరు, కుర్దా, పురి మయూర్‌బంజ్, దియోగర్, అంగుల్ వంటి పలు జిల్లాలో పలు చోట్ల ఉరుములు మెరుపులతో భారీ స్థాయిలో పిడుగులు పడ్డాయి. పంటపొలాల్లో పనులలో ఉండగా పిడుగులు పడి వ్యవసాయ కూలీలు చనిపోతున్నారు.

వేతనాలపై ఎఐసిటిఇకి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ: ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలలో సిబ్బంది వేతనాలు గురించి సుప్రీంకోర్టు సోమవారం స్పందించింది. ఈ సిబ్బందికి వేతనాల క్రమబద్ధీకరణ, సకాలంలో వేతనాల చెల్లింపుల అంశాన్ని పట్టించుకుని, ఓ నిర్ణయం తీసుకోవాలని సాంకేతిక విద్యా నియంత్రణ సంస్థ (ఎఐసిటిఇ)ని ఆదేశించింది. దేశంలో పలు ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలలో బోధనా బోధనేతర సిబ్బంది పరిస్థితి దారుణంగా ఉందని, వారికి సరిగ్గా వేతనాలు అందడం లేదని దాఖలు అయిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జెఎస్ ఖేహర్‌తో కూడిన ధర్మాసనం విచారణ ముగించి, రూలింగ్ వెలువరించింది. సంబంధిత పిటిషన్‌ను విజ్ఞప్తిగా పరిగణనలోకి తీసుకుని సాంకేతిక విద్యా సంస్థ తగు నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. కాలేజీల నిర్వహణ, నియంత్రణకు సంబంధించి తగు అధికారాలు ఉన్న సంస్థగా దీనిపై సరైన నిర్ణయం తీసుకోవాలని, సరైన చర్యను చట్టాలకు అనుగుణంగా తీసుకోవల్సి ఉందని ధర్మాసనం తెలిపింది.



పశ్చిమ బెంగాల్‌ను వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ధాటికి నదులు, వాగులు ఉప్పొంగుతున్నాయి. సోమవారంనాడు వెస్ట్ మిడ్నాపూర్ జిల్లాలోని ఓ ఇళ్లు పూర్తిగా నీటమునిగిన దృశ్యం

ఆర్‌ఎస్‌ఎస్, సిఐటియు ఆఫీస్‌లపై దాడులు

కొట్టాయం: కేరళలోని కొట్టాయం పట్టణంలో తాజాగా మరోసారి హింస్మాతక ఘటనలు చోటు చేసుకున్నాయి. సిపిఐ(ఎం) ప్రజా సంఘమైన సిఐటియు జిల్లా కమిటీ కార్యాలయంపై రాళ్లు విసరగా, ఆర్‌ఎస్‌ఎస్ ఆఫీస్‌పై పెట్రో బాంబు వేశారు. కొట్టాయం పట్టణంలోని తిరునక్కరలో ఉన్న ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా కార్యాలయంపై సిపిఐ(ఎం) కార్యకర్తలు పెట్రోల్ బాంబు విసిరారని బిజెపి జిల్లా శాఖ ఆరోపించింది. బాంబు ధాటికి భవనం పెద్ద మొత్తంలో దెబ్బతిన్నదని పేర్కొంది. అయినప్పటికీ ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కార్యాలయాలకు పోలీసులు భద్రతను కల్పించే చర్యలు తీసుకోలేదని తీవ్రంగా విమర్శించింది. అదే విధంగా ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత 2.30 గంటలకు ఐదుగురు వ్యక్తులు మూడు మోటార్ సైకిళ్లపై వచ్చి సిఐటియు ఆఫీస్‌పై రాళ్లు విసిరినట్లు తాము భావిస్తున్నామని పోలీసులు చెప్పారు. బాంబుదాడికి కార్యాలయం కిటికీలు ధ్వంసమయ్యాయన్నారు. దాడిని సిపిఐ(ఎం) కొట్టాయం జిల్లా కార్యదర్శి విఎన్ వాసవన్ ఖండించారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలే దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఆదివారం బిజెపి చేపట్టిన హర్తాళ్ సందర్భంగా సిపిఐ(ఎం), దాని అనుబంధ సంఘాల పబ్లిసిటీ బోర్డులు, హోర్డింగ్‌లను కూడా వారే ధ్వంసం చేశారన్నారు. అయితే ఈ ఘటనకు సంబంధించి 8 మంది బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలను కస్టడీలోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. దుండగులు లక్ష్యంగా చేసుకున్న కార్యాలయాలను కొట్టాయం జిల్లా పోలీస్ చీఫ్ ఎన్. రామచంద్రన్ పర్యటించారు. ఆ ఆఫీసులకు భద్రతను పెంచినట్లు పోలీసులు చెప్పారు. గత కొన్ని రోజులుగా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, సిపిఐ(ఎం) కార్యకర్తల మధ్య ఘర్షణలు తలెత్తుతున్న విషయం తెలిసిందే.



జుమా వ్యతిరేక కూటమిలో ఇలా గాంధీ

జోహన్స్‌బర్గ్ : అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న దక్షిణాఫ్రికా అధ్యక్షుడు జాకబ్ జుమా పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేస్తున్న కూటమిలో మహాత్మాగాంధీ మనుమరాలు ఇలా గాంధీ చేరారు. ఆమె చాలా కాలంగా దక్షిణాఫ్రికాలో నివసిస్తున్నారు. ఆగ స్టు 8న 'అవిశ్వాస జాతీయ దినోత్స వం'కు దక్షిణాఫ్రికా పౌరులు మద్దతు ఇవ్వాలని పౌర సామాజిక సంస్థల కొత్త కూటమి 'ఫ్యూచర్ సౌత్ ఆఫ్రికా' పిలుపునిచ్చింది. ఈ కూటమిని ఓ గ్రూప్ నడిపిస్తోంది. ఈ గ్రూప్‌లో షీలా సిస్లు, మౌసో సిమాంగ్, జ్వెలిన్జిమా వవి, ఇలా గాంధీ, వేన్ దువెనగె, సిఫో పిట్యానా ఉన్నారు. దక్షిణాఫ్రికా పార్లమెంట్‌లో ఆగస్టు 8న అధ్యక్షుడు జాకబ్ జుమాకు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం పెట్టబోతున్నారు. ఇదివరలో అనేక అవిశ్వాస తీర్మానాలు పెట్టినప్పటికీ జుమా నెగ్గుకొచ్చారు. ఇదిలాఉండగా జుమాను పదవి నుంచి తప్పించే విధి పార్లమెంటు సభ్యులదని ఫ్యూచర్ సౌతాఫ్రికా తెలిపింది.

కొరియాల గగన తలంపై బాంబర్లు

సియోల్: కొరియా ద్వీపకల్పంపై అమెరికా రెండు సూపర్ సానిక్ బాంబర్లను విహరింప చేసింది. ఈ బి1 బాంబర్ల వెంట దక్షిణ కొరియా జెట్ యుద్ధ విమానాలు కూడా విహరించాయి. ఖండాంతర క్షిపణి పరీక్షను ఇటీవల జరిపిన ఉత్తర కొరియాపై బల ప్రదర్శనకు ఈ విమానాలను కొరియా గగనతలంపైకి అమెరికా పంపింది. అలాస్కాలో క్షిపణి రక్షణ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించినట్లు కూడా అమెరికా ప్రకటించింది. దక్షిణ కొరియా రాజధాని సియోల్ సమీపంలోని వైమానిక స్థావరం నుంచి అమెరికా బి1 బాంబర్లు బయలుదేరాయి. అవి గగన విహారం తర్వాత గువాంలోని ఆండర్‌సన్ వైమానిక దళ స్థావరానికి తిరిగి వచ్చినట్లు అమెరికా పసిఫిక్ ఎయిర్ ఫోర్స్ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా ఉత్తర కొరియాతో చర్చలు జరిపే తరుణం మించిపోయిందని అమెరికా సోమవారం నాడు పేర్కొంది. ఉత్తర కొరియా తాజా అంతర్జాతీయ ఖం డాంతర క్షిపణి పరీక్షపట్ల ఐక్య రాజ్య సమితి స్పందనను అమెరికా తప్పుపట్టింది.

పాక్, భారత్ మధ్య తటస్థ వైఖరి

వాషింగ్టన్: సింధు జలాల ఒప్పందం కింద భారత దేశపు జల విద్యుత్ ప్రాజెక్టులలో రెండింటికి సంబంధించిన వివాదాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని ప్రపంచ బ్యాంకు సూచించింది. ఈ వివాదంలో తాను తటస్థ వైఖరి అవలంభిస్తానని, ఇరు దేశాలకు సమస్య పరిష్కారంలో సహాయ పడతానని హామీ ఇచ్చింది. ఇక్కడ ఈ అంశంపై జరిగిన చర్చలపట్ల ప్రపంచ బ్యాంక్ హర్షం ప్రకటించింది. వాషింగ్టన్‌లో బ్యాంక్ ఆధ్వర్యంలో జరిగిన చర్చలకు భారత్, పాకిస్థాన్‌లు హాజరు కానుండడంపట్ల బ్యాంకు అధికారి అనెట్టీ డిక్సన్ హర్షం ప్రకటించారు. అమెరికాలో భారత రాయబారి నవతేజ్ సర్నాకు డిక్సన్ ఈ మేరకు లేఖ ఇచ్చారు.

కాబూల్‌లో ఇరాక్ దౌత్య కార్యాలయంపై ఐఎస్ దాడి

నలుగురు ఉగ్రవాదులు మృతి

కాబూల్: అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లో ఉన్న ఇరాక్ దౌత్యకార్యాలయాన్ని లక్ష్యం చేసుకుని ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద గ్రూప్ సోమవారం దాడి చేసింది. గేటు బయట ఆత్మాహుతి బాంబరు తనను తాను పేల్చేసుకున్నాడు. తర్వాత ముగ్గురు ఉగ్రవాదులు తుపాకులతో భవనంలోకి దూసుకెళ్లారు. అఫ్గాన్ భద్రతా బలగాలకు, ఐఎస్ ఉగ్రవాదులకు మధ్య దాదాపు నాలుగు గంటలపాటు కాల్పులు జరిగాయి. భద్రతా బలగాలు ఉగ్రవాదులందరినీ హతమార్చారు. ఈ దాడిలో ఇరాక్ దౌత్యకార్యాలయంలో పనిచేసే ఇద్దరు అఫ్గాన్ ఉద్యోగులు చనిపోయారని, ముగ్గురు పోలీసులకు గాయాలయ్యాయని అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రతినిధి నజీబ్ డానిష్ విలేకరులకు తెలిపారు. ఈ దాడిపి అఫ్గాన్ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ ఖండించారు.


రైలు ప్రయాణికులకు నాణ్యమైన ఆహారం అందించాలి : వినోద్‌కుమార్

మన తెలంగాణ/హైదరాబాద్ : రైళ్ళలో ప్రయాణికులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, ఇందుకోసం తరచూ తనిఖీలను నిర్వహించి పరీక్షించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ ఆదేశించారు. ఈ మేరకు సోమవారం రైల్ నిలయం నుంచి అన్ని జోన్‌లలోని ముఖ్య శాఖల అధిపతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైళ్లలో, రైల్వే స్టేషన్‌లలో క్యాంటిన్‌లలో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని, అనధికార వెండర్‌లను నివారించాలని సూచించారు. తనిఖీల కోసం అవసరమైతే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పిఎఫ్), టికెట్ తనిఖీ ఇన్‌స్పెక్టర్ల సహాయాన్ని తీసుకోవాలని సూచించారు. అదే విధంగా రిజర్వేషన్ భోగీలలోని ప్రయాణికులకు ఇచ్చే బెడ్‌షీట్‌లు, బ్లాంకెట్ల నాణ్యతపై కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైల్వే ప్రయాణికులకు ఎన్ని బ్లాంకెట్లు, దుప్పట్లను వినియోగిస్తున్నారు, ఆయా ప్రాంతాలలోని లాండ్రీలలో ఎంత మేర వీటిని శుభ్రం చేసే మిషన్లు ఉన్నాయన్న విషయాన్ని బేరీజు వేయాలని ఆదేశించారు. ప్రయాణికుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వస్తున్నాయి, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారన్న అంశాలను తెలుసుకున్నారు. ప్రయాణికులు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు.

టిఎస్ఆర్‌టిసికి తగ్గిన నష్టాలు

మన తెలంగాణ/హైదరాబాద్: టిఎస్ఆర్‌టిసి తన మొదటి త్రైమాసిక బడ్జెట్‌లో కొంత వరకు నష్టాన్ని తగ్గించుకుంది. గత ఆర్థిక సంవత్సర మొదటి త్రైమాసికంతో పోలిస్తే ప్రస్తుతం రూ.44.80 కోట్ల వరకు నష్టాన్ని తగ్గించుకుంది. 201617 జూన్ వరకు రూ. 127.36 కోట్లు నష్టంలో ఉండగా, ప్రస్తుతం 2017 జూన్ వరకు రూ. 82.56 కోట్లకు చేరింది. ఈ మేరకు ఆర్‌టిసి తన త్రైమాసిక ఆర్థిక పరిస్థితిపై సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. హైదరాబాద్, కరీంనగర్ జోన్ల పరిధిలోని గ్రామీణ డిపోలలో 201617లో రూ. 38.41 కోట్ల నష్టం ఉండగా, 2017 జూన్ వరకు నష్టాన్ని అధిగమిస్తూ అదనంగా రూ. 6.61 కోట్ల ఆధాయాన్ని గడించింది. కాగా గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో 201617 ఆర్థిక సంవత్సరంలో రూ. 87.95 కోట్ల నష్టం ఉండగా, అదనంగా రూ.1.22 కోట్లతో కలిపి మొత్తం నష్టం రూ.89.17 కు పెరిగింది. 201617 సంవత్సరంలో హైదరాబాద్, కరీంనగర్ జోన్ల పరిధిలోని 19 గ్రామీణ డిపోలు లాభాలలో ఉండగా, ప్రసుతం 32 డిపోలు లాభాల బాట పట్టాయి. అలాగే 68 గ్రామీణ డిపోలలో 64 డిపోలలో ఆర్థిక పరిస్థితి సంతృప్తిరంగానే ఉన్నట్లు తెలిపింది. మొత్తంగా రూ.128.22 కోట్ల రెవెన్యూ పెరిగిందని, డిఎ, ఇంక్రిమెంట్లు కూడా పెరిగాయని స్పష్టం చేసింది.

మహిళలకు సందేశాన్నిచ్చే 'ఐ కంప్లిట్ మి'



మన తెలంగాణ/హైదరాబాద్: నగరానికి చెందిన మహిళా రచయిత షీలా రామ్ మోహన్ రాసిన 'ఐ కంప్లిట్ మి' అనే వినూత్నమైన నాన్‌ఫిక్షన్ రచనను స్వీయ ప్రచురణ సంస్థ నోషన్ ప్రెస్ ప్రచురించింది. ఈ సందర్భంగా పుస్తక రచయిత షీలా మాట్లాడుతూ.. 'నేను నిజమైన ప్రేమనే విశ్వసిస్తాను. బయటి సంబంధాల కోసం జీవితంలో ఎక్కువ భాగం ఎదురుచూస్తుంటాం. మన జీవితంలో ఎంతో ప్రత్యేకమైన తొలి వాలంటైన్స్‌ను మాత్రం నిర్లక్ష్యం చేస్తాం. మన సంతోషాల తాళపు చెవిని ఎప్పుడూ ఇంకొకరి జేబులో ఉంచకూడదు. మనల్ని మనం ప్రేమించుకోవాలి' అని చెప్పారు.

'పేపర్‌బాయ్' యాప్ ఆవిష్కరణ

మన తెలంగాణ/హైదరాబాద్: బెంగళూరుకు చెందిన జొన్నా వెంకట కార్తీక్ 18ఏళ్ల వయస్సులో తన 15 నెలల అంకురిత కృషితో పేపర్ బాయ్ మొబైల్ యాప్ వ్యవస్థాపకుడిగా అవతరించారు. తెలంగాణకు ఎంతో కీలక మార్కెట్‌గా మారిన ఈ యాప్‌లో 400కు పైగా జాతీయ వార్తా పత్రిక లు, మ్యాగజైన్లను పొందుపర్చారు. ఈ యాప్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా కార్తీక్ రాజా మాట్లాడుతూ.. 'ఏ భాషలోకి వెళ్లేందుకైనా వీలు కల్పించడం జరిగింది. ఈ యాప్‌లో పాప్ అప్ యాడ్స్ అడ్డంకులు ఉండవు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మోడ్‌లో ఇప్పటి మొబైల్ అప్లికేషన్లకు అనుగుణంగా యాప్ సులభంగా పనిచేస్తుంది' అని చెప్పారు.



వెనిజులాలో ఆందోళనలు హింసాత్మకం

అధ్యక్షుడు మదురోకు తీవ్ర వ్యతిరేకత

కారకాస్: వెనిజులాలో మొదలైన కొత్త నిరసనలు హింసాత్మకంగా మారాయి. అధ్యక్షుడికి వ్యతిరేకంగా నాలుగు నెలల నుంచి జరుగుతున్న ఆందోళనల్లో దాదాపు 120 మంది చనిపోయారు. వివాదాస్పద శాసనసభ ఎన్నికల అనంతరం రాజ్యాంగ సవరణకు అధ్యక్షుడు నికోలస్ మదురోకి పూనుకోవడంతో దేశీయంగా, అంతర్జాతీయంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆదివారం జరిగిన ఎన్నికల్లో తాను విజయం సాధించానని, తనకు 41.5 శాతం ఓట్లు పోలయ్యాయని మదురో చెప్పుకున్నారు. అమెరికా పాలకవర్గం ఆంక్షలు విధిస్తానన్న ముప్పుతో సహా అంతర్జాతీయంగా కూడా మదురోకు వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రతిపక్ష శాసనకర్తల అధికారాన్ని నీరుగార్చే కొత్త 'రాజ్యాంగ సభ'ను వామపక్ష నాయకుడైన మదురో ప్రోత్సహిస్తున్నారు. నిరసనకారులు ఆదివారం దేశవ్యాప్తంగా పోలింగ్ స్టేషన్లపై, వీధి దిగ్బంధనాలపై దాడులు నిర్వహించారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు కారకాసులో కాల్పులు జరిపాయి. 'ప్రతిపక్షాల బాయ్‌కాట్, దేశంలో అశాంతి ఉన్నప్పటికీ పార్లమెంటు ఎన్నికల్లో 80 లక్షలకు పైగా ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు, ఇది అసాధారణ టర్నవుట్ 'అని జాతీయ ఎన్నికల మండలి తెలిపింది. సామ్యవాద అధ్యక్షుడు నికోలస్ మదురో ప్రతిపక్షాల నియంత్రణలో ఉన్న కాంగ్రెస్‌ను రద్దు చేసేందుకు రాజ్యాంగ సవరణకు పూనుకున్నారు. 'ఇది వెనిజులా ప్రజల స్వీయ నిర్ణయాధికారాన్ని తక్కువ చేస్తుంది' అని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి హీథర్ నౌర్ట్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వెనిజులా పార్లమెంటు ఎన్నికలను ఐరోపా సంఘం, కెనడా, లాటిన్ అమెరికా, అర్జెంటీనా, బ్రెజిల్ కొలంబియా, మెక్సికోలు కూడా ఖండించాయి. కొత్త శాసనసభ ఆలోచనను 70 శాతం మంది వెనిజులా ప్రజలు వ్యతిరేకిస్తుండగా, 80 శాతం మంది మదురోను తిరస్కరిస్తున్నారు. అతడి పదవీ కాలం 2019తో ముగియనుంది. మియా మీ, మాడ్రిడ్, వివిధ లాటిన్ అమెరికన్ నగరాలలో కూడా వెనిజులా ప్రజలు నిరసన ప్రదర్శించారు.

అబ్బాసీపైనా అవినీతి కేసు

2015లో అకౌంటబిలిటీ బ్యూరో నమోదు



ఇస్లామాబాద్ : పాక్ తాత్కాలిక ప్రధాని అభ్యర్థి షాహిద్ ఖాకాన్ అబ్బాసీపై రూ. 220 బిలియన్ అవినీతి కేసులో దర్యాప్తు జరగనున్నట్లు ఆ దేశపు జాతీయ అకౌంటబిలిటీ బ్యూరో (ఎన్ఎబి) చెప్పింది. ఒక ఎల్ఎన్‌జి కాంట్రాక్ట్ వ్యవహారంలో ఈ అవినీతి చోటు చేసుకున్నట్లు పేర్కొంది. మీడియాలో ఈ మేరకు వార్తలు వెలువడ్డాయి. అబ్బాసీ పూర్వపు పెట్రోలియం మంత్రి. ఎన్ఎబి 2015లో ఈ కేసుని నమోదు చేసింది. ఎల్ఎన్‌జి దిగుమతి కాంట్రాక్ట్ లో అవినీతికి సంబంధించిన కేసు అదని డాన్ న్యూస్ తెలిపింది. ఈ కేసులో మాజీ పెట్రోలియం కార్యదర్శి అబిద్ సయీద్, ఐఎస్‌జిఎస్ మేనేజింగ్ డైరెక్టర్ మొబిన్ సౌలత్, ప్రయివేటు సంస్థ 'ఎంగ్రో' అధిపతి ఇమానుల్ హక్ తదితరులు నిందితులు. మంగళ వారం నాడు నూతన ప్రధానిగా అబ్బాసీ ఎన్నిక కావచ్చు. ఈ కేసు నిందితులు అందరి పేర్లను ఎగ్జిట్ కంట్రోల్ లిస్ట్ (ఇసిఎల్) లో చేర్చే క్రమం సాగుతోంది.

'సుప్రీంకోర్టుకు ఇమ్రాన్ తప్పుడు పత్రాలు'

ప్రతిపక్ష నాయకుడు ఇమ్రాన్ ఖాన్ తనపై గల విదేశీ నిధుల కేసులో తప్పుడు పత్రాలను సుప్రీం కోర్టుకు సమర్పించినట్లు మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ పార్టీ (పిఎంఎల్ఎన్) సోమ వారం నాడు ఆరోపించింది. ఆ కేసులో అవినీతి రుజువు అయితే రాజీనామా చేస్తానని ఖాన్ ప్రకటించినట్లు కూడా ఆ పార్టీ పేర్కొంది. ఇమ్రాన్ పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ పార్టీ అధ్యక్షుడు. సుప్రీంకోర్టు నవాజ్ షరీఫ్‌ను పనామా పేపర్ల కేసులో అనర్హునిగా ప్రకటించడం అవినీతిపై పాకిస్థాన్ విజయమని పేర్కొంటూ ఇమ్రాన్ పార్టీ సోమవారం నాడు కోర్టుకు కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమాన్ని జరిపింది.

వాణిజ్యంతో ముడిపెట్టవద్దు : చైనా

బీజింగ్: ఉత్తర కొరియా అణు కార్యక్రమంపై చర్చల అంశాన్ని వాణిజ్యంతో అమెరికా ముడిపెట్టకూడదని చైనా సోమవారం నాడు సూచించింది. ఉత్తర కొరియాపై ఎటువంటి చర్యకూ చైనా సిద్ధపడకపోవడాన్ని ట్రంప్ విమర్శించిన తర్వాత ఈ ప్రకటన చైనా చేసింది. ముఖ్యంగా అమెరికాతో వాణిజ్య వల్ల ఎంతో లాభపడిన చైనా స్పందించకపోవడాన్ని ట్రంప్ విమర్శించారు.

రష్యాలో అమెరికా దౌత్య సిబ్బంది కోత

మాస్కో: రష్యాలోని అమెరికా దౌత్య సిబ్బందిని తగ్గించి వేయాలన్న నిర్ణయాన్ని మాస్కో సోమవారం నాడు సమర్థించుకుంది. ట్రంప్ సారథ్యంలోని అమెరికాతో సంబంధాలు మెరుగుపడతాయన్న ఆశలు రష్యా ప్రభుత్వానికి లేని నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. రష్యాలో అమెరికా దౌత్య సిబ్బంది సంఖ్యను బాగా తగ్గించుకోవాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ సూచించారు. అమెరికా కాంగ్రెస్ విధించిన తాజా ఆంక్షలను ఖండిస్తూ ఆయన ఈ సూచన చేశారు. రష్యా దాదాపు 755 మంది అమెరికా దౌత్య సిబ్బందిని వెనక్కి పంపబోతోంది. ఒకేసారి ఇంతమంది అమెరికా సిబ్బందిని రష్యా తగ్గించడం ఇదే ప్రథమం.


అక్టోబర్ తరువాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి : పవన్



అమరావతి: అక్టోబర్ తరువాత నుంచి ప్రత్యక్ష రాజకీయాలపై దృష్టిరిస్తానని జనసేన అధినేత, ప్రముఖ సినీనటుడు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఉద్దానం కిడ్నీ సమస్యలపై సోమవారం ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయ్యారు అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. దశాబ్దాలుగా శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో ఉన్న కిడ్నీ సమస్యను మీడియా ముందుకు తీసుకొచ్చిందని, తన బాధ్యతగా అక్కడ పర్యటించి బాధితుల ఆవేదనను ప్రపంచానికి తెలియజెప్పానన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుల ఆవేదనను ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియజేగా, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. మనుషుల ప్రాణాలు కోల్పోయే పరిస్థితుల్లో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే అది దిగజారుడుతనమే అవుతుందని, రాజకీయ లబ్ధికోసం విపక్షాలను విమర్శించుకుంటూ పోతే అసలైన బాధితులకు మేలు జరగదన్నారు. ఇలాంటి అంశాలపై మానవతా కోణంలోనే ఆలోచించి ముందుకెళ్లాలను సూచించారు. సమాజానికి మేలు చేసే, మనుషుల్ని ఏకం చేసే రాజకీయాలు కావాలి. మనుషుల్ని ఒకరీతిన ఉంచే రాజకీయ విధానం రావాలి. ఉద్దానం సమస్యపై నేను ఎంచుకున్న మార్గమిదే. ఇప్పటికే ఉద్దానం కిడ్నీ సమస్యపై కొంత పరిశోధన జరిగింది. సిఎం కూడా నిధులు కేటాయించారని ఆయన చెప్పారు. ఇప్పటికే ఉన్న కిడ్నీ సమస్యకు తోడు అక్కడి పిల్లల్లో ఎదుగుదల లేదని, హార్వర్డ్‌లో దీనిపై తాను మాట్లాడినపుడు అక్కడి వైద్యబృందం పరిశోధన చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. ఉద్దానంలో కిడ్నీ సమస్యను పూర్తిగా రూపుమాపడమే జనసేన లక్ష్యమని ప్రకటించారు.

ఇప్పటివరకు తాను అప్పుడప్పుడు మాత్రమే రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నానని, అక్టోబర్ తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి పూర్తిస్థాయిలో అన్ని సమస్యలపైనా పోరాటం చేస్తానని పేర్కొన్నారు. తమ పార్టీ నిర్మాణానికి సంబంధించి సదస్సులు తెలంగాణలో పూర్తయ్యాయి. ఎపిలో రెండు, మూడు జిల్లాల్లో ఇంకా చేయాల్సి ఉందన్నారు. అక్టోబర్ నుంచి అధిక శాతం ప్రజా సమస్యలపైనే పనిచేస్తా, ప్రజా సమస్యల్ని తెలుసుకొనేందుకు ప్రయత్నిస్తా, ప్రస్తుతం తన చేతిలో ఉన్న సినిమా పనులు కూడా అయిపోతున్నాయి. కాగానే రెండు, నుంచి మూడు వంతుల భాగం రాజకీయాలకే కేటాయించబోతున్నానని ఉద్ఘాటించారు. తనకు కులాలు, మతాలు, ప్రాంతాలతో పనిలేదని, కానీ ప్రస్తుతం రాజకీయాల్లోకి వచ్చాను గనక అలాంటి సమస్యలపైనా మాట్లాడాల్సి వస్తోందన్నారు. కాపు రిజర్వేషన్ల అంశం చాలా సున్నితమైనదని, ఈ డిమాండ్ కొన్ని దశాబ్దాలుగా ఉన్నప్పుడు నిరంతర పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, కానీ.. కాంగ్రెస్ హయాంలో ఆ పోరాటానికి ఎందుకు బ్రేక్ పడిందో ఆలోచించుకోవాన్నారు. రిజర్వేషన్లు మేనిఫెస్టోలో పెట్టినప్పుడు లేని ఇబ్బందులు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయో ఆలోచించాలన్నారు. ప్రజల్ని రెచ్చగొట్టే రాజకీయాలు చేయకూడదని, కష్టనష్టాలు, లోటుపాట్లు ఏవైనా ఉంటే కమిషన్‌కు చెప్పాలన్నారు. తాను కూడా పాదయాత్ర చేసేందుకు సిద్ధంగానే ఉన్నానన్నారు. 2014 నుంచే చేద్దామనుకున్నా, పాదయాత్ర చేసేందుకు అనుకూలంగా ఉందో లేదో చూస్తున్నా, తనను అభిమానించే వారు సహకరిస్తే పాదయాత్ర చేస్తానన్నారు.


సీరియస్‌గా తీసుకున్నాం



అమరావతి: ఉద్దానం కిడ్నీ సమస్యపై ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సినీ నటుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సోమవారం భేటీ అయ్యారు. ఉద్దానం ప్రాంతాన్ని పట్టి పీడిస్తోన్న కిడ్నీ వ్యాధి సమస్యలను పవన్ కల్యాణ్, హార్వర్డ్ వైద్య బృందం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అందుకు సిఎం స్పందిస్తూ శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని, అందుకు తగిన చర్యలు చేపడుతోందని అన్నారు. ఏ వ్యాధికైనా సరైన కారణాలు కన్పిస్తాయని, ఉద్దానం సమస్యకు మాత్రం నిశితమైన కారణాలు స్పష్టంగా చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు. పరిశోధన చేసినవారంతా పలు రకాల కారణాలను చెబుతున్నారన్నారు. దీనిపై అంతర్జాతీయ సదస్సును నిర్వహించి ప్రపంచ శ్రేణి నిపుణుల సలహాలు, సూచనలు తెలుసుకోవాలని యోచిస్తున్నట్లు చెప్పారు. వ్యాధి నివారణ, ముందుజాగ్రత్త చర్యలతో ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు. కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారానికి నిధుల కొరత రానివ్వమని స్పష్టం చేశారు. ఈ సమస్యపై అధ్యయనం కోసం రూ.15 కోట్ల వ్యయంతో పరిశోధనా సంస్థను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, భారతీయ వైద్య పరిశోధన మండలి సంయుక్త నిర్వహణలో శ్రీకాకుళంలో కిడ్నీ వ్యాధుల పరిశోధనా కేంద్రాన్ని ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తామన్నారు. పరిశోధన సంస్థ వ్యయంలో ఐసిఎంఆర్ 50శాతం భరించేందుకు ముందుకొచ్చిందన్నారు. ఏడాదికి రూ.5 కోట్ల చొప్పున మూడేళ్లలో రూ.15 కోట్లు ఖర్చు చంద్రబాబు తెలిపారు. పరిశోధనా కేంద్రానికి మూడేళ్లకు గాను ఒకేసారి నిధులు అందిస్తామన్నారు. ఎన్ని అవసరమైతే అన్ని ఆర్‌ఒ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

'డబుల్' ఇళ్ళకు పదెకరాలివ్వండి

కేంద్రాన్ని కోరిన పద్మారావు



మన తెలంగాణ/న్యూఢిల్లీ: **మన తెలంగాణ**/న్యూఢిల్లీ: సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పేదలకు ఇళ్ల నిర్మాణ స్థలంపై కేంద్ర మంత్రి దత్తాత్రేయతో చర్చించినట్లు తెలంగాణ మంత్రి పద్మారావు తెలిపారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ లాలాపేట రైల్వే శాఖకు చెందిన 10 ఎకరాల స్థలాన్ని డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి ఇప్పించాల్సిందిగా దత్తాత్రేయని కోరినట్లు వెల్లడించారు. ఇండ్ల నిర్మాణానికి రైల్వే భూమిని ఇవ్వాలని రైల్వే మంత్రి సురేష్‌ప్రభును సీఎం కేసీఆర్ కోరినట్లు తెలిపారు. రైల్వే భూమిని ఇండ్ల నిర్మాణానికి ఇప్పించాలని దత్తాత్రేయను కోరానని పద్మారావు తెలిపారు. మంగళవారం కేంద్రమంత్రి దత్తాత్రేయతో కలసి కేంద్ర రైల్వే మంత్రి సురేష్ ప్రభును కలిసి రైల్వే భూమిపై చర్చిస్తానన్నారు. రైల్వే భూమి ఇచ్చినందుకు భూమికి భూమి లేదా డబ్బులైనా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆగస్టు 11న మరోసారి మంత్రి కేటీఆర్‌తో కలిసి సురేష్ ప్రభును కలవనున్నట్లు మంత్రి పద్మారావు తెలిపారు. తెలంగాణాలో భవిష్యత్తులో రైల్వే లైన్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ భూమిని కేంద్రానికి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. అనంతరం కేంద్ర మంత్రి దత్తాత్రేయ మాట్లాడుతూ.... సోమవారం సికింద్రాబాద్ శాసనసభ్యుడు, రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి పద్మ రావు బండారు దత్తాత్రేయను కలసి పేదల ఇళ్ల నిర్మాణానికి రైల్వే భూములు ఇప్పించడంలో సహకరించమని కోరారు.

ట్రాన్స్‌జెండర్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

మన తెలంగాణ/హైదరాబాద్ :ట్రాన్స్‌జెండర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అతవాలె తెలిపారు. తమ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చే స్తుందని అన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆ ర్)ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్ల సమస్యలపై రెండు రోజులపాటు జరుగనున్న సదస్సు ప్రారంభోత్సవానికి ఆయ న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాందాస్ అత వాలె మాట్లాడుతూ, ట్రాన్స్‌జెండర్లు వివక్షకు గురవు తుండ టం, విద్య, ఉపాధి సమస్యలు ఎదుర్కొం టుం డటంతో పాటు వారి హక్కుల పరిరక్షణకు బిల్లు తీసుకువచ్చేందుకు కేంద్రం చర్యలు చేపడుతుందని అన్నారు. ప్రతిపాదిత చట్టం ట్రాన్స్‌జెండర్లు గౌరవంగా జీవించేందుకు, వారి హక్కులను కాపాడేందుకు అవసరమైన అన్ని నియమ నిబంధనలతో రూపొందుతుందని ఆయన హామీ ఇచ్చారు.



బొప్పాయిలో రకాలు

బొప్పాయిని అధికంగా పండించే రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, బీహార్, అస్సాం, ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ, తమిళనాడు, కర్నాటక మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఒరిస్సా ముఖ్యమైనవి. మన దేశంలో బొప్పాయి సాగు విస్తీర్ణం లక్షా 80 వేల ఎకరాలు, ఉత్పత్తి సుమారు 25 లక్షల టన్నులు. భారతదేశం బొప్పాయి విస్తీర్ణంలోను, దిగుబడిలోను ప్రపంచంలో మొదటి స్థానం ఆక్రమించింది. తెలుగు రాష్ట్రాల్లో బొప్పాయి సుమారు 35 వేల ఎకరాల్లో సాగు చేయబడుతూ ఎకరాకు 50 టన్నుల చొప్పున సగటు దిగుబడినిస్తోంది. అనంతపురం, కడప, మెదక్, కరీంనగర్, కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో ఎక్కువ విస్తీర్ణంలోను, కోస్తాలో తక్కువ విస్తీర్ణంలోను సాగులో ఉంది.

వాతావరణం: బొప్పాయి ఉష్ణమండలపు పంట. వేసవిలో 32 డిగ్రీల నుంచి 38 డిగ్రీల సెల్సియస్ ఉండే ప్రదేశాల్లో బాగా పెరుగుతుంది. రాత్రి ఉష్ణోగ్రత 1214 డిగ్రీల సెల్సియస్ కంటె తక్కువ ఉంటే తట్టుకొనలేదు.

నేలలు : నీరు నిలవని సారవంతమైన ఎర్రగరపనేలలు, తేలికపాటి నల్లభూములు అనుకూలము. నీరు నిలిచే నేలలు, అధిక చౌడు అమ్లభూములు పనికిరావు.

రకాలు: బొప్పాయిలో అనేక రకాలున్నాయి. వీటిలో ముఖ్యంగా ఆడ, మగ పూలు వేరువేరుగా పూసే మొక్కలు. అదే విధంగా ఆడ పుష్పాలు, ద్విలింగ పుష్పాలు కలిగిన మొక్కలు ముఖ్యమైనవి. వాషింగ్‌టన్, కో1, కో2, కో4, కో5, పూసాజెయింట్, పూసాననోహా, హనిడ్యూ రకాలు ఏకలింగ జాతికి చెందినవి.కూర్గ్ హనీడ్యూ, సోలో, కో3, కో 7, పూసా మెజిస్టీ, పూసా డెలిషియస్, తైవాన్ రెడ్ లేడి , నస్ రైజోస్‌లో, సూర్యరకాలు ద్విలింగ జాతికి చెందినవి.

వాషింగ్‌టన్: పండ్లు పెద్దవిగా, అండాకారంలో, తక్కువ గింజలతో తియ్యటి గుజ్జు కలిగి ఉంటాయి. ఆకు తొడిమ కాండపు కణుపుల మధ్య నీలిరంగులోను, పూలు ముదురు పసుపు పచ్చగాను ఉంటాయి.

సోలో : పండ్లు చిన్నవిగా ఎక్కువ పలకలు కలిగి, గుజ్జు నారింజ రంగులో ఉండి చాలా కాలం నిల్వ ఉంటాయి. ఇలా వివిధ రకాలుగా ఉన్నాయి.

ప్రవర్థనం : విత్తనం ద్వారా ఉత్పత్తి చెందుతుంది. పండు నుంచి తీసి ఆరబెట్టిన విత్తనాలను 45 రోజుల్లో విత్తుకోవాలి. హైబ్రిడ్ రకాల పండ్ల నుంచి తీసిన విత్తనాలను ప్రవర్ధనానికి వాడరాదు.

విత్తుట : ఎకరాకు డైయిషియస్ రకాలకు 200 గ్రాములు, గైనోడైయిషియస్ రకాలకు 20 గ్రాముల విత్తనం కావాలి. విత్తనంను 22.5, 15 సెం.మీ.150 గేజ్ మందంగల పాలిథీన్ సంచులలో పశువుల ఎరువు, ఇసుక కలిపిన మట్టితో నింపి నాటాలి.



నాటడం : భూమిని 3040 సెం.మీ. లోతుగా దున్నాలి. దీని వలన భూమి ద్వారా వ్యాపించే చీడపీడలను అరికట్ట వచ్చు.తొలకరి వర్షాలకు గొర్రుతో 34 సార్లు మెత్తగా దున్ని మొక్కల మధ్య ఎటు చూసినా 1.8 మీటర్ల దూరం ఉండేటట్లు గుంతలు తీసుకోవాలి. మొక్కలు నాటే 15 రోజుల ముందు 40.40.40 సెం.మీ. గుంతలు తీసుకోవాలి. గుంతపై మట్టికి 5 కిలోల పశువుల ఎరువు, 1 కిలో వేపపిండి, 20 గ్రా అజోస్పిరిల్లమ్, 20 గ్రా. పాస్ఫోబాక్టీరియా వేసి బాగా కలిపి గుంత నింపుకోవాలి. 4560 రోజుల వయస్సున్న 15 సెం.మీ. పొడవున్న మొక్కలని గుంతలలో సాయంత్రం పూట నాటుకోవాలి. గైనోడయిషియస్ రకాలలో గుంతకు ఒక మొక్కర డైయిషియస్ రకాలలో మూడు మొక్కల చొప్పున నాటు కోవాలి. డైయిషియస్ కాలలో 45వ నెలలో పూతకు వచ్చిన తర్వాత ప్రతి 20 ఆడ మొక్కలకు ఒక మొక్క చొప్పున వదిలేసి, మిగిలిన మగ మొక్కలను తీసివేయాలి.

ఎరువులు : ఒక్క బొప్పాయి మొక్కకు ఏడాదికి 10 కిలోల పశువుల ఎరువు, 12 కిలోల వేప లేదా ఆముదపు పిండి, 500 గ్రాముల యూరియా, 1.6 కిలోల సూపర్, 850 గ్రాముల పొటాష్ ఎరువులు వేయాలి. రెండు నెలలకొసారి ఏడాదిలో ఆరుసార్లు ఎరువులను వేయాలి. సూక్ష్మ ధాతులోపు నివారణకు 5గ్రా జింకు, 1 బొరాక్స్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. డ్రిప్ ద్వారా ఎరువులను అందించే పక్షంలో 13.5 గ్రా, యూరియా 10.5 గ్రా పొటాష్‌లను వారం రోజుల వ్యవధిలో 48 వారాలు ఇవ్వాలి.

తేలికపాటి నేలల్లో జింకు, బోరాన్ ధాతు లోపం ఎక్కువగాక నిపిస్తుంది. దీని నివారణకు లీటరు నీటికి 1 గ్రా. బోరాక్స్ 2గ్రా జింక్ సల్ఫేట్ కలిపి పిచికారీ చేయాలి. వైరస్ తెగుళ్ళు ఆశించిన మొక్కలపై సూక్ష్మ ధాతు పోషకాలు పిచికారి చేసినచో ఆకులు విప్పారి దిగుబడులు పెరుగును.

ఫెర్టిగేషన్ : సిఫారసు చేయబడిన ఎరువులను కరగబెట్టి, వడగట్టిన తర్వాత ఫెర్టిగేషన్ ట్యాంకు లేదా పుట్ స్ప్రేయర్ ద్వారా గాని, డ్రిప్ మెయిన్ పైపులోకి ప్రవేశపెట్టాలి. భాస్వరపు ఎరువుని ఫాస్ఫేట్ రూపంలో ప్రతి రెండు నెలలకొసారి 260 గ్రా. చెట్టుపాదిలో కలపాలి.

నీటి యాజమాన్యం : మొక్క మొదళ్ళ దగ్గర నీరు తగలకుండా, నీరు నిలవ ఉండకుండా పిల్లపాదులు తయారు చేసి నీరు పారించాలి. డ్రిప్ పద్ధతిలో నీరు పెట్టిన ఎడల అధిక దిగుబడులు పొందవచ్చును. డ్రిప్ ద్వారా చిన్న మొక్కలకైతే 2 రోజులకొకమారు 8 లీటర్ల నీటిని, పెద్ద మొక్కలకు వేసవిలో ప్రతి రోజు 2025 లీటర్ల నీటిని డ్రిప్పర్లను అమర్చుకోవాలి. వర్షకాలంలో బట్టి నీరు అందించాలి.

శ్రీనివాస్ రెడ్డి పులసాని, రిపోర్టర్
ఫోన్ : 9010385659

సస్యరక్షణ

కాండం మొదలు కుళ్ళు

నర్సరీలో ఎక్కువ నష్టాన్ని కలిగిస్తుంది. వేర్లు, మొదలు మెత్తగా మారి కుళ్ళిపోతాయి. కాయలున్న చెట్లకు ఆశించిన నష్టం అధికంగా ఉంటుంది. దీని నివారణకు మొక్క మొదలు దగ్గర నీరు నిల్వకుండా చూడాలి. బోర్డోమిశ్రమము 1 శాతం, అలియేట్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి మొదలు తడపాలి. వారం రోజుల వ్యవధితో 23 సార్లు తడపాలి.

బూడిద తెగులు

ఆకులపైన, కాడలపైన, కొత్త చిగుర్లపైన తెల్లటి బూడిద లాంటి శిలీంధ్రపు పెరుగుదల కనిపించినప్పుడు నీటిలో కరిగే గంధకము 3 గ్రా. 1 మి.లీ. కెరాథేన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసి నివారించవచ్చు.

ఆకు ముడత

ఇది కూడా వైరస్ వలన ఆశిస్తుంది. ఈ వైరస్ ఆశించిన మొక్కల్లో ఆకులు ముడుచుకొని పోతాయి. తెగులు తీవ్రమైనప్పుడు ఆకులు వుండలుగా మారి వికృతరూపం దాల్చుతాయి. కాయలు సహజ ఆకారాన్ని కోల్పోయి వంకరటింకరగా తయారవుతాయి. దిగుబడి గణనీయంగా తగ్గుతుంది. వైరస్ తెగుళ్ళను రసం పీల్చు పురుగులైన తెల్లదోమ, పేనుబంకలు వ్యాప్తి చేయును. అంతర్వాహిక కీటక నాశనులు ఉపయోగించి వైరస్ తెగుళ్ళ వ్యాప్తిని అరికట్టవచ్చును.

పండు ఈగ

బొప్పాయిలో కాయలు పక్వానికి వచ్చిన తర్వాత కాయలను ఆశించి నష్టాన్ని కలుగజేస్తుంది. తల్లి ఈగ గోధుమ రంగును కలిగి పారదర్శకమైన రెక్కలు కలిగి ఉంటుంది. ఈ తల్లి ఈగ సూదిలాంటి మొనను కాయల చర్మం కిందికి చొప్పించి గుడ్లను గుంపులు గుంపులుగా పెడుతుంది. ఈ గుడ్లు 34 రోజులలో పొదిగి చిన్న లార్వాగా వృద్ధి చెందుతాయి. ఇవి కాయలోని గుజ్జును తినివేయడం వల్ల ఆశించిన భాగంలో కాయలు మెత్తబడి కుళ్ళిపోవడం జరుగుతుంది.

నివారణ

తోటలను శుభ్రంగా ఉంచుకోవాలి. చెట్లకింద పడిపోయిన, చెట్లపైన మిగిలిపోయిన పండ్లను ఏరి నాశనం చేయాలి. మిథైల్ యూజినాల్ ఎరను ఉపయోగించి ఆకర్షింపబడిన మగ పురుగులను నాశనం చేయాలి. 1 మి.లీ. మిథైల్ యూజినాల్, 2 గ్రా కార్బోఫ్యూరాన్ ఒక లీటరు నీటికి కలిపి పొలంలో అక్కడక్కడ ఉంచా లి. ఒక లీటరు మందు ద్రావణాన్ని ఐదు సమాన భా గాలుగా చేసి, ఒక్కొక్క పళ్ళెంలో 200 మి.లీ. మందు ద్రావణాన్ని పోసి పొలంలో అక్కడక్కడ వుంచాలి.



పాల సేకరణ

70 నుంచి 90 రోజుల వయసున్న కాయకు పొడవునా 4 వైపుల 3 మి.మీ. లోతు వుండేలాగ పదునైన వెదురు పుల్లతో గాటు పెట్టాలి. ఉదయం 8 గంటలలోపు చేయాలి. కొబ్బరి చిప్పలలోగాని, అల్యూమినియం లేదా గాజు పాత్రల్లో ఈ కారే పాలను సేకరించాలి. ఒక కాయ నుంచి 4 రోజుల వ్యవధిలో 4 సార్లు సేకరించి, లీటరు పాలకు .5 శాతం పొటాషియం మెటాబైసల్ఫేట్‌ను కలిపి 38 డిగ్రీల సెల్సియస్ కన్నా తక్కువ ఉన్న ఎండలో శుభ్రంగా ఆరబెట్టాలి. పాలని పొరలు పొరలుగా వచ్చే వరకు ఆరనిచ్చి మెత్తని పొడిగా చెయ్యాలి. దీనిని పాలిథీన్ సంచుల్లో నిల్వ చేసుకోవచ్చు. జులై, ఆగస్టు నెలలో పాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది.

కోత-దిగుబడి

మంచి సైజు వచ్చిన కాయలను మొక్క మీద మాగనీయరాదు. వాటిని కోసి, న్యూస్ పేపర్‌తో చుట్టి రవాణా చేసుకోవాలి. నాటిని 9వ నెల నుంచి రెండున్నర సంవత్సరాల వరకు పంటనిస్తుంది. ద్విలింగ పుష్పల నుంచి ఎదిగే కాయలు తక్కువ పొడవుతో గుండ్రంగా ఉంటాయి. అదే ఆడ పుష్పముల నుంచి ఎదిగే కాయలు పొడవుగా, కోలగా ఉంటాయి. దిగుబడి ఎకరాకు 35 నుంచి 40 టన్నుల వరకు ఉంటుంది.



ఐదో స్థానానికి జొకోవిచ్

వావ్రింకా, నొవాక్‌కు నాలుగో ర్యాంకు

ఎటిపి ర్యాంకింగ్స్‌లో వెల్లడి

పారిస్: ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జొకోవిచ్ ఐదో స్థానంలోకి పడిపోయాడు. స్విస్ టెన్నిస్ ప్లేయర్ స్టానిస్లాస్ వావ్రింకాతో కలిసి జొకోవిచ్ ఎటిపి ర్యాంకింగ్స్‌లో నాలుగో ర్యాంక్‌లో నిలిచాడు. సోమవారం ఎటిపి విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్ జాబితాలో జొకోవిచ్ ఒక స్థానానికి పడిపోయి వావింక్రా తరువాత ఐదో స్థానంలో ఉన్నాడు. మాజీ ప్రపంచ నెంబర్ వన్ క్రీడాకారుడిగా నిలిచిన నొవాక్ మోచేతి గాయం కారణంగా ఈ ఏడాది మిగతా సీజనంతా ఆడబోయేది లేదని ప్రకటించిన సంగతి తెలిసిందే. జర్మనీ యువ టెన్నిస్ స్టార్ అలెగ్జాండర్ జ్వెరెవ్ తన కెరీర్‌లో మూడు స్థానాలను మెరుగుపర్చుకుని 8వ ర్యాంకులోకి నిలిచాడు. అదేవిధంగా హాంబర్గ్ ఓపెన్‌లో విజయం సాధించిన లియోనార్డో మేయర్ (అర్జెంటీనా) ఏకంగా 89 స్థానాలను ఎగబాకి 49 వ స్థానంలో కొనసాగుతున్నాడు. ఆ తరువాత ఫైనలిస్ట్‌గా నిలిచిన జర్మనీ ఫ్లోరియన్ మేయర్ 45 స్థానాలను మెరుగుపర్చుకుని 56వ ర్యాంకులో ఉన్నాడు. బ్రిటన్ క్రీడాకారుడు ఆండీ ముర్రే తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, తరువాతి స్థానాల్లో రఫెల్ నాదల్ రెండో ర్యాంకు, రోజర్ ఫెదరర్ మూడో ర్యాంకులో కొనసాగుతున్నారు.

టాప్ 10 ఎటిపి ర్యాంకింగ్స్ జాబితా ఇదే...

1. ఆండీ ముర్రే (గ్రేట్ బ్రిటన్) 7,750 పాయింట్లు
2. రఫెల్ నాదల్ (స్పానిష్) 7,465
3. రోజర్ ఫెదరర్ (స్విస్) 6,545
4. స్టానిస్లాస్ వావ్రింకా (స్విస్) 5,780(+1)
5. నొవాక్ జొకోవిచ్ (సెర్బియా) 5,325 (–1)
6. మరిన్ సిలిక్ (క్రొయేషియా) 5,155
7. డిమినిక్ థీమ్ (ఆస్ట్రియా) 4,065
8. అలెగ్జాండర్ జ్వెరావ్ (జర్మనీ) 3,150 (+3)
9. కీ నిషికోరి (జపాన్) 3,140 (–1)
10. గ్రిగోర్ డిమిట్రోవ్ (బల్గేరియా) 3,070 (–1)



ఐసిసి ప్రతిపాదనకు బిసిసిఐ నో!

- **ఒలింపిక్స్‌లో క్రికెట్ ప్రవేశంపై భారత క్రికెట్ బోర్డు అనాసక్తి!**

న్యూఢిల్లీ : ప్రతిష్టాత్మక ఒలింపిక్ క్రీడల్లో క్రికెట్ క్రీడను కూడా ప్రవేశపెట్టాలని ఆశించిన ఐసిసి (అంతర్జాతీయ క్రికెట్ మండలి)కి అడుగడుగునా బిసిసిఐ బోర్డు అవరోధంగా మారిందా? అంటే అవుననే అంటున్నాయి బిసిసిఐ వర్గాలు. అందిన సమాచారం ప్రకారం.. 2024 ఒలింపిక్స్ క్రీడల్లో క్రికెట్‌కు ఎలాగైనా స్థానం కల్పించి తమ కలను సాకారం చేసుకోవాలనే భావనలో ఐసిసి బోర్డు ఉంది. అందుకే బిసిసిఐ (భారత క్రికెట్ నియంత్రణ బోర్డు)కు ఈ ప్రతిపాదన చేసినప్పటికీ ఐసిసికి భారత్ నుంచి మద్దతు లభించడం లేదని తెలిసింది. ఈ ప్రతిపాదనను చాలాకాలం నుంచి వ్యతిరేకిస్తూ వస్తున్న బిసిసిఐని ఎలాగైనా ఒప్పించాలని ఐసిసి విశ్వప్రయత్నాలు చేస్తోంది. నాలుగేళ్లకు ఒకసారి వచ్చే ఈ మెగా ఈవెంటులో క్రికెట్‌ను చేర్చాలని ఐసిసి ముమ్మరంగా యత్నిస్తోంది. అయినప్పటికీ ఈ విషయంలో ఆసక్తి చూపని బిసిసిఐ అభిప్రాయం మరోలా ఉంది. క్రికెట్ ఒలింపిక్ క్రీడ కాదనేది బిసిసిఐ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. 1900 పారిస్ ఒలింపిక్ క్రీడల్లో చివరిసారిగా క్రికెట్ ఆడగా, 2024 ఒలింపిక్స్‌లో టి20 ఫార్మాట్ క్రీడను గతంలో ఆడిన వేదికలోనే తిరిగి ప్రవేశపెట్టాలని ఐసిసి యత్నిస్తోంది. కానీ, అలా జరగాలంటే ఐసిసికి బిసిసిఐ మద్దతు తప్పనిసరి. ఈ విషయంలో ఇప్పుడు బిసిసిఐ పాలక వర్గం ఆసక్తిగా లేదని బిసిసిఐ వర్గాల సమాచారం. ఈ సందర్భంగా బిసిసిఐ సీనియర్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ..' ఒలింపిక్స్‌లో క్రికెట్ ప్రవేశపెట్టడంపై ఐసిసి చొరవ చూపిస్తున్నట్టు మేం విన్నాం. కానీ, ఈ విషయంలో బిసిసిఐ బోర్డు సభ్యుల్లో ఎక్కువమంది ఆసక్తిగా లేరు. ఒకవేళ అలా జరిగితే బిసిసిఐ స్వయంప్రతిపత్తిని కోల్పోవాల్సి వస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రతిపాదన పూర్తిగా అవాంఛనీయం' అని పేర్కొన్నారు. మరోవైపు ఒలింపిక్ క్రీడల్లో అన్ని అగ్రశ్రేణి ఆటగాళ్లు, జట్లు పాల్గొంటే తప్ప క్రికెట్ ప్రతిపాదనపై పరిశీలిస్తామని ఒలింపిక్ కౌన్సెల్ (ఐఒసి) ఐసిసికి స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో క్రికెట్ ప్రతిపాదనపై బిసిసిఐ సమ్మతిని తెలియజేయాలని ఐసిసి గట్టిగా కోరుతోంది. ఒలింపిక్స్‌లో క్రికెట్ అంశంపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనుకున్నా ముందుగా బిసిసిఐ నుంచి సహకారం తీసుకోవడం ఐసిసికి కీలకం. దీంతో గత కొన్ని నెలలుగా ఈ ప్రక్రియ ఆలస్యమవుతూనే ఉంది. సెప్టెంబర్‌లో ఈ మెగా ఈవెంటుకు సంబంధించి వేలం పాట ప్రక్రియ ఆరంభం కానుండటంతో ఈ అంశంపై పరిశీలించి నివేదిక ఇవ్వాలని కోరుతూ ఇప్పటికే బిసిసిఐ కమిటీ పాలక నిర్వహకుల కమిటీ (సిఒఎ) బిసిసిఐని సంప్రదించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో బిసిసిఐ తదుపరి నిర్ణయం ఎలా ఉండబోతుందో వేచి చూడాలి.





దేశం తరపున 50వ టెస్టు గర్వించదగిన క్షణం

- **భారత్ ఓపెనర్ పుజారా**

కొలంబో : తన టెస్టు కెరీర్‌లో 50వ టెస్టు భారత్ తరపున ఆడబోతున్నందుకు చాలా గర్వంగా ఉందని భారత జట్టు ఓపెనర్ బ్యాట్స్‌మన్ చటేశ్వర పుజారా చెప్పాడు. ఇప్పటివరకూ ఆడిన 49 టెస్టుల్లో కుడిచేతివాటం బ్యాట్స్‌మన్‌గా పుజారా 52.18 సగటు రేటుతో 12 సెంచరీలు కలిపి 3966 పరుగులు సాధించాడు. ఇటీవల గాలెలో శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో అద్భుతమైన ఇన్నింగ్స్‌తో సెంచరీ సాధించగా, భారత్ 304 పరుగులతో లంకను చిత్తుగా ఓడించింది. కొలంబోలో శ్రీలంకతో జరగబోయే రెండో టెస్టు తన కెరీర్‌లో 50వ టెస్టు కావడంతో ఆ మ్యాచ్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని పుజారా తెలిపాడు. తన విజయవంతమైన కెరీర్‌లో తన తండ్రి అరవింద్ పుజారా సహకారం ఎంతో ఉపయోగపడిందని, తన తండ్రే ఎప్పుడూ తనకు మంచి, చెత్త విమర్శకులని చటేశ్వర చెప్పుకొచ్చాడు. 'ఇప్పటివరకూ నా కెరీర్ ఎంతో అద్భుతంగా కొనసాగింది. భారత్ తరపున 50వ టెస్టు ఆడబోతుండటం నాకు గర్వించదగిన క్షణం. అవును. కెరీర్‌లో ఒడిదొడుకులు సాధారణమే. కానీ, ప్రస్తుత నా ఫామ్ దృష్ట్యా నా 50వ టెస్టు మ్యాచ్‌లో కొన్ని పరుగులైనా సాధించే దిశగా ప్రయత్నిస్తాను' అని పుజారా తెలిపాడు. 2015 వరకు పుజారా ఏడేళ్ల అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలను ఎదుర్కొన్నాడు. ఎన్నో గాయాలు తనను బాధించినప్పటికీ క్రమంగా కోలుకుంటూ అద్భుత ఇన్నింగ్స్‌తో రాణిస్తున్నాడు. గాయాలు కావడం నా కెరీర్‌లో అత్యంత సవాళ్లను విసిరిన క్షణంగా చెప్పవచ్చు. మోకాలి గాయం కారణంగా ఆరు నెలల పాటు ఆటకు దూరంగా ఉండాల్సి వచ్చింది. 2015 లో శ్రీలంకపై సెంచరీ సాధించినప్పుడు అన్ని మారిపోయాయి. ఆ తరువాత దేశీయ క్రికెట్‌లోనూ కొన్ని పరుగులు సాధించగలిగాను. దేశీవాళీ క్రికెట్‌లో ఎప్పుడైతే భారీ స్కోరు చేస్తామో అప్పుడే మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతుందని' పుజారా పేర్కొన్నాడు.



బిల్‌బోర్డ్ ఆన్‌లైన్ బుకింగ్‌ను ఆవిష్కరించిన టైటాన్స్!

హైదరాబాద్ : బిల్‌బోర్డ్ ఆన్‌లైన్ బుకింగ్‌ను ప్రో కబడ్డీ జట్టు తెలుగు టైటాన్స్ ఆవిష్కరించింది. ఈ సందర్భంగా జట్టు సభ్యులతో పాటు అందాల నటి హెబ్బా పటేల్, నటుడు నాగ అన్వేష్ కూడా హోర్డింగ్ ఆవిష్కరణలో పాల్గొని సందడి చేశారు. డిసెంబర్ 2015లో ప్రారంభించిన మేరా హోర్డింగ్స్ గత మూడు సీజన్లుగా తెలుగు టైటాన్స్ టీమ్‌కు అధికారిక ఔట్‌డోర్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోందని సంస్థ వ్యవస్థాపకుడు, చైర్మన్ సాయికృష్ణ గజవెల్లీ చెప్పారు. తెలుగు టైటాన్స్ ఔట్‌డోర్ అవసరాలను నిర్వహించేందుకు స్నేహపూర్వకమైన ఒప్పందం చేసుకున్నామని వీర స్పోర్ట్స్ సిఇఒ, శ్రీపవన్ మంద చెప్పారు.



నెటిజన్లపై గుత్తా జ్వాల ఫైర్!

ముంబయి : సోషల్ మీడియాలో నెటిజన్ల వ్యాఖ్యలపై భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ గుత్తా జ్వాల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇటీవల తన తల్లి, సోదరితో కలిసి ఉన్న ఓ వీడియోను ట్విట్టర్‌లో షేర్ చేసి అభిమానులతో పంచుకున్నారు. ఈ వీడియోపై పలువురు నెటిజన్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అందులో ఓ అభిమాని.. 'మీ తల్లి చైనా నుంచి వచ్చారు కదా? అందుకే మీరూ ప్రతిసారీ ప్రధాని నరేంద్ర మోడీని వ్యతిరేకిస్తున్నారా?' అంటూ వ్యాఖ్యానించాడు. దాంతో జ్వాల ఆ అభిమానికి తనదైనశైలిలో ఘాటైనా సమాధానం ఇచ్చారు. 'మన సంభాషణల్లో మా తల్లిదండ్రుల ప్రస్తావన తీసుకవస్తే.. నాలో మరో కోణాన్ని చూస్తావు. గుర్తుపెట్టుకో. ఎదుటివారితో మాట్లాడే ముందు రెండుసార్లు ఆలోచించి మాట్లాడు. దేశంలో నేనొక భారతీయురాలిగా ఎంతో గర్విస్తున్నాను. మనదేశంలో క్రీడారంగంలో సరైన వ్యవస్థను అభివృద్ధిపరిచేందుకు శ్రమిస్తున్నాను' అని జ్వాల చెప్పారు.

ఆ ఇద్దరి భవిష్యత్తుపై చర్చించాకే నిర్ణయం

జాతీయ సెలెక్షన్ ప్యానెల్ చైర్మన్ ఎంఎస్‌కె ప్రసాద్

ముంబయి : 2019 ప్రపంచ కప్‌కు ముందుగానే భారత సీనియర్ క్రికెటర్లు ఎంఎస్ ధోని, యువరాజ్ సింగ్‌ల పాత్ర, ఇరువురి భవిష్యత్తుపై సెలెక్టర్లు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని జాతీయ సెలక్షన్ ప్యానెల్ చైర్మన్ ఎంఎస్‌కె ప్రసాద్ పేర్కొన్నారు. వచ్చే 2019 ప్రపంచ కప్ మెగా టోర్నమెంట్‌కు ఇంకా 2 సంవత్సరాల వ్యవధి మాత్రమే ఉండటంతో నాణ్యమైన ఆటగాళ్లతో జట్టును ముందస్తుగా సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ధోనీ, యువరాజ్‌లకు ఇప్పుడు 35 ఏళ్లు నిండటంతో.. వీరద్దరి భవిష్యత్తుపై భారత్ ఎ కోచ్ రాహుల్ ద్రవిడ్ కూడా స్పష్టత కావాలనుకుంటున్నారని ప్రసాద్ తెలిపారు. 'వారిద్దరి భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఎప్పుడు నిర్ణయం తీసుకోవాలో మాకు తెలుసు. ఇది తక్షణమే తీసుకునే నిర్ణయం కాదు. మొత్తం సిద్ధం చేసుకోకుండా నిర్ణయం తీసుకోలేము. ప్రపంచ కప్‌కు సంబంధించిన ప్రణాళికలు ఇదివరకే సిద్ధమయ్యాయి. ఇంగ్లాండ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగడం ఎంతో మంచి విషయం. మన నిజమైన సామర్థ్యం ఏమిటో ఇప్పటికే తెలిసింది' అని ప్రసాద్ తెలిపారు.

Printed and published by K Sreenivas Reddy, Printed at M/s. JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, D-75 & C-52, Industrial Estate (APIE), Balanagar-500037, R.R.Dist., TELANGANA and Published from H.No.12-1-493/VA, Giriprasad Bhavan,Opp:Rajiv Swagruha Offices Complex, Bandlaguda Main Road, Nagole, R.R. Dist. and owned by M/s. Moveon Media Private Limited, **Editor: K. Sreenivas Reddy,** RNI Regn. No.TELTEL/2012/42234, Phone No/Fax:040-27655666, e-mail : editor@manatelangana.org.